
గురువారం
21-3-2024
సంపుటి : 20 సంచిక : 190
పేజీలు : 12 + 24
వెల : రూ. 6/-
www.ninadam.co.in
# నినాదం
నిఖార్సైన జర్నలిజం
Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar.



## తెలంగాణ గవర్నర్‌గా రాధాకృష్ణన్
# ప్రమాణం
### హాజరైన సిఎం రేవంత్, పలువురు మంత్రులు



**హైదరాబాద్, మార్చి 20 (నినాదం న్యూస్) :** తెలంగాణ గవర్నర్‌గా సీపీ రాధాకృష్ణన్ ప్రమాణ స్వీకారం చేశారు. రాజ్‌భవన్‌లో రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఆలోక్ అరాధే ఆయనతో ప్రమాణం చేయించారు. ప్రస్తుతం ఝార్ఖండ్ గవర్నర్‌గా ఉన్న రాధాకృష్ణన్.. అదనంగా తెలంగాణ బాధ్యతలు స్వీకరించారు. రాధాకీష్ణన్ తెలంగాణకు ఇప్పుడు మూడో గవర్నర్ కావడం విశేషం. ఇప్టపి వరకు బాధ్యతలు చేపట్టిన ముగ్గురు కూడా తమిళనాడు వారే కావడం మరో విశేషం. తమిళిసై రాజీనామా నేపథ్యంలో రాష్ట్రపతి ద్రౌపదీముర్ము ఆయన్ను మిగతా 2వ పేజిలో..



ఏప్రిల్ 19 నుంచి ప్రారంభమయ్యే సార్వత్రిక ఎన్నికలకు ముందు కీలక పరిణామం చోటు చేసుకుంది. ఎన్నికల సమయంలో రాజకీయ పార్టీలు ఉచితాలను వాగ్దానం చేసే పద్ధతికి వ్యతి రేకంగా దాఖలైన పిల్‌ను గురువారం విచారణకు లిస్ట్ చేయడానికి సుప్రీంకోర్టు అంగీకరించింది.


# ఉచిత పథకాల రద్దు

- ఎన్నికల ముందు ఉచిత హామీలపై పిల్
- విచారణకు స్వీకరించిన సుప్రీం

ఎన్నికల ముందు ఉచిత హామీలిచ్చే రాజకీయ పార్టీల ఎన్నికల చిహ్నాలను స్తంభింపజేయడానికి, అటువంటి రాజకీయ పార్టీల రిజిస్ట్రేషన్‌ను రద్దు చేసేలా ఎన్నికల కమిషన్‌కు సూచనలు ఇవ్వాలని పిల్ దాఖలు చేశారు. "ఇది ముఖ్యమైనది. 2

## తొలివిడత ఎన్నికలకు నోటిఫికేషన్
# విడుదల

- ఏప్రిల్ 19న జరిగే ఎన్నికలకు నామినేషన్లు షురూ
- 17 రాష్ట్రాలు, నాలుగు కేంద్రపాలిత ప్రాంతాలు
- మొత్తం 102 లోక్‌సభ స్థానాలకు ఎన్నికలు



**న్యూఢిల్లీ, మార్చి 20 (నినాదం న్యూస్):** ఏప్రిల్ 19న పోలింగ్ జరగనున్న లోక్‌సభ తొలి విడత ఎన్నికల కోసం నోటిఫికేషన్ విడుదలైంది. ఈ మేరకు కేంద్ర ఎన్నికల సంఘం నోటిఫికేషన్ జారీ చేసింది. నోటిఫికేషన్ జారీతో బుధవారం నుంచే నామినేషన్‌ల పక్రియ ప్రారంభం అయ్యింది. మిగతా 2వ పేజిలో..

## కొనసాగిన ప్రణీత్ రావు
# విచారణ
### పలు విషయాల్లో కూపీ లాగిన దర్యాప్తు బృందం



2

## రష్యా అధ్యక్షుడు పుతిన్‌కు
# మోడీ అభినందనలు

- అధ్యక్ష ఎన్నికల్లో మరోమారు విజయంతో ఫోన్‌కాల్
- ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెస్కీకి కూడా మోడీ ఫోన్
- యుద్ధ నివారణ చర్యలపై ఇరు దేశాల నేతల చర్చ



2

# కేజ్రీవాల్‌పై ఈడీ ఆగ్రహం



**న్యూఢిల్లీ, మార్చి 20 (నినాదం న్యూస్) :** మద్యం పాలసీ విషయంలో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) ద్వారా పదేపదే సమన్లు పంపడంపై ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ ఢిల్లీ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. కేజ్రీవాల్ పిటిషన్‌పై బుధవారం (మార్చి 20) హైకోర్టులో విచారణ జరిగింది. ఈ సందర్భంగా ఢిల్లీ సీఎం తరపు సీనియర్ న్యాయవాది అభిషేక్ మను సింఘ్వీ అరెస్ట్ నుంచి ఉపశమనం పొందాలని కోరారు. దీనిపై ఈడీ మాట్లాడుతూ.. కేజ్రీవాల్ దర్యాప్తు సంస్థ ముందు హాజరుకాకుండా తప్పించుకుంటున్నారని, సాకులు చెబుతోందని అన్నారు. విచారణ సందర్భంగా ఢిల్లీ సీఎం వేసిన పిటిషన్ మిగతా 2వ పేజిలో..

## సద్గురు జగ్గీ వాసుదేవ్‌కు బ్రెయిన్ సర్జరీ 2

# రైతులను ఆదుకోవాలి

- ఎకరాకు 25వేలు వెంటనే చెల్లించాలి
- కరీంనగర్ ఎంపి బండి సంజయ్ డిమాండ్



**సిరిసిల్ల, మార్చి20 (నినాదం న్యూస్) :** అకాల వర్షాలతో పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని బీజేపీ ఎంపీ బండి సంజయ్ డిమాండ్ చేశారు. వెంటనే పంట నష్టాన్ని గుర్తించి రైతులకు భరోసా ఇవ్వాలని అన్నారు. బుధవారం మీడియాతో మాట్లాడుతూ.. గత ప్రభుత్వంలో కేసీఆర్ లాగా రైతులను మోసం చేయొద్దన్నారు. సిరిసిల్ల జిల్లా రైతులను ఆదుకోవాలన్నారు. అప్పులు చేసి పంటలు వేశారని.. చేతికి వచ్చే సమయానికి 2వ పేజిలో..

# తవ్వినోళ్లకు తవ్వినంత



- గోదావరి మానేరులను లూటీ చేస్తున్న అక్రమార్కులు
- యధేచ్ఛగా సాగుతున్న ఇసుక రవాణ
- ట్రాక్టర్లు, లారీల్లో పెద్ద ఎత్తున తరలింపు
- చోద్యం చూస్తున్న అధికారులు

పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి జిల్లాల పరిధిలోని మంథని నియోజకవర్గం నుంచి ఇసుక అక్రమ రవాణా జోరుగా సాగుతోంది. అధికారులు చోద్యం చూడడంతో ఈ దందా మూడు ట్రాక్టర్లు ఆరు లారీలుగా వర్ధిల్లుతుంది. రాత్రి పగలు తేడా లేకుండా ఇసుక దొంగలు, గోదావరి, మానేరు తో పాటు వాగుల్లో ఇసుక తోడేస్తున్నారు.

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి మార్చి 20 (నినాదం న్యూస్):** రాత్రివేళ పట్టణ ప్రాంతాలకు లారీల్లో రవాణా చేస్తున్నారు. మంథని మండలం సిరిపురం సమీపంలోని సుందిళ్ల బ్యారేజీ దిగువ ప్రాంతంలో ఇసుక తోడేస్తున్నారు. రాత్రివేళ ట్రాక్టర్లతో తెచ్చిన 2వ పేజిలో..

## సికింద్రాబాద్‌లో కిషన్ రెడ్డి
# ఓటమే లక్ష్యం

- దానంను అభ్యర్థిగా నిలిపేందుకు కసరత్తు
- చేరికలతోనూ దూకుడు పెంచుతున్న రేవంత్

రానున్న వారంత రోజుల్లో తెలంగాణ కాంగ్రెస్లోకి మరిన్న చేరికలు ఉంటాయని భావిస్తున్నారు. ప్రధానంగా పెద్ద సంఖ్యలో ఎమ్మెల్యేలు చేరబోతున్నారని సంకేతాలు వస్తున్నాయి. తాజాగా చేరిన దానం నాగేందర్‌ను సికింద్రాబాద్ పార్లమెంట్ బరిలో నిలపాలని కాంగ్రెస్ యోచిస్తున్నట్లు సమాచారం.



**హైదరాబాద్, మార్చి 20 (నినాదం న్యూస్):** బిజెపికి చెందిన కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ఓటమి లక్ష్యంగా కాంగ్రెస్ పావులు కదుపుతున్నట్లు తెలుస్తోంది. దానం నాగేందర్ అయి తేనే కిషన్ రెడ్డిని ఓడించవచ్చని రేవంత్ రెడ్డి భావిస్తున్నట్లుగా తెలుస్తోంది. అందుకే తొలుత దానంను చేర్చుకునేందుకు పావులు కదిపారు. ఈ విషయాన్ని కాంగ్రెస్ అధిష్టానంతో చర్చించి ఖరారు చేసే పనిలో రేవంత్ ఢిల్లీ వెళ్లారు. మిగతా 2వ పేజిలో..

## మార్చి మాసాంతంలో
# వరుస సెలవులు

- బ్యాంకులకు ఆయా రాష్ట్రాల్లో హాలిడేస్
- హోలీ కారణంగా వరుసగా మూడ్రోజులు సెలవులు




**హైదరాబాద్, మార్చి 20 (నినాదం న్యూస్):** దేశంలో ముఖ్యమైన పండుగల్లో హోలీ ఒకటి. హోలీని దేశవ్యాప్తంగా జరుపుకుంటారు. ఈ పండుగ సందర్భంగా దేశంలోని చాలా రాష్ట్రాల్లో బ్యాంకులకు సెలవు ఇచ్చారు. దీనికి అదనంగా మరో రెండు రోజులు, అంటే మొత్తం మూడు రోజులు సెలవులు రానున్నాయి. దేశవ్యాప్తంగా హోలీ పండుగను ఈ నెల 25న, సోమవారంనాడు జరుపుకుంటారు. దీనికి ముందు 23వ తేదీన రెండో శనివారం, 24వ తేదీన ఆదివారం కూడా మిగతా 2వ పేజిలో..



## తొలివిడత ఎన్నికలకు నోటిఫికేషన్ విడుదల

బీహార్ మినహా తొలి విడత లోక్‌సభ ఎన్నికలు జరిగే మిగితా 20 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో నామినేషన్ దాఖలుకు ఈ నెల 27 వరకు అవకాశం ఇచ్చారు. బీహార్‌లో మాత్రం మార్చి 28 వరకు నామినేషన్‌ల దాఖలుకు అవకాశం కల్పించారు. బీహార్ మినహా మిగితా 20 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో మార్చి 28న నామినేషన్‌ల స్క్రూటినీ నిర్వహించనున్నారు. బీహార్‌లో మార్చి 30న నామినేషన్‌ల స్క్రూటినీ జరగనుంది. బీహార్ మినహా మిగితా 20 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో మార్చి 30 నామినేషన్‌ల ఉపసంహరణకు తుదిగడువు. బీహార్‌లో నామినేషన్‌ల ఉపసంహారణకు ఏప్రిల్ 2 వరకు అవకాశం ఇచ్చారు. జూన్ 6తో సాధారణ ఎన్నికల ప్రక్రియ సంపూర్ణంగా ముగియనుంది. తొలి విడతలో 17 రాష్ట్రాలు, నాలుగు కేంద్రపాలిత ప్రాంతాల్లోని మొత్తం 102 లోక్‌సభ స్థానాలకు పోలింగ్ జరగనుంది. అందులో తమిళనాడులోని మొత్తం 39 స్థానాలు, రాజస్థాన్‌లోని 12 స్థానాలు, ఉత్తరప్రదేశ్‌లోని 8 స్థానాలు, మధ్యప్రదేశ్‌లోని 6 స్థానాలు, ఉత్తరాఖండ్, అసోం, మహారాష్ట్ర ల్లోని ఐదేసి స్థానాలు, బీహార్‌లోని నాలుగు స్థానాలు, పశ్చిమబెంగాల్‌లోని మూడు స్థానాలు, అరుణాచల్ ప్రదేశ్, మణిపూర్, మేఘాలయల్లోని రెండేసి స్థానాలు, ఛత్తీస్‌గఢ్, మిజోరం, నాగాలాండ్, సిక్కిం, త్రిపుర, అండమాన్ నికోబార్ దీవులు, జమ్ముకశ్మీర్, లక్షద్వీప్, పుదుచ్చేరిల్లోని ఒక్కో స్థానం ఉన్నాయి. లోక్‌సభ ఎన్నికలకు సంబంధించి కేంద్ర ఎన్నికల సంఘం మార్చి 16న షెడ్యూల్ విడుదల చేసింది. మొత్తం ఏడు దశల్లో ఎన్నికలు జరగనున్నాయి. ఏప్రిల్ 19న తొలి విడత పోలింగ్, జూన్ 1న తుది విడత పోలింగ్ నిర్వహించనున్నారు. జూన్ 4న లోక్‌సభ ఎన్నికల ఫలితాలతోపాటు నాలుగు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు వెల్లడి కానున్నాయి.

## రష్యా అధ్యక్షుడు పుతిన్‌కు మోడీ అభినందనలు

**న్యూఢిల్లీ :** రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌కి ప్రధాని నరేంద్ర మోదీ బుధవారం ఫోన్ కాల్ చేశారు. అధ్యక్ష పదవికి పుతిన్ తిరిగి ఎన్నికైనందుకు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. మోదీ తాజా ఫోన్ కాల్ రెండు దేశాల మధ్య బంధాన్ని బలోపేతం చేయడానికి ఉపయోగపడుతుందని నిపుణులు అంటున్నారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ రష్యా ప్రజల శాంతి, పురోగతి, శ్రేయస్సును ఆకాంక్షించారు. ఇరువురు నాయకులు రానున్న రోజుల్లో భారత్, రష్యాల మధ్య బంధాన్ని బలోపేతం చేయడంపై ప్రధానంగా దృష్టి సారించారు. వారు రెండు దేశాల మధ్య ఉన్న సమస్యలపై ప్రధానంగా చర్చించినట్లు తెలుస్తోంది. ప్రధాని మోదీ తన ఎక్స్ అకౌంట్లో ఇందుకు సంబంధించిన పోస్ట్ చేశారు. 'రష్యా అధ్యక్షుడు పుతిన్‌తో మాట్లాడాను. రష్యన్ ఫెడరేషన్ అధ్యక్షుడిగా తిరిగి ఎన్నికైనందుకు అభినందనలు తెలియ జేశాను. రాబోయే రోజుల్లో భారత్-రష్యా ప్రత్యేక, విశేష వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత విస్తరించేందుకు కలిసి పనిచేయడానికి నిర్ణయించాం' అని ఆయన ఎక్స్‌లో పేర్కొన్నారు. అధ్యక్ష ఎన్నికలలో పుతిన్ అద్భుతమైన విజయం సాధించారు. 70 శాతం ఎలక్టోరల్ ప్రోటోకాల్‌ల ప్రాసెసింగ్ ఆధారంగా అత్యధికంగా 87.17 శాతం ఓట్లు సాధించి, పుతిన్ దేశ నాయకుడిగా తన స్థానాన్ని పదిలం చేసుకున్నారు. రన్నరప్‌గా నిలిచిన కమ్యూనిస్ట్ పార్టీ అభ్యర్థి నికోలాయ్ ఖరిటోనోవ్ 4.1 శాతం ఓట్లు పొందగా, న్యూ పీపుల్ పార్టీకి చెందిన వ్లాడిస్లావ్ దావన్‌కోవ్ 4.8 శాతంతో మూడో స్థానంలో నిలిచారు. ఈ ఎన్నికల్లో రిమోట్ ఎలక్ట్రానిక్ ఓటింగ్‌ని ఉపయోగించారు. మొదటిసారిగా దీనిని అమలు చేశారు. ఇకపోతే ఏడాదికిపైగా సాగుతున్న ఉక్రెయిన్ - రష్యా యుద్ధ నేల అధినేతలతో ప్రధాని మోదీ బుధవారం సుదీర్ఘంగా మాట్లాడారు. ఇరు దేశాల మధ్య యుద్ధం కొనసాగుతున్న సమయంలో తొలుత రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌తో ఫోన్లో మాట్లాడి.. తరువాత ఉక్రెయిన్ దేశాధ్యక్షుడు వోలోదమిర్ జెలెన్స్కీతో ఫోన్లో సంభాషించారు. పీఎంవో తెలిపిన వివరాల ప్రకారం.. జెలెన్స్కీతో ప్రధాని మోదీ ఇరు దేశాల మధ్య సంబంధాల బలోపేతంపై ప్రధానంగా చర్చించినట్లు, ఉక్రెయిన్ - రష్యా యుద్ధాన్ని ఆపి దౌత్య చర్చలకు రావాలని మోదీ కోరినట్లు తెలుస్తోంది. శాంతియుత చర్చల కోసం భారత్ ఎప్పుడూ ముందుంటుందని ఆయన అన్నారు. ఇదిలా ఉండగా, ఉక్రెయిన్ ప్రజలకు భారత్ చేస్తున్న మానవతా సాయాన్ని అధ్యక్షుడు జెలెన్స్కీ ప్రశంసించారు. ఇరు దేశాలు ఎప్పటికీ పరస్పర సహకారం అందించుకోవాలని నిర్ణయించారు. 2023 మేలో జపాన్‌లోని హిరోషిమాలో జరిగిన జీ7 సదస్సు సందర్భంగా ప్రధాని మోదీ ఉక్రెయిన్ అధ్యక్షుడిని కలిశారు. ఉక్రెయిన్ - రష్యా యుద్ధం ప్రారంభమైన తర్వాత ఇరువురు నేతలు వ్యక్తిగతంగా భేటీ కావడం అదే తొలిసారి. జెలెన్స్కీకి ఫోన్ చేసే కంటే ముందే రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌కి ప్రధాని నరేంద్ర మోదీ ఫోన్ చేశారు. అధ్యక్ష పదవికి పుతిన్ తిరిగి ఎన్నికైనందుకు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. మోదీ తాజా ఫోన్ కాల్ రెండు దేశాల మధ్య బంధాన్ని బలోపేతం చేయడానికి ఉపయోగపడుతుందని నిపుణులు అంటున్నారు.

## సద్గురు జగ్గీ వాసుదేవ్‌కు బ్రెయిన్ సర్జరీ



న్యూఢిల్లీ:ఇషా ఫౌండేషన్ వ్యవస్థాపకుడు, ఆధ్యాత్మిక నాయకుడు సద్గురు జగ్గీ వాసుదేవ్‌కు న్యూఢిల్లీలోని అపోలో ఆసుపత్రిలో అత్య వసర బ్రెయిన్ సర్జరీ జరిగింది. గత నాలుగు వారాల నుంచి తీవ్ర తలనొప్పితో బాధపడుతున్న ఆయన్ను పరిశీలించగా.. మెదడులో భారీ రక్తస్రావంతో పాటు వాపు ఉన్నట్లు వైద్యులు గుర్తించారు. ఈ నేపథ్యంలోనే ఈ శస్త్రచికిత్స చేయాల్సి వచ్చింది. ఈనెల 17వ తేదీన బ్రెయిన్ సర్జరీ చేశామని, ఈ ఆపరేషన్ విజయవంతం అయ్యిందని వైద్యులు తెలిపారు. ప్రస్తుతం సద్గురు ఆసుపత్రిలో పూర్తి ఆరోగ్యంతో కోలుకుంటున్నారని స్పష్టం చేశారు. అపోలో ఆసుపత్రిలోని సీనియర్ కన్‌స్టలెంట్ న్యూరాలజిస్ట్ వినిత్ సూరి ఈ సర్జరీకి సంబంధించిన వివరాలను పంచుకున్నారు. తీవ్ర తలనొప్పితో ఆయన ఆసుపత్రికి వచ్చినప్పుడు తాము స్కాన్ నిర్వహించామని.. రిపోర్ట్‌లో సద్గురు మెదడులో రక్తస్రావంతో పాటు వాపు ఉన్నట్లు తేలిందని చెప్పారు. తన రోజువారి కార్యకలాపాల్లో తలనొప్పి సమస్యను సద్గు రు పెద్దగా పట్టించుకోలేదని.. అయితే మార్చి 15న నొప్పి మరింత తీవ్రమవ్వడంతో తనని సంప్రదించారని అన్నారు. అప్పుడే ఏదో చెడు జరుగుతోందన్న విషయాన్ని తాను గ్రహించానన్నారు. మార్చి 17న సద్గురు నాడీ సంబంధిత స్థితి వేగంగా క్షీణించిందని, దాంతో ఆయనకు వాంతులు అయ్యాయని చెప్పారు. అప్పుడు ఆయన ఆసుపత్రిలో అడ్మిట్ అవ్వగా.. స్కాన్ చేశామన్నారు. ఆ రిపోర్ట్ ఆధా రంగా సద్గురు ప్రాణాపాయ స్థితిలో ఉన్నారన్న విషయం తేలిందని.. దీంతో కొన్ని గంటల్లోనే ఆయనకు మెదడు శస్త్రచికిత్స చేశామని డాక్టర్ వినిత్ సూరి వెల్లడించారు. ఆ సర్జరీని వినిత్ సూరి, ప్రణవ్ కుమార్, సుధీర్ త్యాగి, ఎస్ ఛటర్జీ నేతృత్వంలోని వైద్యుల బృందం లో నిర్వహించారు. ప్రస్తుతం ఆయన ఆరోగ్యంగా ఉన్నారని.. మెదడు, శరీరం, వైటల్ పారామిటర్స్ సాధారణ స్థితికి చేరుకు న్నాయని చెప్పారు. తాము ఊహించిన దానికంటే వేగంగా ఆయన ఆరోగ్యం మెరుగుపడుతోందని చెప్పారు. మరోవైపు.. అపోలో ఆసుపత్రిలోని న్యూరో సర్జర్లు తన పుర్రెను కోసి ఏదో శోధించేందుకు ప్రయత్నించారని, కానీ వాళ్లు ఏమీ కనుగొనలేకపోయారంటూ సర్జరీ అనంతరం సద్గురు ఛలోక్తులు పేల్చారు.

# తప్పినోళ్లకు తప్పినంత

ఇసుకను బ్యారేజీ సమీపంలో ఒక చోట నిలువ చేసి లారీలోపట్టణాలకు తరలిస్తున్నారు. రాత్రివేళ ఈ దందా నిరాటంకంగా సాగుతుందని సమాచారం. అధికారుల దృష్టికి వెళ్లినా పట్టించుకోవడం లేదని ఆరోపణలున్నాయి. కాటారం మండల%శీ% విలాసాగర్, గంగారం సమీపంలోని మానేరు నుంచి ఇసుక రవాణా సాగుతోంది. ట్రాక్టర్లతో ఇసుకను వివిధ ప్రాంతాలకు రవాణా చేసి పెద్ద ఎత్తున నిల్వ చేస్తున్నారు. లారీల్లో పట్టణ ప్రాంతాలకు తరలిస్తున్నారు. అధికారులు ప్రేక్షక పాత్ర వహించడంతో ఇంకా తమనెవరు అడిగేదంటూ ఇసుక దొంగలు అడ్డూ అదుపు లేకుండా తమ కార్యకలాపాలు సాగిస్తున్నారు. మరోవైపు మల్హర్ మండల పరిధిలోని మానేరు నుంచి నుంచి ఇసుక పెద్ద ఎత్తున లారీల్లో పట్టణాలకు తరలుతోంది. ఎలాంటి వేబిల్లులు లేకుండా ఇసుక రవాణా కొనసాగుతోంది. మూడు రోజుల క్రితం కొయ్యూరు, మేడిపల్లి ప్రాంతంలో ఆరు లారీలను పోలీసులు పట్టుకున్నారు. ఇలా చాలా కాలంగా వేబిల్లులు లేకుండా ఇసుక రవాణా జరుగుతోందని ఆరోపణలు వస్తున్నాయి. పెద్ద ఎత్తున ప్రభుత్వ ఖజానాకు చిల్లు పడుతుందని తెలుస్తోంది. ఈ దందా వెనుక ఉన్న నాయకులు, అధికారులు ఎవరన్నది చర్చనీయాంశమైంది. మరోవైపు మంథని మండలం విరోచవరం గోదావరి లో ఇసుక తవ్వకాలు యధేచ్చగా సాగుతున్నాయి. ఇక్కడి నుంచి ట్రాక్టర్లలో మంథని, రామగిరి, కమాన్పూర్ మండలాలకు ట్రాక్టర్లో ఇసుకను రవాణా చేస్తున్నారు. అయినప్పటికీ అధికారులు ప్రేక్షక పాత్ర వహిస్తున్నారు. ఇసుక తవ్వకాలపై దృష్టి సారించి నియంత్రణకు చర్యలు చేపడతామని మంథని తహసిల్దార్ రాజయ్య తెలిపారు

**'బోరు' మంటున్న రైతులు...** గోదావరి, మానేరులో పెద్ద ఎత్తున ఇసుక తవ్వకాలతో భూగర్భ జలాలు అడగంటి పోతున్నాయి. గోదావరి మానేరు పై ఆధారపడి రైతులు వరి సాగు చేస్తుండగా బోర్లలో నీళ్ల రాక సాగునీటి కష్టాలు ఎదురవుతున్నాయి. పంటలు ఎండిపోయే పరిస్థితి వస్తుందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇసుక అక్రమ రవాణా వల్ల తమ బోర్లు ఎండిపోతున్నాయంటూ రైతులు గోడువెల్ల బోసుకుంటున్నారు. మంథని నియోజకవర్గంలో ఇసుక అక్రమ దందాపై ఉన్నతాధికారులు దృష్టి సారించాల్సి ఉంది.

# ఉచిత పథకాల రద్దు

**న్యూఢిల్లీ, మార్చి 20 (నినాదం న్యూస్) :** మేము దీన్ని రేపు బోర్డులో ఉంచుతాము" అని ప్రధాన న్యాయమూర్తి డి వై చంద్రచూడ్, న్యాయమూర్తులు జేబి పార్దివాలా, మనోజ్ మిశ్రాలతో కూడిన ధర్మాసనం బుధవారం తెలిపింది. లోక్‌సభ ఎన్నికలకు ముందు ఈ పిటిషన్‌ను విచారించాల్సిన అవసరం ఉందని న్యాయవాది, పిల్ పిటిషనర్ అశ్విని ఉపాధ్యాయ్ తరపు సీనియర్ న్యాయవాది విజయ్ హన్సారియా చేసిన విన్నపాన్ని సుప్రీంకోర్టు పరిగణనలోకి తీసుకుంది. రాజ్యాంగాన్ని ఉల్లంఘిస్తున్నందున ఓటర్ల నుంచి అనవసర రాజకీయ ఆదరణ పొందేందుకు ప్రజాకర్షక చర్యలపై పూర్తి నిషేధం విధించాలని, ఎన్నికల కమిషన్ తగిన నిరోధక చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.ఎన్నికలకు ముందు ఉచిత హామీలు ఓటర్లను అనవసరంగా ప్రభావితం చేస్తాయని, ఎన్నికల ప్రక్రియ స్వచ్ఛతను దెబ్బతీస్తుందని ప్రకటించాలని కోర్టును పిల్ పేర్కొంది. ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని ఉచితాలను అందజేస్తూ ఓటర్లను ప్రభావితం చేసే రాజకీయ పార్టీల ధోరణి ప్రజాస్వామ్య విలువల మనుగడకే పెను ముప్పుగా పరిణమించడమే కాకుండా రాజ్యాంగ స్ఫూర్తిని దెబ్బతీస్తోందని పిటిషనర్ వాదించారు. "ఈ అనైతిక ఆచారం అధికారంలో కొనసాగడానికి ఖజానా ఖర్చుతో ఓటర్లకు లంచాలు ఇవ్వడం లాంటిది. ప్రజాస్వామ్య సూత్రాలను పరిరక్షించడానికి దీనిని నివారించాలి" అని పిల్ పేర్కొంది. రాష్ట్ర పార్టీగా గుర్తింపు కోసం షరతులతో వ్యవహరించే ఎన్నికల చిహ్నాలు (రిజర్వేషన్, కేటాయింపు) ఆర్డర్ 1968లోని సంబంధిత పేరాగ్రాఫ్‌లలో " ఎన్నికల ముందు ప్రజా నిధి నుండి అహేతుకమైన ఉచితాలను రాజకీయ పార్టీ వాగ్దానం/పంపిణీ చేయకూడదు" అనే అదనపు షరతును చేర్చడానికి ఎన్నికల కమిషన్‌ను ఆదేశించాలని పిటిషన్ కోరింది. ఎన్నికలకు ముందు ప్రభుత్వ నిధుల నుంచి ప్రజా ప్రయోజనాల కోసం కాకుండా.. ప్రైవేట్ వస్తువులు లేదా సేవల వాగ్దానం లేదా పంపిణీ రాజ్యాంగం విరుద్ధమని.. ఆర్టికల్ 14తో సహా అనేక అధికరణలను ఉల్లంఘించినట్లు ప్రకటించాలని పిటిషనర్ సుప్రీంకోర్టును కోరారు. దేశంలో ఎనిమిది జాతీయ రాజకీయ పార్టీలు, 56 రాష్ట్ర స్థాయి గుర్తింపు పొందిన పార్టీలు ఉన్నాయి. గుర్తింపు లేని రాజకీయ పార్టీల సంఖ్య దాదాపు 2,800. 18వ లోక్‌సభకు ఏడు దశల ఎన్నికలు ఏప్రిల్ 19న ప్రారంభమై జూన్ 1న ముగుస్తాయి. జూన్ 4న ఓట్ల లెక్కింపు జరుగుతుంది. 21 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో తొలి దశలో పోలింగ్ జరగనున్న 102 పార్లమెంట్ నియోజకవర్గాలకు నామినేషన్ ప్రక్రియ బుధవారం నోటిఫికేషన్ జారీతో ప్రారంభమైంది.

# బెంగాల్‌లో మళ్లీ రక్తపాతం

### రాళ్లు రువ్వుకున్న బీజేపీ-టీఎంసీ కార్యకర్తలు




**కూచ్‌బెహార్:** పశ్చిమ బెంగాల్‌లోని కూచ్‌బెహార్‌లో కేంద్ర అధికార పార్టీ బీజేపీ, రాష్ట్ర అధికార పార్టీ టీఎంసీ కార్యకర్తల మధ్య తీవ్ర వాగ్వాదం చోటుచేసుకుంది. కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి నిసిత్ ప్రమాణిక్, రాష్ట్ర ప్రభుత్వ మంత్రి ఉదయన్ గుహ సమక్షంలో ఈ ఘర్షణ జరిగింది. కూచ్ బెహార్ జిల్లాలోని దిన్హటా పట్టణంలో మంగళవారం రాత్రి తృణమూల్ కాంగ్రెస్ (టిఎంసి), భారతీయ జనతా పార్టీ (బిజెపి) మద్దతుదారుల మధ్య జరిగిన ఘర్షణ, రాళ్ల దాడిలో కొంతమంది పోలీసులతో సహా పలువురు గాయపడ్డారని బెంగాల్ పోలీసులు తెలిపారు. తృణమూల్ కాంగ్రెస్ ఎమ్మెల్యే దిన్హటా, మమత ప్రభుత్వంలో ఉత్తర బెంగాల్ అభివృద్ధి మంత్రి ఉదయన్ గుహ, కూచ్ బెహార్ ఎంపీ, కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి నిసిత్ ప్రమాణిక్ పరస్పరం హింసను ప్రేరేపించారని ఆరోపించారు. అయితే గొడవ జరిగినప్పుడు ఇద్దరు నేతలు అక్కడే ఉన్నారని అంగీకరించారు. లోక్‌సభ ఎన్నికలను ఏడు దశల్లో నిర్వహిస్తామని ఎన్నికల సంఘం ప్రకటించిన తర్వాత పశ్చిమ బెంగాల్‌లో ఇదే తొలి రాజకీయ హింస. రాష్ట్రంలో ఇంతటి హింసాత్మక ఘటనలు చోటుచేసుకున్నాయి. తరచుగా ప్రత్యర్థి రాజకీయ పార్టీల మద్దతుదారులు ఒకరితో ఒకరు ఘర్షణ పడుతున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, రెండు పార్టీల కార్యకర్తలను చెదరగొట్టే ప్రయత్నంలో ఒక పోలీసు అధికారి తలకు గాయమైంది. ఈ ఘర్షణలో పలు దుకాణాలు ధ్వంసమైనట్లు పోలీసు అధికారి తెలిపారు. ఈ సంఘటనకు నిరసనగా బుధవారం ఉదయం నుండి దిన్‌హటాలో 24 గంటల బంద్‌కు టీఎంసీ పిలుపునిచ్చింది. అయితే రాష్ట్ర ప్రభుత్వ మంత్రి ఉదయన్ గుహాను అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తూ బిజెపి కార్యకర్తలు దిన్‌హటా పోలీస్ స్టేషన్ వెలుపల ఆందోళన ప్రారంభించారు. మరోవైపు ఈ ఘటనపై ఎన్నికల సంఘం నివేదిక కోరింది. తృణమూల్ కాంగ్రెస్‌ను వీడి బీజేపీలో చేరి 2019లో కూచ్ బెహార్ లోక్‌సభ స్థానంలో గెలిచి కేంద్ర మంత్రిగా పనిచేసిన నిసిత్ ప్రమాణిక్ పార్లమెంటరీ నియోజకవర్గంలో ప్రచారం చేస్తున్నప్పుడు ఉదయన్ గుహ మద్దతుదారులు ఎలాంటి రెచ్చగొట్టకుండా తన బృందంపై దాడి చేశారని ఆరోపించారు. ప్రామాణిక్ మాట్లాడుతూ, "మేము కాన్వాయ్‌లో కదులుతున్నాము, అది ఆగిపోయింది. మా కార్యకర్తలను కొట్టమని గుహ తన మద్దతుదారులను కోరాడు. దీంతో నేను నా కారు నుండి దిగవలసి వచ్చింది. ప్రశాంతంగా ఎన్నికలు నిర్వహించేందుకు ప్రయత్నాలు జరుగుతున్న తరుణంలో గుహ హింసను ప్రేరేపిస్తున్నాడు. ఎన్నికలు ప్రకటించినప్పటి నుంచి.. బీజేపీకి ఎవరు మద్దతిచ్చినా తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని స్థానిక వ్యాపార వర్గాలకు గుహ చెబుతూ వస్తున్నారు. కేంద్ర మంత్రి ఆరోపణలకు కౌంటర్ ఇస్తూ, రాష్ట్ర ప్రభుత్వంలోని మంత్రి ఉదయన్ గుహ, "నేను నా పుట్టినరోజు సందర్భంగా కార్మికులు నిర్వహించిన ఒక కార్యక్రమంలో నుండి తిరిగి వస్తున్నాను. ప్రమాణిక్ కాన్వాయ్ వచ్చేసరికి నేను రోడ్డు మీద నిలబడి ఉన్నాను. వారు మాపై బాణాలు విసిరారు. ఎటువంటి రెచ్చగొట్టకుండా మా కార్మికులను కొట్టడం ప్రారంభించారు. అయితే, స్థానిక పోలీసులు దిన్‌హటా మార్కెట్ ప్రాంతంలో భారీ పోలీసు బలగాలను మోహరించారు. శాంతిభద్రతలను కాపాడాలని ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నారు.

# సికింద్రాబాద్‌లో కిషన్ రెడ్డి ఓటమే లక్ష్యం

ఇప్పటివరకు కేవలం మాజీలకు మాత్రమే పరిమితమైన వలసలు సిట్టింగ్‌ల వరకు వచ్చేశాయి. రేవంత్ సర్కార్ కూలిపోతుందంటూ చేసిన వ్యాఖ్యలు సీఎం రేవంత్ రెడ్డిని అలర్ట్ చేసినట్టు కనిపిస్తున్నాయి. సిట్టింగ్ ఎంపీలు వెంకటేష్ నేత, పసునూరి దయాకర్, రంజిత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరిపోయారు. లోక్‌సభ ఎన్నికల ముందు వారు పార్టీ మారడం అంత కలవరపెట్టే విషయం కాదు. కానీ ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో గెలిచిన బీఆర్ఎస్ సిట్టింగ్ ఎమ్మెల్యే దానం నాగేందర్ కూడా పార్టీ మారడం పార్టీ పెద్దలను ఆందోళనకి గురి చేస్తోంది. ఆయనపై చర్యలు తీసుకోవాలంటూ స్పీకర్ కి ఫిర్యాదు చేశారు. మరోవైపు దానం బాటలోనే ఇంకెంతమంది ఎమ్మెల్యేలు పార్టీని వీడతారో అనే భయం బిఆర్ఎస్‌లో మొదలైంది. దానం నాగేందర్‌ను సికింద్రాబాద్ నుంచి ఎంపీ అభ్యర్థిగా నిలబెట్టాలన్న ఆలోచన కారణంగా ముందుగా పార్టీలో చేర్చుకున్నారని ప్రచారం జరుగుతోంది. బీఆర్ఎస్ఎల్పీని విలీనం చేసుకునే ఉద్దేశంతో చాలా మందితో సంప్రదింపులు జరిపినట్లుగా ప్రచారం జరుగుతోంది. ఎమ్మెల్యేలకు ఉన్న వివిధ రకాల వ్యాపార సమస్యలు, ఇతర అంశాల ఆధారంగా కాంగ్రెస్ నుంచి వస్తున్న ఒత్తిడితో ఎక్కువ మంది పార్టీ మారేందుకు సిద్ధమవుతున్నారని తెలుస్తోంది. దీంతో ఎమ్మెల్యేల కదలికలపై బీఆర్ఎస్ హైకమాండ్ పరిశీలనచేస్తోంది. ఫిరాయిస్తారు అని అనుమానం ఉన్న ఎమ్మెల్యేలను కేటీఆర్, హరీష్ రావులు బుజ్జగించే ప్రయత్నాలు చేస్తున్నారు. కానీ అధికారంలో లేకపోతే ఎలాంటి బుజ్జగింపులు అయినా పని చేయడం కష్టమన్న వాదన ఉంది. కాంగ్రెస్ లెజిస్టేచర్ పార్టీల్ని రెండుసార్లు బీఆర్ఎస్ చీఫ్ కేసీఆర్ తమ పార్టీలో విలీనం చేసుకున్నారు. తెలంగాణ ఏర్పడిన కొత్తలో బీఆర్ఎస్‌కు అరకొర మెజార్టీ లభించింది. ఆ సమయంలో ఓటుకు నోటు కేసు బయటపడటంతో .. ప్రభుత్వాన్ని పడగొట్టేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించి.. ఇతర పార్టీల ఎమ్మెల్యేల ను బీఆర్ఎస్ లో చేర్చుకున్నారు కేసీఆర్. ఆ సమయంలో ప్రజల మద్దతు లభించింది. దీనికి సాక్ష్యంగా 2018లో జరిగిన ముందస్తు ఎన్నికల ద్వారా తేలిపోయింది. పార్టీ ఫిరాయించిన వారిలో ఒకరిద్దరు తప్ప అందరూ గెలిచారు. కానీ రెండోసారి భారీ మెజార్టీతో గెలిచినప్పటికీ కేసీఆర్ మరోసారి కాంగ్రెస్ ఎమ్మెల్యేల్ని విలీనం చేసుకున్నారు. ఆ సమయంలో ప్రజల మద్దతు లభించ లేదు. ఈ ఫిరాయింపు దారులంతా ఇటీవల ఎన్నికల్లో ఓడిపోయారు. రెండు సార్లు కాంగ్రెస్ ఎల్పీల్ని విలీనం చేసుకున్నా ... తమ పార్టీ గెలిచిందని ఫిరాయింపుల ద్వారా ఏమీ జరగదని,రేవంత్ రెడ్డి సీఎంగా ఎన్నికయిన తర్వాత ప్రకటించారు. అయితే తమ ప్రభుత్వాన్ని జోలికి వస్తే మాత్రం ఊరుకునేది లేదన్నారు. అయితే రేవంత్ రెడ్డి ఆ మాటలన్న తర్వాత కూడా ప్రభుత్వ మనుగడపై అదే పనిగా బీఆర్ఎస్ నేతలు వ్యాఖ్యలు చేస్తూ వచ్చారు. కేసీఆర్, హరీష్ రావు, కేటీఆర్, కడియం శ్రీహరి లాంటి కీలక నేతలు తరచూ లోక్‌సభ ఎన్నికల తర్వాత ప్రభుత్వం ఉండదని చెబుతున్నారు. హస్తం నేతల్ని డిఫెన్స్ లో పడేయడానికి త్వరలో కాంగ్రెస్ ప్రభుత్వం కూలిపోతుంది అంటూ వారు చేసిన కామెంట్స్ చేస్తున్నారు.

దీనిపై రేవంత్ రెడ్డి ఇటీవలి కాలంలో తీవ్రంగా స్పందిస్తున్నారు. మానవ బాంబులు అవుతామని కూడా ప్రకటించారు. ఇప్పుడు అదే కారణం చూపించి పార్టీ నేతల్ని.. బీఆర్ఎస్ఎల్పీని విలీనం చేసుకునేందుకు ప్రయత్నిస్తు న్నారని రాజకీయ వర్గాలు అంచనా వేస్తున్నాయి. ఇక పాడి కౌశిక్ రెడ్డి నాలుగు అడుగులు ముందుకు వేసి మరింత రెచ్చగొట్టినట్టు వ్యాఖ్యలు చేయడం గమనార్హం. జంపింగ్‌ల విషయంలో బీ ఆర్ ఎస్ చేసిన తప్పే మీరూ చేస్తారా అంటూ మాజీ ఎంపి వినోద్ ప్రశ్నించారు. మేము తప్పు చేశాము అని స్వయంగా ఒప్పుకున్నట్లు అయింది. కానీ ప్రభుత్వాన్ని పడగొడతాము అని నేరుగా హెచ్చరికలు జారీ చేసిన తర్వాత.. అదే బాటలో వెళ్లకుండా ఎలా ఉంటారన్నది సహజంగా వచ్చే ప్రశ్న. ప్రభుత్వాన్ని కాపాడుకోలేక పోవడం రేవంత్ రెడ్డి చేతకానితనం అవుతుంది. ఇదే అవకాశాన్ని ఉపయోగించుకుని రేవంత్ రెడ్డి తన ప్రతాపం చూపిస్తున్నారు. అందుకే చేరికలను పెద్ద ఎత్తున ప్రోత్సహిస్తున్నారు. మా ప్రభుత్వాన్ని కూల్చాలని ప్రయత్నం చేస్తే ఏం చేయాలో మాకు కూడా వ్యూహం ఉందంటూ రేవంత్ రెడ్డి బహిరంగ సవాల్ చేశారు. మేము మొదలుపెడితే మీ పార్టీలో ముగ్గురు లేదా నలుగురు మాత్రమే మిగులుతారని హెచ్చరించారు. చెప్పినట్టే వలసలకు గేట్లు ఎత్తారు. ఆ విషయం స్వయంగా రేవంత్ రెడ్డే చెప్పారు. ఈ క్రమంలో తెలంగాణ కాంగ్రెస్ పార్టీ గేట్లు తెరిచింది.

## మార్చి మాసాంతంలో వరుస సెలవులు

బ్యాంకులు పని చేయవు. దీంతో వరుసగా 3 రోజులు సెలవులు వస్తున్నాయి. ఇకపోతే నెల 22 - 31 తేదీల మధ్య బ్యాంకులకు చాలా సెలవులు సిద్ధంగా ఉన్నాయి. బీహార్ డే కారణంగా మార్చి 22న బిహార్‌లోని బ్యాంకులకు సెలవు ఇచ్చారు. మార్చి 23న నాలుగో శనివారం, 24న ఆదివారం కారణంగా బ్యాంకులు మూతపడతాయి. హోలీ కారణంగా వివిధ రాష్ట్రాల్లో మార్చి 25, 26, 27 తేదీల్లో బ్యాంకులకు హోలిడే వచ్చింది. ఆ తర్వాత గుడ్‌ఫ్రైడే, ఆదివారం ఉన్నాయి. ఈ లెక్కన, మార్చి 22 నుంచి 31 వరకు ఉన్న 10 రోజుల్లో బ్యాంకులు 8 రోజులు మూతబడి కనిపిస్తాయి. 22 మార్చి బీహార్ డే కారణంగా పట్నాలో బ్యాంకులు మూతబడతాయి. 23 మార్చి నాలుగో శనివారం కారణంగా దేశవ్యాప్తంగా బ్యాంక్‌లకు సెలవు ఉంటుంది. ఈ4 మార్చి ఆదివారం కారణంగా దేశవ్యాప్తంగా బ్యాంక్‌లు పని చేయవు. 25 మార్చి హోలీ కారణంగా బెంగళూరు, భువనేశ్వర్, చెన్నై, ఇంఫాల్, కొచ్చి, కోహిమా, పట్నా, శ్రీనగర్, త్రివేండ్రం మినహా దేశంలోని బ్యాంకులకు సెలవు ప్రకటించారు. 26 మార్చి హోలీ లేదా యాయోసాంగ్ డే సందర్భంగా భోపాల్, ఇంఫాల్. పట్నాలోని బ్యాంకులకు సెలవు ఇచ్చారు. 27 మార్చి హోలీ కారణంగా పట్నాలో బ్యాంకులను మూసేస్తారు. 29 మార్చి గుడ్ ఫ్రైడే కారణంగా అగర్తల, గౌహతి, జైపుర్, జమ్ము, సిమ్లా, శ్రీనగర్ మినహా దేశంలోని బ్యాంకులకు సెలవు ప్రకటించారు. 31 మార్చి ఆదివారం కారణంగా దేశవ్యాప్తంగా బ్యాంక్‌లు పని చేయవు . ప్రస్తుతం, బ్యాంకింగ్ టెక్నాలజీ చాలా పెరిగింది. మొబైల్ బ్యాంకింగ్, ఇంటర్నెట్ బ్యాంకింగ్ వంటి డిజిటల్ సర్వీస్‌లు ప్రజలందరికీ అందుబాటులో ఉన్నాయి. కాబట్టి, బ్యాంక్ హాలిడేస్ పెద్దగా ప్రభావం చూపడం లేదు. ఈ డిజిటల్ సర్వీస్‌లు 24గంటలూ, భారతదేశం అంతటా కస్టమర్లకు అందుబాటులో ఉంటాయి.

## తెలంగాణ గవర్నర్‌గా రాధాకృష్ణన్ ప్రమాణం

నియమించిన విషయం తెలిసిందే. ఈ ప్రమాణస్వీకార కార్యక్రమానికి సీఎం రేవంత్‌రెడ్డి, పలువురు మంత్రులు, ప్రజాప్రతినిధులు హాజరయ్యారు. 1957 మే 4న జన్మించిన సీపీ రాధాకృష్ణన్.. తమిళనాడులోని కోయంబత్తూరు లోక్‌సభ స్థానం నుంచి రెండు సార్లు భాజపా తరుపున ఎంపీగా ఎన్నికయ్యారు. తమిళనాడు భాజపా రాష్ట్ర అధ్యక్షుడిగానూ పనిచేశారు. 2016 నుంచి 2019 వరకు ఆల్ ఇండియా కాయర్ బోర్డ్ ఛైర్మన్‌గా సేవలందించారు. తమిళనాడు భాజపా సీనియర్ నాయకుల్లో ఒకరిగా గుర్తింపు పొందారు. 2023 ఫిబ్రవరి 18 నుంచి ఝార్ఖండ్ గవర్నర్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. తెలంగాణతో పాటు పుదుచ్చేరి లెఫ్టినెంట్ గవర్నర్‌గానూ ఆయనకు అదనపు బాధ్యతలు అప్పగించారు. రెండు చోట్లా పూర్తిస్థాయి గవర్నర్లను నియమించేంత వరకూ సీపీ రాధాకృష్ణన్ బాధ్యతలు నిర్వర్తిస్తారని రాష్ట్రపతి కార్యాలయం మంగళవారం విడుదల చేసిన ప్రకటనలో పేర్కొంది. ఇప్పటి వరకు తెలంగాణ గవర్నర్లుగా పనిచేసిన ఈఎస్ఎల్ నరసింహన్, తమిళిసై సౌందరరాజన్‌తోపాటు ప్రస్తుతం బాధ్యతలు చేపట్టిన సీపీ రాధాకృష్ణన్.. ముగ్గురూ తమిళనాడు వారే కావడం గమనార్హం.


# రైతులను ఆదుకోవాలి

వర్షం పాలైందని తెలిపారు. పదేళ్లలో ఒక్క రైతుకు కూడా పంట నష్ట పరిహారం ఇవ్వలేదని అన్నారు. ఎకరాకు రూ.25 వేలు నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. రెండు లక్షల రుణమాఫీ వెంటనే చేయాలన్నారు. పంటల బీమా అమలు చేయాలని.. ఎన్నికల పేరుతో కాలయాపన చేయొద్దని హితవుపలికారు. రైతులను ఆదుకోవాలని... తాము సహకరిస్తామని బండి సంజయ్ పేర్కొన్నారు. కాగా.. రెండు రోజుల క్రితం సిరిసిల్లలో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం పడిన విషయం తెలిసిందే. వరి కోత దశలో ఉన్న వరి పొలాలకు వడగండ్ల వానతో నష్టం వాటిల్లింది. అకాల వర్షానికి వరి పంటలు నేలరాలాయి. చేతికి వచ్చిన పంట అకాల వర్షాలకు దెబ్బతినడంతో రైతులు కన్నీరు మున్నీరుగా విలపించారు. ప్రభుత్వం తమను ఆదుకోవాలని రైతులు వేడుకున్నారు.

## కొనసాగిన ప్రణీత్ రావు విచారణ

**హైదరాబాద్, మార్చి 20 (నినాదం న్యూస్) :** మాజీ డీఎస్పీ ప్రణీత్ రావు ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో నాలుగో రోజు బుధవారం కూడా విచారణ కొనసాగింది. విచారణలో భాగంగా ప్రణీత్ రావు నుంచి దర్యాప్తు బృందం కీలక విషయాలు రాబట్టినట్లు తెలు స్తోంది ఈ క్రమంలో ప్రణీత్ రావు మరికొందరు అధికారుల పేర్లను వెల్లడించి నట్లు తెలుస్తోంది. దీంతో.. ఆ అధికారులకు నోటీసులు ఇచ్చి, వారిని విచారించేందుకు పోలీసులు సిద్ధమవుతున్నారు. ఇక విచారణలో ప్రణీత్ రావు..ఫోన్ ట్యాపింగ్ కోసం విదేశాల నుంచి ప్రత్యేక సాఫ్ట్ వేర్, పరికరాలు తీసుకువచ్చి వాడినట్టు ఒప్పుకన్నారు. అయితే టెలిఫోన్ సర్వీసులకు సంబంధం లేకుండా ఫోన్ ట్యాపింగ్ కు పాల్పడ్డట్టు గుర్తించారు. అందుకోసం విదేశాల నుంచి ప్రత్యేక సాఫ్ట్ వేర్ తెప్పించింది ఎవరు అనే కోణంలో దర్యాప్తు చేస్తున్నారు. కానీ ప్రణీత్ రావు మాత్రం విచారణ ఈ ఫోన్ ట్యాపింగ్ అధికారుల ఆదేశాల మేరకు చేశానని చెబుతుండటం గమనార్హం. దీంతో ఈ కేసులో మరొకందరిక నోటీసులు, కీలక అరెస్టులు జరిగే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఇదిలా ఉండగా, ట్యాపింగ్ కేసు నిందితుడు ప్రణీత్‌రావు తెలంగాణ హైకోర్టులో పిటిషన్ వేశారు. దీనిపై ఇవాళ విచారణ జరగనుంది. కస్టడీ విషయంలో సుప్రీంకోర్టు గైడ్ లైన్స్ పాటించడం లేదని.. కస్టడీ ముగిసిన వెంటనే జైలుకు తరలించేలా ఆదేశాలివ్వాలని పిటిషన్‌లో ఆయన పేర్కొన్నారు. అలాగే.. తనకు సరైన సదుపాయాలు కల్పించడం లేదంటూ పిటిషన్‌లో ఆరోపించారు. ఈ నేపథ్యంలో హైకోర్టు ఇప్పటికే పోలీసుల నుంచి వివరణ కోరింది. మరోవైపు.. తనను దర్యాప్తు చేస్తున్న టీంలో ఇంటలిజెన్స్ అధికారులతో పాటు సైబర్ సెక్యూరిటీ బ్యూరో అధికారులు, అలాగే అడిషనల్ ఎస్పీ రమేష్ విచారణలో పాల్గొనకుండా ఆదేశాలు ఇవ్వాలని ప్రణీత్ రావు కోరడం గమనార్హం.

# కేజ్రీవాల్‌పై ఈడీ ఆగ్రహం



విచారణకు అర్హమైనది కాదని ఈడీ పేర్కొంది. దీనిపై రిప్లై దాఖలు చేస్తాం. దీనిపై ఇంకా సమన్లు ??ఏమైనా ఉన్నాయా అని ఈడీని హైకోర్టు ప్రశ్నించింది. దీనిపై దర్యాప్తు సంస్థ స్పందిస్తూ.. గురువారానికి సమన్లు పంపినట్లు తెలిపింది. ఈ సందర్భంగా కేజ్రీవాల్ తరపు న్యాయవాది సింఘ్వీ అరెస్ట్ నుంచి ఉపశమనం పొందాలని కోరారు. ప్రశ్నించే సాకుతో కేజ్రీవాల్‌ను పిలిచి అరెస్టు చేయాలని ఈడీ భావిస్తున్నట్లు ఆప్ నేతలు చెబుతున్నారు.దర్యాప్తు సంస్థ అరవింద్ కేజ్రీవాల్‌కు ఎప్పుడు సమన్లు జారీ చేసిందని హైకోర్టు ఈడీ న్యాయవాదిని ప్రశ్నించింది. న్యాయవాది ఎస్వీ రాజు స్పందిస్తూ.. 2023 నవంబర్ 2న తొలి సమన్లు జారీ చేశామన్నారు. అయితే ఇప్పుడు ఎన్నికల నెపంతో సమన్ల నుంచి తప్పించుకునేందుకు కేజ్రీవాల్ సాకు చూపిస్తున్నారు. ఈ కేసులో పలువురు నిందితులను అరెస్టు చేసినట్లు ఆయన కోర్టుకు తెలిపారు. కేజ్రీవాల్ తనను తాను ప్రత్యేక వ్యక్తిగా భావిస్తారు. తనకు ప్రత్యేక హక్కులు కావాలని డిమాండ్ చేస్తున్నాడు. ఇప్పుడు ఈడీని సమాధానం ఇవ్వాలని హైకోర్టు కోరింది. ఢిల్లీ లిక్కర్ పాలసీ సమస్యకు సంబంధించిన మనీలాండరింగ్ కేసును ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ దర్యాప్తు చేస్తోంది. దీనికి సంబంధించి అరవింద్ కేజ్రీవాల్‌ను విచారించాలన్నారు. నవంబర్ నుంచి కేజ్రీవాల్‌కు సమన్లు పంపుతోంది. తాజాగా, ఆయనకు తొమ్మిదోసారి సమన్లు పంపగా, మార్చి 21న దర్యాప్తు సంస్థ ముందు హాజరుకావాలని కోరింది. అయితే ఢిల్లీ సీఎంకు సమన్లు ?పంపడం చట్ట విరుద్ధమని ఆమ్ ఆద్మీ పార్టీ అంటోంది. ఈడీ సమన్లపై కేజ్రీవాల్ హైకోర్టును ఆశ్రయించారు. ఈడీ సమన్లు ?చట్టవిరుద్ధమని పేర్కొంటూ దర్యాప్తు సంస్థ ముందు హాజరుకావడానికి కేజ్రీవాల్ నిరాకరించారు.

# అంతా రామమయం... ఆధ్యాత్మిక సంద్రంలో కోదాడ





- పునః ప్రతిష్ట మహోత్సవానికి పోటెత్తిన జనం
- జనంతో కిక్కిరిసిపోయిన ఆలయ ప్రాంగణం
- వేదమంత్రాలతో మారుమోగిన కోదాడ
- కోదాడలో భారీగా ట్రాఫిక్ జామ్

**కోదాడ, మార్చి 20 (నినాదం న్యూస్):** కోదాడ నడిబొడ్డున గల చారిత్రాత్మక కోదండ రామస్వామి ఆలయ పునర్నిర్మాణంలో భాగంగా విగ్రహ ప్రతిష్ట మహోత్సవాలకు కోదాడ నియోజకవర్గ వ్యాప్తంగా జనం వేల సంఖ్యలో పోటెత్తారు. బుధవారం తెల్లవారుజాము నుండి ఆలయంలో స్వామి వారి దర్శనానికి భక్తులు క్యూ కట్టారు. వేద పండితులు పురోహితులు ప్రతిష్ట మహోత్సవ ప్రత్యేక పూజ కార్యక్రమాలు శాస్త్రయుక్తంగా నిర్వహిస్తుండగా జనం పూజా కార్యక్రమాల్లో పాల్గొని తరించిపోయారు. దేవతామూర్తులను దర్శించుకొని తరించిపోయారు. వేలాదిమంది ఆలయ దర్శనానికి రావడంతో ఆలయం జనంతో కిటకిటలాడింది పట్టణంలోని ప్రధాన రహదారులన్నీ ఎటు చూసినా మహిళలతో పిల్లలతో కిటకిటలాడుతున్నాయి. ఆధ్యాత్మిక సంద్రంలో కోదాడ పట్నం మునిగి తేలింది. స్వామి వారి దర్శనం అనంతరం పట్టణంలోని నలుమూలల 7 అన్నదాన కేంద్రాలను ఏర్పాటుచేసి మహా అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు అన్నదాన కేంద్రాల వద్ద వేలాదిమంది భక్తులు అన్న ప్రసాదాలు స్వీకరించారు. ఆలయం వద్ద ట్రాఫిక్ ఇబ్బందులు కలగకుండా ఉదయం నుండే ఆ రహదారి గుండా వాహనాలను నిలిపివేశారు. పోలీసులు అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గట్టి బందోబస్తు తీసుకున్నారు.

**కిటకిటలాడుతున్న బట్టల దుకాణాలు ...**

ప్రతిష్ట మహోత్సవాల సందర్భంగా కోదాడ వాసులు ఇతర గ్రామాల్లో ఉన్న బంధుమిత్రులకు ఇండ్లకు ఆహ్వానించి బట్టలు పెట్టాలని సాంప్రదాయం ఉన్నందున పెద్ద ఎత్తున బంధుమిత్రులను ఆహ్వానించారు. చీర సారెలు కొనుగోలు చేసేందుకు జనం బట్టల దుకాణాలపై ఎగబడ్డారు దీంతో బట్టల దుకాణాలు జనంతో కిటకిటలాడుతున్నాయి.

**కళకళలాడుతున్న ఇండ్లు ..**

ప్రతిష్ట మహోత్సవాలకు కోదాడ వాసులు బంధువులను మిత్రులను ఆహ్వానించడంతో ఏ వీధిలో ఏ ఇంటిలో చూసినా బంధువులతో ఇల్లు కిటకిటలాడుతున్నాయి పిండి వంటల గుమగుమలు ఆయా వీధుల్లో వస్తున్నాయి కోదాడ మొత్తం పండుగ వాతావరణం అలుముకుంది.

**అందరి సహకారంతో విగ్రహ ప్రతిష్ట విజయవంతం....**

**ఆలయ ధర్మకర్త నాగు బండి రంగా**

కోదాడ పట్టణంలో శ్రీ కోదండరామ స్వామి ఆలయ పునర్నిర్మాణ విగ్రహ ప్రతిష్ట మహోత్సవాలు అందరి సహాయ సహకారాలతో విజయవంతమయ్యాయని ఆలయ ధర్మకర్త నాగు బండి రంగా కోదండరామస్వామి ఆలయ కమిటీ చైర్మన్ సభ్యులు వెల్లడించారు స్వామివారి కృపతో అన్ని కార్యక్రమాలు నిర్విఘ్నంగా వేద పండితుల శాస్త్ర యుక్త వేద మంత్రోచ్చారణలతో జరిగాయన్నారు లోక కళ్యాణం కోసం ఈ మహా ఆధ్యాత్మిక కార్యక్రమం నిర్వహించామన్నారు ఆలయ నిర్మాణం నుండి ప్రతిష్ట మహోత్సవం వరకు ఆర్థికంగా హార్దికంగా సహకారం చేసిన దాతలకు భక్తులకు ప్రజానీకానికి కృతజ్ఞతలు తెలిపారు ఆలయ పునర్నిర్మాణం ప్రతిష్ట మహోత్సవం చరిత్రలో నిలిచిపోతుందన్నారు 80 వేల మంది వరకు అన్నదానం నిర్వహించామని మహా అన్నదానం సహకరించిన దాతలకు కృతజ్ఞతలు తెలిపారు.

## అంజుమన్ స్కూల్ నుండి కోటి 17 లక్షల ఆస్తిపన్ను వసూలు



**అల్వాల్, మార్చి 21( నినాదం న్యూస్):** బీ అల్వాల్ పట్టణంలోని అంజిమాన్ స్కూల్ నుండి రూ 1 కోటి 17 లక్షలు ఆస్తిపన్ను వసూలు చేయడం జరిగిందని అల్వాల్ మున్సిపల్ డిసి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. బుధవారం అల్వాల్ సర్కిల్ మున్సిపల్ కార్యాలయంలో యజమాన్యం నుండి చెక్కు ద్వారా ఓటిఎస్ స్కీమ్‌లో తీసుకున్నారు. కార్యక్రమంలో అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్ డి నర్సింహారెడ్డి, సూపరిండెంట్ బి స్వామి, నారాయణరావు, టాక్స్ ఇన్స్పెక్టర్లు టి రాజారాం, జే సాయి కుమార్ లు పాల్గొన్నారు

## క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభించిన ప్రభుత్వ విప్



**ధర్మారం, మార్చ్ 20, (నినాదం న్యూస్:**మండలంలోని నందిమేడారం గ్రామంలోని నిర్వహిస్తున్న నియోజకవర్గ స్థాయి ఎమ్మెల్యే క్రికెట్ టోర్నీని బుధవారం రోజున ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ టాస్ వేసి ప్రారంభిం చారు.ఈ సందర్భంగా ఇరు జట్లకు శుభాకాంక్షలు తెలియ జేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ధర్మపురి నియోజ కవర్గ స్థాయి క్రికెట్ టోర్నీలో పాల్గొనే ప్రతి ఒక్క క్రీడాకారుడికి ఎటువంటి ఇబ్బందులు కలగకుండా నిర్వాహకులు చర్యలు తీసుకోవాలని,క్రీడకారులకను ప్రోత్సహించే విషయంలో ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకోవడం జరుగుతుందని,క్రికెట్ నిర్వహణలో ఎటువంటి సహాయ సహకారాలు అవసరం ఉన్న తన దృష్టికి తీసుకురావాలని ఈ సందర్భంగా తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాగిరెడ్డి తిరుపతిరెడ్డి, ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రంలో మౌలిక వసతులను కల్పించాలి

### - జిల్లా కలెక్టర్ వి.పి గౌతమ్



**ఖమ్మం, మార్చి 20:( నినాదం న్యూస్):** పోలింగ్ కేంద్రాల్లో అన్ని మౌలిక వసతుల కల్పన చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వి.పి. గౌతమ్ తెలిపారు. బుధవారం కలెక్టర్ ఖమ్మం రూరల్ మండలంలోని పెద్దతాండ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, మద్దులపల్లి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, పొన్నెకల్ కేంద్ర ప్రాథమికోన్నత పాఠశాలలను సందర్శించి, పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పోలింగ్ కేంద్రాల్లో త్రాగునీరు, విద్యుత్, టాయిలెట్ తదితర అన్ని మౌలిక సదుపాయాలు వుండేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. మిషన్ భగీరథ నీటి సరఫరా లేనిచోట ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలన్నారు. పోలింగ్ కేంద్రాలకు అవసరమున్నచోట పెయింటింగ్ వేయాలని, టాయిలెట్లలో రన్నింగ్ వాటర్ ఉండాలన్నారు. ఫ్యాన్లు, లైట్లు సరిపోను వుండేలా చర్యలు చేపట్టాలన్నారు. భద్రతా పరంగా చర్యలు తీసుకోవాలని, కాంపౌండ్ వాల్ లేని పోలింగ్ కేంద్రాలకు వెంటనే కాంపౌండ్ వాల్ ఏర్పాట్లు చేయాలని ఆయన అన్నారు. స్వీప్ కార్యాచరణ లో భాగంగా కాంపౌండ్ గోడలపై ఓటరు అవగాహనకు సంబంధించి నినాదాలు వ్రాయించాలన్నారు. భద్రత పరంగా అన్ని చర్యలు చేపట్టాలన్నారు. ఎన్నికల విధుల సిబ్బందికి వసతికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలన్నారు. ప్రజలకు పాఠశాలను చూడగానే, ఇందులో పోలింగ్ కేంద్రం ఉన్నదనే ప్రత్యేకత కనిపించాలని కలెక్టర్ అన్నారు. కలెక్టర్ తనిఖీ సందర్భంలో ఎస్డీసి ఎం. రాజేశ్వరి, పీఆర్ ఎస్ఇ చంద్రమౌళి, ఇఇ వెంకట్ రెడ్డి, విద్యాశాఖ ఇఇ నాగశేషు, ఖమ్మం రూరల్ ఎంపిడివో ఎస్. కుమార్, తహసీల్దార్ రాంప్రసాద్, మండల విద్యాధికారి శ్యా%శీ%సన్, అధికారులు తదితరులు ఉన్నారు.

## బీఆర్ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డిని అభినందించిన ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే



**కుత్బుల్లాపూర్, మార్చి 20 (నినాదం న్యూస్):** ఎమ్మెల్సీ, మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు శంభీపూర్ రాజు, ఎమ్మెల్యే వివేకానంద ను మల్కాజ్గిరి పార్లమెంట్ నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి శంభీపూర్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా వారిని అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులతో ఎన్నికల విషయంపై చర్చించారు.

## ప్రకటన, పెయిడ్ న్యూస్ పరిశీలన కై మీడియా సర్టిఫికేషన్ మానిటరింగ్ కమిటీ..

### జిల్లా రెవెన్యూ అధికారి రాజ్యలక్ష్మి



**నల్గొండ బ్యూరో, మార్చి 20(నినాదం న్యూస్):**పార్ల మెంట్ ఎన్నికలలో భాగంగా ప్రచురితమయ్యే రాజకీయ ప్రకటనల పరిశీలన,పెయిడ్ న్యూస్ పరిశీలన కై మీడియా సర్టిఫికేషన్ మానిటరింగ్ కమిటీని ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా రెవెన్యూ అధికారి డి .రాజ్యలక్ష్మి తెలిపారు. పార్లమెంట్ ఎన్నికలలో భాగంగా జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన మీడియా సర్టిఫికేషన్, మానిటరింగ్ కమిటీ మరియు మీడియా సెంటర్‌ను బుధ వారం ఆమె జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రారంభిం చారు. ఈ సందర్భంగా డిఆర్ఓ మాట్లాడుతూ మీడియా ఛానళ్ళలో ప్రసారమయ్యే రాజకీయ ప్రకటనలకు తప్పనిస రిగా ఎంసిఎంసి ద్వారా ముందస్తు అనుమతి తీసుకోవా లని తెలిపారు. అదే విధంగా ప్రింట్ మీడియాలో ప్రచురి తమైన ప్రకటనలను ,అలాగే పెయిడ్ న్యూస్ పరిశీలిం చేందుకు ఎం సి ఎం సి పనిచేస్తుందని, దీంతో పాటు ఎన్నికలకు సంబంధించి సమాచారాన్ని మీడియా సెంటర్ ద్వారా ఎప్పటికప్పుడు మీడియా ప్రతినిధులకు తెలియజేయ డం జరుగుతుందని వెల్లడించారు.ఎంసిఎంసి మెంబర్ సెక్రటరీ ,డి పి ఆర్ ఓ యు. వెంకటేశ్వర్లు, మీడియా రిలేషన్స్ నోడల్ అధికారి, జిల్లా పరిశ్రమల శాఖ మేనేజర్ కోటేశ్వరరావు ,ఎంసీఎంసీ సభ్యులు, జిల్లా ఇన్ఫర్మేటిక్ అధికారి గణపతి రావు, సీనియర్ జర్నలిస్టు, ఎంసీఎంసీ సభ్యులు సేశాచార్యులు, గృహ నిర్మాణ శాఖ పిడి రాజకుమార్, ఎంసీఎంసీ సిబ్బంది ,మీడియా ప్రతినిధులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## సింగరేణి ఉద్యోగాల్లో వయోపరిమితిని పెంచాలి: సిపిఐ డిమాండ్




**మణుగూరు మార్చి 20 ( నినాదం న్యూస్):** నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు వయోపరిమితిని 45 సంవత్సరాలు వరకు సింగరేణిలో పెంచాలని సిపిఐ పార్టీ మణుగూరు పట్టణ కార్యదర్శి దుగ్గిరాల సుధాకర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు బుధవారం స్థానిక సిపిఐ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం అందులో ప్రధానంగా నీళ్లు నిధులు నియామకాలు పేరుతో జరిగిన ఉద్యమంలో అనేకమంది నిరుద్యోగ యువకులు ఉద్యమంలో పోరాటంలో పాల్గొని ప్రాణ త్యాగాలు కూడా చేశారని అని అన్నారు. అలాగే రాష్ట్ర వ్యాప్తంగా జరిగిన తెలంగాణ ఉద్యమంలో అనేకమంది నిరుద్యోగులపై కేసులు పెట్టారని దీంతో అనేక మంది యువకులు జైలు పాలు కూడా అవటం జరిగిందని అన్నారు అలాగే 1969 ఉద్యమంలో చాలామంది యువకులు ప్రాణాలు పోగొట్టుకున్నారని ఆయన గుర్తు చేశారు. 2009 నుంచి నువ్వెత్తిన ప్రారంభమైన తెలంగాణ ఉద్యమంలో మరల అనేకమంది నిరుద్యోగ యువకులు పాల్గొని వారి వారి ప్రాణాలను ముగిపాలు చేసుకున్నారని ఆయన అన్నారు ఎంతో మంది జైలు పాలు అయ్యారని ఎందరో త్యాగాల ఫలితంగా తెలంగాణ రాష్ట్రం ఏర్పడదని ఆయన అన్నారు కానీ గత ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాల వల్ల తెలంగాణలో నిరుద్యోగులకు ఉద్యోగాలు రాకపోగా కోట్లు చుట్టూ జైలు చుట్టూ తిరుగుతున్నారని ఆయన అన్నారు ఈ పోరాట ఫలితంగా ఎంతో మంది యువకులు కాళ్లు చేతులు పోగొట్టుకున్నారని వారి కుటుంబాలు దీనవస్తులో ఉన్న గత ప్రభుత్వం వాళ్ల కుటుంబాల ఆదుకునే ప్రయత్నం కూడా చేయలేదని ఆయన విమర్శించారు ఎందరో త్యాగాల ఫలితంగా 2014లో ఏర్పడ్డ తెలంగాణ రాష్ట్రం లో ఎటువంటి నీళ్లు నిధులు నియామకాలు చేపట్టకుండా గత ప్రభుత్వం కాలం గడిపేసిందని ఆయన విమర్శించారు ఉద్యమకారుల ఆశయాలను నీరుగార్చి రాజరిక పరిపాలన తీసుకురావడంతో తెలంగాణలో అసిస్తం ఏర్పడిందని అన్నారు అలాగే నిరుద్యోగ భృతి కూడా కల్పిస్తామని నమ్మబలికి 2023 వరకు మాయ ప్రపంచాన్ని చూపించిందని ఆయన విమర్శించారు 2023లో ఇప్పటి ముఖ్యమంత్రి అప్పటి ప్రతిపక్ష నాయకుడు రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలో భాగంగా ప్రభుత్వ ఉద్యోగాల్లో 45 సంవత్సరాలు వరకు వయోపరిమితిని పెంచడం జరిగిందని ఆయన అన్నారు కానీ సింగరేణిలో 35 సంవత్సరాల వయోపరిమితి కొనసాగుతుందని ఇది చాలా అన్యాయమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు నిరుద్యోగ యువత భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని రాష్ట్ర ప్రభుత్వం తీసుకొని వచ్చి సింగరేణి కాలరీస్ లో 45 సంవత్సరాలు వయోపరిమితి వచ్చేలాగా చర్యలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు ఈ సమావేశంలో గిరిజన సమైక్య రాష్ట్ర ఉపాధ్యక్షులు సోందే కుటుంబరావు రామాంజనేయ మాజీ సర్పంచ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి జన్మదిన వేడుకలు



**ఆర్మూర్, మార్చ్ 20( నినాదం న్యూస్)** ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి, జన్మదినం సందర్భంగా బిజెపి నాయకులు కార్యకర్తలు అభిమానులు వివిధ ఆలయాల లో పూజలు చేసి ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి, ఆయురారోగ్యాలతో ఉండాలని పూజలు చేశారు.బోర్గం, ఉమ్మెడ, నాందిపెట్ గ్రామానికి చెందిన నిజామాబాద్ లో రక్తదానం చేశారు.నండిపెట్ ప్రభుత్వ ఆసుపత్రిలో బీజేపీ మండల అధ్యక్షుడు సాయిరెడ్డి, అధ్వర్యంలో పండ్ల పంపిణీ కార్యక్రమం చేపట్టారు.ఆలూరు మండల కేంద్రంలో బీజేపీ మండల అధ్యక్షుడు గిరీష్ అధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు ఆర్మూర్ బీజేపీ అసెంబ్లి కన్వీనర్ పాలెపు రాజు, బీజేవైఎం నాయకుడు సాయి ఆధ్యర్యంలో అంకాపూర్ లాలన వృద్ధ ఆశ్రమంలో అన్నదాన కార్యక్రమము నిర్వహించారు , మక్లూర్ మండల కేంద్రంలో బీజేపీ మండల అధ్యక్షుడు సురేష్ నాయక్ అధ్వర్యంలో కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించుకున్నారు.

## పెంచిన పన్నుల ఉత్తర్వులను సవరించాలి

### ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబుకు వినతి పత్రం అందజేసిన మాజీ సర్పంచ్ అన్నయ్య గౌడ్



**సుల్తానాబాద్, మార్చి 20 (నినాదం న్యూస్):** పెంచిన పన్నుల ఉత్తర్వులను సవరించాలి అని ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబుకు మాజీ ఉమ్మడి జిల్లా సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు అన్న య్య గౌడ్ హైదరాబాదులో వినతి పత్రం అంద జేశారు.ఈ మేరకు గత ప్రభుత్వం మున్సిపా లిటీ ఆస్తి పన్ను అధికంగా విధించి ప్రజలపై భా రం మోపారని, ఇది ప్రజా ప్రభుత్వం ఏర్పడిందని పన్నులు తగ్గించే ఉత్తర్వులు జారీ చేయాలని కోరారు. అలాగే గత ప్రభుత్వం మున్సిపాలిటీ ఏర్పాటు చేసి ఇంటి పన్ను మూడుసార్లు పెంచి నందున ప్రజలు తీవ్ర ఇబ్బందులుగురవుతు న్నారని పేర్కొన్నారు.రాష్ట్రంలో ఎక్కడలేని వి ధంగా సుల్తానాబాద్ మున్సిపాలిటీలో అధిక పన్నులు వసూలు చేయడంతో ప్రజలు వ్యాపా రులు ఇబ్బందులకు గురవుతున్నారని, వారు ఎదు ర్కొంటున్న ఆర్థిక పరమైన ఇబ్బందులను తొలగించాలని విన్నవించారు.గత ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలోని మున్సిపాలిటీల లో ఎక్కడ లేని విధంగా సుల్తానాబాద్ మున్సిపా లిటీ లో జీవో కన్నా అధికంగా పన్నులు విధించి ప్రజలపై అధిక భారంమోపారని,కొత్తగా ఏర్పడిన ఇందిరమ్మ రాజ్యంలో వ్యాపారులు ఇబ్బందులు పడకుండా ఇంటి పన్ను తగ్గించి ప్రజలను ఆదు కోవాలని మంత్రిని కోరారు.

## రేవంత్ రెడ్డిని సీఎంగా చూసేందుకు మళ్లీ కదిలిన పాదయాత్రికుడు

- మొక్కు తీర్చుకొని కాలినడకన ప్రజా భవన్ కు వెళ్లిన దురుసోజు సతీష్
- గతంలో మోకాళ్లపై నడక,పాదయాత్రతో గుర్తింపు
- కాంగ్రెస్ పార్టీ వీరాభిమానిగా కల సాకారమైందని ఆనందం
- ఆకుల బుచ్చిబాబు,పటేల్ రమేష్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు




**తుంగతుర్తి మార్చి20(నినాదం న్యూస్):** కాంగ్రెస్ పార్టీ పట్ల ప్రేమ,నాయకుల మీద అభిమానం ఆ యువకుడిని కిలోమీటర్ల మేర కాలి నడకకు ప్రేరేపించింది.గుండెల నిండా నింపుకున్న జై కాంగ్రెస్ నినాదం,నరనరాల్లో ఉరకలెత్తిన పార్టీ జెండా పౌరుషం కొండలు,గుట్టల మీదకు మోకాళ్ల తో నడిచి మొక్కులు చెల్లించేలా చేసింది.రాజకీయ నేపథ్యం లేని నిరుపేద కుటుంబంలో పుట్టి కాంగ్రెస్ పార్టీనే తన జీవితంగా భావించి పట్టువదలని శ్రామికుడై అలుపెరుగని కార్యకర్త గా శ్రేణుల్లో నిరంతరం ఉత్సాహం నింపి అసెంబ్లీ ఎన్నికల్లో ప్రత్యేకతగా నిలిచింది.అతడే దురుసోజు సతీష్ సూర్యాపేట జిల్లా,నాగారం మండలంలోని వర్ధమానుకోట గ్రామానికి చెందిన విశ్వబ్రాహ్మణ యువకుడు.పేదరికం కారణంగా పదో తరగతి తర్వాత చదువుకునే స్థోమత లేక కూలీగా మారి కుటుంబ బాధ్యత చేపట్టాడు.వ్యవసాయ పనుల నుంచి వలస కార్మికుడిగా హైద్రాబాద్ నగరానికి చేరుకున్నాడు.చిన్న నాటి నుంచే జిల్లా కాంగ్రెస్ నాయకుల మీద ఇష్టంతో పార్టీ మీద అభిమానం పెంచుకున్నాడు.నాటి ప్రధాని ఇందిరమ్మ కుటుంబ త్యాగాలు దేశం కోసం,పేదల కోసం చేసిన సేవలు తెలుసుకొని స్ఫూర్తిని పొందాడు.కాంగ్రెస్ పార్టీనే సొంత ఇంటిలా భావించాడు.ఓ వైపు కుటుంబ పోషణ కోసం శ్రమిస్తూనే మరో వైపు పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనేవాడు.ఈ క్రమంలో జీవనోపాధితో పాటు పార్టీ ప్రచారం కోసం ఆటో కొనుగోలు చేశాడు.తన అభిమాన నాయకుడైన రేవంత్ రెడ్డితోనే ఆటో ప్రారంభోత్సవం చేయించాడు.నాటి ఫోటోలను,వీడియోలను తన జీవితంలో అరుదైన జ్ఞాపకాలుగా సోషల్ మీడియాలో పోస్ట్ చేశాడు.పేదల పక్షం కాంగ్రెస్ జెండా,అణ గారిన వర్గాలకు మన నాయకుల అండ అంటూ పోస్టర్లు,ఫ్లెక్సీలతో ఊరూరా ప్రచారం చేశాడు.వచ్చిన ఆదాయంలోనే కొంత భాగం పార్టీ కోసం ఖర్చు చేస్తూ స్థానిక నేతలతో మమేకమై పార్టీ జెండా మోశాడు.పార్టీ అధికారంలోకి రావడానికి ప్రజా ఆశీర్వాదంతో పాటు దైవానుగ్రహం అవసరమని భావించి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే మోకాళ్లపై నడిచి వచ్చి దర్శనం చేసుకుంటానని దేవుళ్లకు మొక్కాడు.తెలంగాణ రాష్ట్రంలోని అన్ని ప్రముఖ దేవస్థానాలకు పాదయాత్రగా వెళ్లి కొబ్బరికాయలు కొట్టాడు.రేవంత్ రెడ్డిని ముఖ్య మంత్రిగా చూడాలని ఆకాంక్షిస్తూ హైదరాబాదులోని గాంధీ భవన్ నుంచి కొండగట్టు ఆంజనేయస్వామి ఆలయానికి కాలినడకన వెళ్లి మొక్కు తీర్చుకున్నాడు.అలాగే యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి కొండపైకి మెట్ల మార్గంలో మోకాళ్లపై నడిచి వెళ్లి కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని కోరుకున్నాడు.కాంగ్రెస్ పార్టీ పాలనలో రాష్ట్రం సుభిక్షంగా వర్ధిల్లాలని అహర్నిశలు తన వంతుగా దైవ అనుగ్రహం కోసం తపించాడు.వర్ధమాన్ కోట గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఆకుల బుచ్చిబాబు సహకారంతో ఉమ్మడి నల్లగొండ జిల్లా రాష్ట్ర నేతలు కోమటిరెడ్డి బ్రదర్స్,పటేల్ రమేష్ రెడ్డి గెలుపును ఆకాంక్షిస్తూ పాదయాత్రలు చేపట్టాడు.దాదాపు నాలుగేళ్లుగా ఎక్కని గుడి మెట్టు లేదు.... మొక్కని దేవుడు లేడు అన్నట్టుగా నిరంతరం పార్టీ శ్రేయస్సు కోసం తపించాడు.ఎట్టకేలకు అంతిమంగా తన చిరకాల కోరిక రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి కావడంతో నెరవేరిందని ఆనందపడ్డాడు.ఈ నేపథ్యంలో ఈ రోజు మళ్లీ తన అభిమాన నాయకుడిని సీఎం హెూదాలో ప్రత్యక్షంగా చూడాలని ఉప్పల్ నుంచి ప్రజాభవన్ కు పాదయాత్ర చేశాడు.ఆయన స్ఫూర్తిగా తన వంతు ప్రజాసేవ కోసం పాడుపడతానని ఈ సందర్భంగా సతీష్ విలేకరులకు చెప్పాడు.కాంగ్రెస్ పార్టీ పాలనలో సకాలంలో వర్షాలు కురిసి,ప్రజలు సుఖశాంతులతో వర్ధిల్లాలని మరోసారి కాలినడకన భద్రాచల రామచంద్రమూర్తిని దర్శించుకుంటానని చెప్పాడు.తనకు అనునిత్యం సంపూర్ణ సహాయ సహకారాలు అందించిన ఆకుల బుచ్చిబాబు,పటేల్ రమేష్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపాడు.రానున్న పార్లమెంటు ఎన్నికల్లో రేవంత్ రెడ్డి,కోమటిరెడ్డి బ్రదర్స్ నాయకత్వంలో అత్యధిక స్థానాలు సాధించి కేంద్రంలో ప్రభుత్వం ఏర్పాటు చేయాలని ఆకాంక్షించాడు.

## సంపాదకీయం

# ఒక్కో అడుగు... అభివృద్ధి వైపు పరుగు !

వందరోజుల పాలనలో సిఎం రేవంత్ రెడ్డి హామీల అమలుకు చేస్తున్న కృషి అభినందనీయం. అవే ఇప్పుడు పార్లమెంట్ ఎన్నికల్లో ప్రతిఫలిస్తాయి. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఆదరిస్తాయి. ప్రధానంగా తెలంగాణలో ఓ రకంగా చెప్పాలంటే అవినీతికి తావు లేకుండా..స్వేచ్ఛకు భంగం కలగకుండా చూసుకుంటు న్నారు. ఇదే పద్దతిలో పోతూ అవినీతి రహిత, సంక్షేమ పథకాలను కొనసాగిస్తే రేవంత్ రెడ్డికి ఢోకా ఉండదు. తెలంగాణ ఆకాంక్షలకు అనుగుణంగా ఉన్నంతలో రేవంత్ అభివృద్ధికి కసరత్తు చేస్తూనే ఉన్నారు. ఎందుకంటే గత బిఆర్ఎస్ ప్రభుత్వం వ్యవస్థలను కుళ్లించి. అప్పులకుప్పగా చేసింది. జీతాలు ఇవ్వలేని స్థితిలో రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టింది. ఈ క్రమంలో అధికారం చేపట్టిన రేవంత్ నాయకత్వంలోని తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఆచితూచి అడుగులు వేయాల్సి వస్తోంది. అయితే అప్పుల గురించి, అవినీతి గురించి ఆలోచించకుండా..చర్చించకుండా ఉండలేం..బిఆర్ఎస్ కొత్త ఎత్తుగడలతో ముందుకు సాగుతోంది. ఆరు గ్యారెంటీలను అమలు చేయాలని, ఎలా అమలు చేస్తారని పొద్దున లేచింది మొదలు విమర్శలకు దిగుతు న్నారు. గ్రామాల్లో ప్రజలు ఛీత్కరించుకుంటున్నా.. పట్టించుకోవడం లేదు. తాజా పరిణామాలను గమనిస్తే వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో ఆ పార్టీకి ఒక్క సీటు కూడా దక్కక పోవచ్చు. ఇవన్నీ చక్కదిద్దుకుంటూనే వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో లక్ష్యంగా సిఎం రేవంత్ అడుగులు వేస్తున్నారు. తెలంగాణ ప్రభుత్వం ముందుచూపు తో ప్రజల సహకారంతో సుస్థిర అభివృద్ధికి ప్రణాళికను రూపొందించుకోగలిగింది. అన్ని వర్గాల సంక్షేమం, అన్ని రంగాల అభివృద్ధికి ఆలంబనగా నిలిచేలా ప్రయత్నాలు మొదలు పెట్టింది. తెలంగాణ అభివృద్ది లక్ష్యంగా హామీలిచ్చిన.. మేరకు ప్రభుత్వం అదే దిశగా అడుగులు వేస్తున్నది. ఎన్నికల హామీల అమలు, అభివృద్ధి, సంక్షేమం, పెండింగ్ సాగునీటి ప్రాజెక్టుల పూర్తి, మౌలిక సదుపాయాల కల్పన వంటి అనేక అంశాల మీద సిఎం రేవంత్ రెడ్డి దృష్టి సారించారు. ఆయన వేస్తున్న అడుగులే ఇందుకు నిదర్శనంగా చూడాలి. అయితే అంతకు మించిన అవలక్షణాలు ఇప్పుడు బిఆర్ఎస్లో బయటపడడం ప్రజల్లో ఉన్న భరోసాను కోల్పోతోంది. ప్రధానంగా పబ్లిక్ సర్వీస్ కమిషన్ పరీక్ష పత్రాల లీకేజీ, గతంలో ఇంటర్ పరీక్షల విధానం, ధరణి సమస్యలు, ప్రాజెక్టుల నిర్మాణంలో పట్ల నిరంకుశ వైఖరి వంటివన్నీ బిఆర్ఎస్ అనుసరించిన ఈ విధానాల పట్ల ప్రజల తీవ్ర ఆగ్రహం ఉంది. ఇవన్నీ కూడా కావాలని చేసినట్లుగా ఉండడంతో బిఆర్ఎస్ నిర్లక్ష్యాన్ని ప్రతిఫలించింది. ఇలాంటి సందర్భాల్లో కలిసిరావు వ్యవహరించిన దాఖలాలు లేవు. అందుకే ప్రజల్లో తీవ్ర అసంతృప్తి గూడుకట్టుకుంది. కెసిఆర్ అప్పులు చేసి అవి ప్రజలకు తెలియకుండా..ఆస్తులు సృష్టించామని చెబుతూ వచ్చారు. సంక్షేమ పథకాల రూపకల్పనలో తెలంగాణ ఆదర్శంగా నిలిచిందని బాకాలు ఊదారు. రాష్ట్రంలో అమలు చేయని సంక్షేమ పథకమంటూ లేదని ఊరూవాడా ప్రచారం చేసుకున్నారు.. తెలంగాణ ఏర్పడిన ముందున్న పరిస్థితులను పోలిస్తే గతంలో కన్నా మెరుగైన విధంగానే అభివృద్ది, సంక్షేమం కోసం తీవ్రంగా కసరత్తు జరుగుతోందన్న భ్రమలు కల్పించారు. మంచిని మంచిగా.. చెడును చెడుగా చూడాలన్న భావనతో విశ్లేషిస్తే గానీ అసలు నిజాలు బయటపడలేదు. అందుకే గత పాలనకు భిన్నంగా రేవంత్ రెడ్డి తన వందరోజుల పాలనలో అభివృద్ధి సంక్షేమాలకు సమప్రాధాన్యమిస్తూ ముందుకుపోతున్న విధానాన్ని ఆదరణలో ప్రతిఫలించింది. ఆదాయ వనరులు పడిపోయిన పరిస్థితుల్లో కూడా మున్నెన్నడూ లేనిస్థాయిలో ఇచ్చిన హామీల అమలుతో ప్రజలకు అండగా ప్రభుత్వం నిలిచింది. ప్రభుత్వం సుస్థిరాభివృద్ది దిశగా అడుగులు వేస్తున్నది. నిధుల కేటాయింపుల్లో సర్వజన సంక్షేమం కనిపిస్తున్నది. గ్రామీణ ఆర్థిక వికాసం లక్ష్యంగా చేపట్టిన కార్యక్రమాలను ప్రోత్సాహించేదిగా ఉంటున్నాయి. విద్య, వైద్య రంగాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దే ప్రయత్నం కనిపిస్తున్నది. మూసీ సుందరీకరణ, మెట్రో రైలు, రీజనల్ రింగ్రోడ్లాంటి వాటికి ప్రాధాన్యమిస్తున్నారు. అభివృద్ధి వికేంద్రీకరణకు తగిన ప్రాధాన్యం లభించింది. సమాజంలోని అన్నివర్గాల సంక్షేమం పట్ల ప్రభుత్వం బాధ్యతాయుతంగా వ్యవహరిస్తున్న దనడానికి చేపట్టిన కార్యక్రమాలను నిదర్శనంగా చూడాలి. వెనుకబడిన, నిమ్న వర్గాల అభ్యున్నతిపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నది. మహిళలకు పెద్దపీట వేసింది. రుణాలు మొదలు బీసీలు, ఎస్టీల కోసం భారీగా నిధులు కేటాయిస్తోంది. ఎస్సీ, ఎస్టీల సంక్షేమం కోసం కొత్త కార్యక్రమాలు చేపడుతున్నారు. అభివృద్దికోసం అవసర మైన నిధులతో అభివృద్ధి ప్రణాళికను రూపొందించారు. ఇకపోతే రైతులకు ప్రాధాన్యమిస్తూ ప్రభుత్వం పలు కార్యక్రమాలను చేపట్టింది. రాష్ట్రంలో పాడి పరిశ్రమ అభివృద్ధికి అనేక చర్యలు తీసుకుంటున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో రహదారుల నిర్మాణానికి ప్రాధాన్యమిచ్చింది. సాగునీటి పారుదల రంగానికి అధిక ప్రాధాన్యం ఇస్తున్నది. మొత్తంగా అభివృద్ధికి వెనకడుగు వేసేది లేదని నిరూపించుకునేలా కార్యక్రమాలకు శ్రీకారం చుట్టడం ఆహ్వానించదగ్గ పరిణామంగా చూడాలి. పేపర్ లీకేజీ గత ప్రభుత్వ అక్రమాలు, అన్యాయాలపై ఉక్కు పాదం మోపాలి. ప్రభుత్వం ప్రజలకు అండగా నిలిచిందన్న భావన వచ్చేలా కృషి జరగాలి. పార్లమెంట్ ఎన్నికల ఫలితాలు రెఫరెండమని సిఎం రేవంత్ ప్రకటించారు. ఇందుకు అనుగుణంగా కార్యాచరణ కూడా మొదలు పెట్టారు. మంచి చేస్తే ప్రజలు ఎప్పుడూ గుండెల్లో పెట్టుకునే చూస్తారు. ఈ ఒక్కటి గ్రహించి ముందుకు సాగితే తిరుగు ఉండదు.

# తెలుగు తనానికి నిర్వచనం తుమ్మల సీతారామ మూర్తి

అచ్చ తెలుగు మాటలతో అందమైన పద్యాలు అల్లగలిగిన ఆధునిక కవుల్లో ఆయనను మించిన వారు లేరంటె అతిశయోక్తి కాదు. కవిగా, పండితుడిగా, తనకు తానే తీర్చిదిద్దుకొన్న ప్రతిభాశాలి ఆయన. భాషాపరంగా ఆయన సంప్రదాయ బద్ధుడైనా భావనా పరంగా ఆధునికులు. అచ్చమైన గాంధేయవాది. తెలుగుదనం మూర్తీభవించిన, తెలుగు భాషానురక్తి కలిగిన జాతీయోద్యమ కవి. ఆయనే అభినవ తిక్కన బిరుదాంకితుడు తుమ్మల సీతారామ మూర్తి. సౌమ్యశీలి, నిరాడంబరుడు, గాంధేయ వాది, తెలుగు రైతుబిడ్డ, ఆధునిక పద్య కవుల్లో అన్నింటా ముందుండి తెలుగు భాషానురక్తి కలిగిన మహా కవి. తుమ్మల సీతారామమూర్తి 1901 డిసెంబర్ 25 న గుంటూరు జిల్లా చెరుకుపల్లి మండలంలోని కావూరు గ్రామంలో జన్మించారు. ఆయన తల్లిదండ్రులు చెంచమాంబ, నారయ్య. తాడేపల్లి వెంకటప్పయ్య శాస్త్రి, దువ్వూరి వెంకటరమణ శాస్త్రి వంటి ప్రముఖుల వద్ద విద్యనభ్యసించారు. “మహాత్ముని ఆస్థానకవి” అని కట్టమంచి రామలింగారెడ్డితో పలికించుకున్న తుమ్మల, ఆత్మకథ, మహాత్మ కథ వంటి ఆదర్శ ప్రౌఢ కావ్యాలు, ఆత్మార్పణము, రాష్ట్ర గానము, ఉదయ గానము, పఱిగ పంట, పైర పంట, శబల, సమదర్శి, నా కథలు వంటి సామాజిక కవిత్వాన్ని అందించారు. 1930లో ఆయన ఆంధ్ర విశ్వ విద్యాలయము నుండి ప్రథమ శ్రేణిలో ఉభయ భాషా ప్రవీణ పట్టాను అందుకున్నారు. చదువు పూర్తయ్యాక, తన స్వగ్రామం కావూరు లోని తిలక్ జాతీయ పాఠశాలలో 1924 నుండి 1929 వరకు ఉపాధ్యాయుడిగా పని చేసారు. 1930 నుండి 1957 వరకు గుంటూరు జిల్లా బోర్డులోని దుగ్గిరాల, బాపట్ల, నిడుబ్రోలు, అప్పికట్ల ఉన్నత పాఠశాలల్లో ఉపాధ్యాయుడిగా పనిచేసారు. 1920 – 1930 మధ్య కాలంలో కాంగ్రెసులో చేరి స్వాతంత్ర్యోద్యమంలో పాల్గొన్నారు. 1922లో జైలుశిక్ష అనుభవించారు. 1928లో తుమ్మల ‘ఆత్మార్పణము’ అనే కావ్యాన్ని రచించారు. 1938 లో ‘సోదరా లెమ్ము, నీ హక్కులందు కొమ్ము’ అని ఆంధ్ర రాష్ట్ర సిద్ధి కోసం తన ‘రాష్ట్ర గానం’ ద్వారా తెలుగువారిని వెన్ను తట్టి లేపారు. తెలుగువారి పూర్వవైభవాన్ని ఎలుగెత్తి చాటి ప్రత్యేక రాష్ట్ర సాధనకు ప్రబోధించారు. 1840లో ధర్మజ్యోతి అనే ఒక గాథను,1943లో ‘పఱిగి పంట’, 1950లో గాంధీజీ ఆత్మకథకు పద్య అనువాదమైన ‘ఆత్మకథ’ను రచించారు. 1953లో ‘ఉదయగానం’ గావించారు. 1955లో ‘శబిల’ అనే ఖండ కావ్యాల సంపుటిని వెలువ రించారు. తెలుగు సాహిత్య సరస్వతికి శిరోభూషణమైన ‘సంక్రాంతి తలపులు’ ఈ సంపుటి లోనివే. 1957లో ‘గీతాధర్మము’ పేరుతో భగవద్గీతకు అనువాదం చేశారు. భర్తృహరి నీతి శతకాన్ని ‘తెలుగు నీతి’ పేరుతో తెనిగించారు. ‘సర్వోదయ’ సిద్ధాంతాన్ని విశదీకరిస్తూ 1960లో ‘సర్వోదయ గానం’ చేశారు. 1963లో తన అభిరుచులు, ఆదర్శాలు, అనుభవాలు వెల్లడి చేస్తూ ‘నేను’ అనే కావ్యాన్ని,1964లో ‘పైరపంట’, 1967లో ఆదర్శ ప్రాయులైన కొందరు త్యాగ ధనుల గుణగణాలను విశదీకరిస్తూ ‘సమదర్శి’ రచించారు. తుమ్మల కవిత్వంలో గ్రామీణ జీవిత, ఆంధ్రత్వ, భారతీయత్వ, విశ్వమానవత్వ లక్షణాలుంటాయి. ఆయనది ప్రధానంగా ధర్మ ప్రబోధనాత్మక కవిత్వం. తాను తెలుగు వాడననే అభిమానం ఆయనలో ఎక్కువ. తెలుగు జాతి, తెలుగు భాష, తెలుగు చరిత్ర, తెలుగు సంస్కృతి అంటే పులకించి పోయేవారాయన. కాల్పనిక వాదం, మానవీయత, దేశభక్తి అనే మూడు ప్రధాన అంశాలతో సీతారామ మూర్తి గారు తన రచనలను కొనసాగించారు. అనేక నాటకాలు, హరికథలు కూడా రచించారు. తెలుగు భాషా సాహిత్యాలకు ఆయన చేసిన సేవలను కీర్తిస్తూ, ఘన సన్మానం చేసి ‘అభినవ తిక్కన’ అనే బిరుదును ఇస్తే, వినయ పూర్వకంగా, తాను తిక్కన అంత ఘనుణ్ణి కాదని, ‘తెలుగు భాషకు సేవకుడను’ అనే అర్థం వచ్చేలా ‘తెనుగు లెంక’ అని పేరు పెట్టుకున్న మహాకవి తుమ్మల సీతారామమూర్తి చౌదరి. రైతు జీవితానికి కావ్య గౌరవం కల్పించి, తెలుగు నుడికారానికి ప్రాణంపోసి, తెనుగు దనానికి నిర్వచనంగా నిలిచిన తుమ్మలను కొంగర జగ్గయ్య ‘కళా తపస్వి’గా సంభావించారు. ఒకనాడు వెండి తెర నాయకుడైన చిత్తూరు నాగయ్యకు తుమ్మల అభిమాన కవి. 1949 నిడుబ్రోలులో – గజారోహణము, గండ పెండేరము, కనకాభిషేకము, సువర్ణ కంకణముబీ 1960లో అఖిల భారత తెలుగు రచయితల మహాసభ సత్కారముబీ 1967లో ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ విశిష్ట సభ్యత్వ ప్రదానముబీ 1969లో కేంద్ర సాహిత్య అకాడమీ బహు మానముబీ 1969లో ఆంధ్ర విశ్వ విద్యాలయము “కళాప్రపూర్ణ” బిరుదుతో సత్కారముబీ 1984 మద్రాసులో శ్రీ ఎల్. వి. రామయ్య చారిటీస్ జాతీయకవి అవార్డుబీ 1985 లో నాగార్జున విశ్వ విద్యాలయం నాగార్జున విశ్వ విద్యాలయము “డాక్టర్ ఆఫ్ లెటర్స్” (డి.లిట్) బిరుదుతో సత్కారము పొందారు. నాటి యువ కవులను ఉద్దేశించి...వచనము గేయము ఆధారముగా చేసుకొని యువ కవులు వ్యవహారిక భాషలో కవిత్వము వ్రాయుచున్నారు. వీరిలో శ్రీశ్రీ వంటి సిద్ధహస్తులు కొందరున్నారు. భాషా మార్గము ఏదైనను రచయిత లోతుగా సాహిత్య కృషి చేసినపుడే పది కాలాల పాటు అది చరిత్రలో నిలుచును. మా తరం వారు చదివినంత గట్టిగా నేటి యువతరం కావ్య పఠనం చేయడం లేదు. పత్రికల నిండా ఏదో రాస్తున్నారు.’ అని తుమ్మల వ్యక్త పరిచిన అభిప్రాయం నేటికీ అక్షరాలా వాస్తవమని అనిపించక మానదు. 1990 మార్చి 21 న గుంటూరు జిల్లా బాపట్ల మండలంలోని అప్పికట్ల గ్రామాలో తుమ్మల సీతారామమూర్తి మరణించారు. ఇరవై నాలుగు వేల పద్యాలు వ్రాసినా, ఆయన సాహిత్యం నిరాదరణకు గురవడం శోచనీయం. విద్యార్థులకు పాఠ్యాంశంగా ఆయన రచనలు ఉండక పోవడం తెలుగు సాహిత్యాభిమానులకు బాధాకరం.

రామ కిష్టయ్య సంగన భట్ల, 9440595494

# రెండు తెలుగు రాష్ట్రాల్లో ఒకే దఫా ఎన్నికలు

## సెటిలర్లంతా సొంతూళ్లలో ఓట్లేస్తారా – లెక్కలు వేసుకుంటున్న టిడిపి, వైసిపిలు




హైదరాబాద్/ విజయవాడ : తెలంగాణలో ఉన్న ఓటర్లు ఆంధ్రాకు వెళ్లి ఓటేయకుండా చూడాలన్న బెంగ లేకుండా పోయింది. రెండు తెలుగు రాష్ట్రాల్లో ఒకేదఫా ఎన్నికలు జరగనుండడంతో ఇటువారు అటు..అటువారు ఇటు వచ్చి ఓటేసే చాన్స్ లేకుండా పోయింది. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో ఒకే రోజు పోలింగ్ నిర్వహించేలా ఎన్నికల కమిషన్ ప్రకటించింది. దీంతో ఈ రెండు రాష్ట్రాల్లో ఒకే విడత పోలింగ్ జరిగితే లాభం ఎవరికి, నష్టం ఎవరికి అన్న చర్చ రాజకీయ వర్గాలలో జోరుగా జరుగు తోంది. ఈ రెండు రాష్ట్రాలకు నాలుగవ విడతలో మే 13న పోలింగ్ జరుగుతుంది. ఏపీలో పార్లమెంటుతో పాటు అసెంబ్లీకి కూడా ఎన్నికలు జరుగుతున్నాయి. ఈ ఎన్నికల్లో తెలంగాణ, ఏపీలకు ఒకేసారి పోలింగ్ జరుగుతుండడంతో ఆంధ్రా సెటిలర్లు తమకు రాజకీయ ప్రయోజనాలు ఎక్కడ ఎక్కువగా ఉంటే అక్కడకే వెళతారా? ముఖ్యంగా ఏపీలో అసెంబ్లీ ఎన్నికలు కూడా జరుగుతుండడంతో ఆంధ్రాకు చెందిన కమ్మ, కాపు సెటిలర్లు ఎక్కువగా టీడీపీ– జనసేన–బీజేపీ కూటమి గెలుపు కోసం అక్కడకు వెళ్లి ఓట్లు వేస్తారని, వారికి చంద్రబాబు సీఎం కావడం మొదటి ప్రాధాన్యతగా ఉంటుందని చెబుతున్నారు. రాయలసీమ ప్రాంతానికి చెందిన రెడ్లు జగన్ కోసం అక్కడకు వెళ్ల ఓట్లు వేస్తారన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. దీంతో ఈ రెండురాష్ట్రాల్లో ఒకే విడత పోలింగ్పై చర్చ జరుగుతోంది. గతంలో తెలంగాణ, ఏపీలకు రెండు విడతలుగా పోలింగ్ జరిగేది. తెలంగాణ మొత్తం ఒక విడతలో, ఏపీ మొత్తం మరో విడతలో పోలింగ్ జరిగేది. దీంతో ఏపీ నుంచి హైదరాబాద్ చుట్టు పక్కల సెటిల్ అయిన వాళ్లు తెలంగాణ, ఏపీ రెండు చోట్ల ఓటు వేసేవారన్న ఆరోపణలు ఉన్నాయి. వాస్తవంగా ఓటర్ ఐడీ కార్డుకు ఆధార్ అనుసంధానం చేస్తే డూప్లికేషన్ లేకుండా పోయేది.. కానీ ఆధార్ అనుసంధానం లేక పోవడంతో రెండు, మూడు చోట్ల ఓటరుగా నమోదు చేసుకున్న వాళ్లను ఎన్నికల కమిషన్ గుర్తించలేక పోతున్నది. దీంతో అనేక మంది తాము పని చేసే చోట, తమ సొంత గ్రామం వద్ద ఇలా రెండు చోట్ల ఓటర్గా నమోదు చేసుకుంటున్నారు. ఇలా ఓ టరుగా నమోదు చేసుకున్న చాలా మంది సెటిలర్లు రెండు విడతలుగా పోలింగ్ జరగడంతో రెండు చోట్ల ఓట్లు వేసేవారన్న సందేహాలు ఉన్నాయి. ఏపీలోని వివిధ ప్రాంతాల నుంచి హైదరాబాద్కు వచ్చి నగరంతోపాటు శివారు నియోజక వర్గాలలో భారీ సంఖ్యలో సెటిల్ అయ్యారు. ఇలా జీహెచ్ ఎంసీ పరిధిలోని 25 అసెంబ్లీ నియోజక వర్గాలలో 13 అసెంబ్లీ నియోజకవర్గాలలో వీరి పట్టు ఎక్కువగా ఉందని తెలుస్తోంది. ఆంధ్రా ప్రాంతం నుంచి వచ్చి సెటిల్ అయిన వాళ్లు చేవెళ్ల, సికింద్రాబాద్, మల్కాజిగిరి పార్లమెంటు నియోజకవర్గాలలో ప్రభావితం చూపే అవకాశం ఉందని రాజకీయవర్గాలు తరచూ ఆందోళన వ్యక్తం చేస్తుంటాయి. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో గ్రేటర్ హైదాబాద్ పరిధిలో కాంగ్రెస్ పార్టీ ఓడిపోవడానికి ప్రధాన కారణంగా సెటిలర్లు ఓటు వేయక పోవడమేనన్న చర్చ రాజకీయ వర్గాల్లో జరుగుతోంది. హైదరాబాద్లో సెటిల్ అయిన వాళ్లలో తెలంగాణ గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చిన వాళ్లు ఓటు వేయడానికి సొంత ఊర్లకు వెళ్లారని, ఆంధ్రా సెటిలర్లు ఇక్కడే ఓటు వేశారని, అందుకే సెటిలర్లు ఎక్కువగా బీఆరెస్కు ఓట్లు వేయడంతో కాంగ్రెస్ ఓడిందన్న అభిప్రాయం ఆ పార్టీ వర్గాలలో వ్యక్తమవుతోంది. ఇటీవల ఏపీలో ఓటర్ల జాబితా అంశం వివాదాస్పదం అయింది. డబుల్ ఓటర్లు ఉన్నారని వైసీపీ, ఫేక్ ఓటర్లు ఉన్నారని టీడీపీ ఆందోళనలు చేశాయి. ఈ అంశంపై న్యాయస్థానాల వరకూ వెళ్లి పోరాడారు. గతంలో తిరుపతి, బద్వేలు, ఆత్మకూరు ఉపఎన్నికల సందర్భంగా పెద్ద ఎత్తున ఫేక్ ఓటర్లను తీసుకు వచ్చి ఓట్లు వేయించుకున్నారని ఆరోపించారు. ఫేక్ ఓటర్ల అంశంపై ఓ ఐఏఎస్ పైనా వేటు పడింది. పలువురు అధికారులపైనా వేటు పడింది. ఈ వివాదం ఇంకా కొనసాగుతోంది. అదే సమయంలో వైసీపీ హైదరాబాద్ లో ఉన్న డబుల్ ఓటర్ల గురించి ఫిర్యాదు చేశారు. అయితే దొంగ ఓటర్ల బస్సులు ఎక్కువగా వచ్చింది తమిళనాడు వైపు నుంచేనని గుర్తించారు. ఇప్పుడు కూడా తమిళనాడు..ఏపీలో ఒకేసారి ఎన్నికలు జరగడం లేదు. అందువల్ల తమిళనాడు నుంచి ఓట్లేయడానికి దొంగ ఓటర్లు వచ్చే వీలుంది. దీనిని ఇసి ఎలా అరికడుతుందో చూడాలి.

# ప్రపంచ తోలు బొమ్మలాట దినోత్సవం

సినిమాలు, టి.వి.లు లేని రోజుల్లో వృత్తి కళాకారుల ప్రదర్శనలకు ప్రజలు బ్రహ్మరథం పట్టేవారు. అలిసి పోయిన పల్లె ప్రజలకు జానపదుల ప్రదర్శనలు సేదతీర్చేవి. గ్రామాల్లో జానపద కళాకారులు వివిధ రకాలైన ప్రదర్శనలు ఇచ్చేవారు. ముందు తరాలవి శ్రమైక జీవన విధానం. కష్టజీవులే ఎక్కువ మంది. రోజంతా కాయకష్టం చేసి ఇళ్లకు చేరిన వారి అలసట తీర్చి వారికి సాంత్వన చేకూర్చే కళా రూపాలే జనపదాలు. అలాంటి వాటిలో తోలు బొమ్మలాట ప్రధాన మైనది. తోలు బొమ్మలాట ఒక జానపద కళారూపం. తాను స్వయంగా అనుకరించలేని జానపదుడు కావ్యాల్లోనూ, పురాణాల్లోను వర్ణింపబడిన పాత్రల ఆహార్య విశేషాలను స్వయంగా సృష్టించు కున్నాడు. తన భాషతో ఆ మూగ చిత్రాలకు ప్రాణం పోశాడు. రకరకాల విన్యాసాలను వాటి చేత చేయించాడు. తాను స్వయంగా వెనుకనుండి ఈ పాత్రలను కదిలించాడు. కదులుతున్న ఆ జీవంలేని బొమ్మలతో జీవ నిబద్ధమైన ఒక దృశ్యాన్ని ప్రదర్శించడం లోనే జానపదుడి కళాత్మకత దాగి ఉంది. సుసంపన్న మైన హిందూ ఇతిహాసాలను తెర మీదకి తెచ్చిన ఒక గొప్ప ప్రక్రియ తోలు బొమ్మలాట. ఒక సామూహిక సంగీత, నాట్య ప్రదర్శన కళారూపమైన తోలు బొమ్మలాట, జానపదుని మొదటి రంగస్థల ప్రదర్శన కళారూపాన్ని గుర్తించ వచ్చు. పూర్వం రాజాస్థానాల లోని పండితులు తమ ప్రభువులను సంతోష పెట్టడానికి బొమ్మలను తయారు చేసి మానవులుగా నటింపచేస్తే సృజనాత్మకంగా ఉంటుందని భావించి తోలు బొమ్మలను తయారుచేసి, తెల్లటి పంచెను తెరగా అమర్చి, దానిపైన దీపం కాంతిలో బొమ్మల నీడలను పడేటట్లు చేసి బొమ్మలాటను ప్రదర్శించేవారు. ఈ విధంగా తోలు బొమ్మలాట పుట్టిందని, ఈ ఆట పండితుల చేత మెరుగులు దిద్దుకున్నదని, చెప్పడానికి అమర కోశం లోని శ్లోకాలను నిదర్శనంగా పేర్కొనవచ్చు. మహా భారతంలో తోలు బొమ్మలాట ప్రస్తావన ఉంది. భగవద్గీతలో సత్త్వ, తమో, రజో గుణాలు మూడు దారాలని, అవి పరమాత్ముని చేత మానవ జీవన గమనంలో లాగబడు తుంటాయని చెప్పబడింది. మానవుడు బొమ్మ అయితే అతనికున్న సూత్రాలు ఈ మూడు గుణాలు. ఆడించేవాడు జగన్నాటక సూత్రధారి అన్న అర్థంలో ఉన్న ఈ భాగం తోలు బొమ్మలాటలకు సంబంధించిన ప్రస్తావన. భారతీయ జానపద ప్రదర్శన కళల్లో అతి ప్రాచీనమైన దృశ్య రూపకానికి చెందినది తోలు బొమ్మలాట. క్రీ.పూ 3 వ శతాబ్దం నాటికే తెలుగు దేశంలో తోలు బొమ్మలాట ప్రచారంలో ఉన్నట్లు తెలుస్తోంది. చరిత్రకారుల ప్రకారం తోలు బొమ్మలు క్రీ.పూ 2500 సం.నకు పూర్వం, పురాతన నాగరికత అయిన హరప్పా, మొహంజోదారో కొన్ని వేల కిలోమీటర్ల వరకూ వ్యాపించినట్లు చెపుతారు. క్రీ.పూ 3 వ శతాబ్ధానికి చెందిన అశోకుని శిలా శాసనాల్లో జంబూ ద్వీపానికి బొమ్మలాట ప్రదర్శన రంగంగా ఆపాదించారు. పతంజలి మహాభాష్యంలో తన కాలపు వినోద సాధనాలను వివరిస్తూ మూడు ప్రధానమైన వాహికలను వివరిస్తూ వాటిలో బొమ్మలాట ఒక ప్రధనమైన వాహిక అని వివరించారు. తేరి గాథ అను బౌద్ధ గ్రంథంలో బొమ్మలాటకు సంబంధించిన ప్రస్తావన ఉంది. వాత్సాయనుని కామసూత్రాల్లో బొమ్మలలోని రకాలు, బొమ్మలాటల్లోని తేడాలు చర్చింప బడినాయి. కన్యలను ఆకర్షించడానికి బొమ్మలాటల ప్రదర్శన అవసరమని వాత్సాయనుని వివరణ. నాటకానికి, తరువాత పరోక్షంగా తోలుబొమ్మలాట సినిమాకు మూలమైంది. కదలికలోని ఆనందం కనుక్కున్న మనిషి ఆలోచనలో నుండి పుట్టిందే బొమ్మలాట. స్థిరత్వం నుండి చలనం వైపుకు పయనించడంలో భాగంగా ప్రాచీన మానవుడు బొమ్మలాటను సృష్టించు కున్నాడు. కథ చెప్పడం మొదలైన తరువాత ఆ కథలోని పాత్రలు తెరమీద కనిపిస్తే, నటిస్తే చూడాలన్న జనపదుడి తపనలో నుండి బొమ్మలాట పుట్టింది. బొమ్మలతో ఆడుకోవడం అతి ప్రాచీన కళ. కొయ్యబొమ్మ లాటలు, కట్టెబొమ్మ లాటలు, తొడుగు బొమ్మలాటలు, తళ్ళబొమ్మ లాటలు, బుట్టబొమ్మ లాటలు, తోలుబొమ్మ లాటలు అని బొమ్మలాటలు అనేకము ఉన్నాయి. రంగస్థలంపై పొడవాటి గుంజలపై తెల్లటి వస్త్రాన్ని లేదా పంచెను ముందు భాగంలో గట్టిగా లాగి కడతారు. తెర భూమి నుండి నిలువుగా ఉండకుండా కొంచెం ఏటవాలుగా కడతారు. ఈ విధంగా కట్టడం వల్ల బొమ్మలను ఆడించే టప్పుడు బొమ్మలకు కాళ్ళు అడ్డు తగలకుండా ఉంటుంది. తోలు బొమ్మల ప్రతిబింబాలు సరిగ్గా తెరపై పడడానికి తెరలోపలి నుండి పూర్వం కాగడాలు ఉపయోగించేవారు. విద్యుత్ సౌకర్యం అభివృద్ధి చెందిన తర్వాత ఎక్కువ కాంతిని ఇచ్చే విద్యుత్ బల్బులను వాడుతున్నారు. ప్రదర్శన సంబంధమైన కదలికలకు అనుగుణంగా ప్రధాన గాయకుడు పాడుతూ వుంటే, మిగిలిన వారు వంతలుగా పాడుతారు. వంతల్లో స్త్రీలు ప్రధానంగా ఉంటారు. రాగం తీయడం, ముక్తాయింపు, సంభాషణ ధోరణిలో స్త్రీగొంతు ముఖ్యపాత్ర వహిస్తుంది. స్త్రీ పాత్రలకు స్త్రీలే పాడతారు. తోలు బొమ్మలాటలో సామాజిక స్థితిగతులకు దర్పణంగా నిలిపి, పాత్రల ద్వారా సమాజంలో ఉండే దురాచారాలను, మూఢ నమ్మకాలను ఎండగడతారు. ఇందులో సామెతలు, లోకోక్తులు, పొడుపు కథలు, నీతికథలు మొదలైనవి చోటు చేసుకుంటాయి. అదేవిధంగా అభినయాలకు స్వభావానుగుణంగా తేల్చడానికి వాద్యానికి సంబంధించి హార్మోనియం, తాళాలు, తొక్కుడుబిళ్ల, మద్దెల, డప్పు, గజ్జెలు వంటివి ప్రధాన భూమికను నిర్వహిస్తాయి. తోలు బొమ్మల ప్రదర్శనలో రామాయణం, భారతం లకు సంబంధించిన కథా వస్తువులు ఉంటాయి. లంకా దహనం, సతీసులోచన, యయాతి, అంగద రాయబారం, మైరావణ వధ, విరాటపర్వం, పద్యవ్యూహం, ఉత్తర గోగ్రహణం వంటి కథలతో తోలు బొమ్మలను ప్రదర్శిస్తారు. తోలు బొమ్మలు ఆంధ్ర రాష్ట్రంలో ప్రాచీన ఓడరేవులైన కళింగపట్నం, భీమునిపట్నం, కోరంగి, మచిలీపట్నం, వాడరేవు, కొత్తపట్నాల నుంచి విదేశాలకు భారతీయులతో పాటు వెళ్ళాయి. పర్షియా, టర్కీ ల మీదుగా గ్రీసు దేశంలో ప్రవేశించిన తోలుబొమ్మలు, గ్రీసులో నూతన రూపం సంతరించుకుని ఉత్తరాఫ్రికా లోని ముస్లిం దేశాలకు, 17వ శతాబ్దంలో ఇటలీకి, అక్కడినుండి ఫ్రాన్స్ లోని వెర్సయిల్స్, పారిస్, పేలేరాయల్ నగరాలకు వ్యాపించాయి. తోలు బొమ్మలు కాలానుగుణంగా ఆయాదేశాల్లో భిన్నరూపాలు ధరించినప్పటికీ, భారతదేశం వీటికి మాతృక అని చెపుతారు. తోలుబొమ్మల ఆటలు క్రమేపీ కనుమరుగు కాక తప్పని స్థితి నెలకొంది. తోలు బొమ్మల కళారూపం అంతరించి పోవడానికి గల కారణం నాటకాల ప్రభావం ఉధృతంగా ఉండడం, పద్యనాటకాల ప్రాధాన్యత పెరగడం, నాటకాలలో శాస్త్రీయతకు, సాంకేతిక పరిజ్ఞానానికి ఉన్నతస్థానం లభించడం, సినిమాలు ప్రజలను సమ్మోహితులను చేయడం, తెరపై ప్రేక్షకులకు కావలసినవి అందించడం, అదేవిధంగా ఇంట్లోనే జనరంజకం అన్న నేపథ్యంలో విస్తృతంగా ఛానల్స్ వచ్చి ప్రపంచ తీరు తెన్నులను మార్చడం వంటి ఎన్నో కారణాలు తోలుబొమ్మలు లాంటి కళారూపాల మనుగడకు సవాలుగా నిలిచాయి. ఇలాంటి విషమ పరిస్థితుల్లో, మన ప్రాచీన కళా రూపాల ఆనవాళ్ళు అని చెప్పడానికి వాటిని బ్రతికించు కోవలసిన అవసరం ఎంతైనా అవసరం.


రామ కిష్టయ్య సంగన భట్ల, 9440595494

# ఈశ్వరార్పణమే సంకల్పం!



ఎవరికైనా సహాయం చేసే అవకాశం కలగడం ఒక అదృష్టంగా భావించాలి. అలాంటి అదృష్టం మనకు కలగజేసినవాళ్ళకు కృతజ్ఞతలు చెప్పాలి. అప్పుడు మనలో ఏదైనా ఇసుమంత అహంకారం ఉంటే అది కూడా ప్రక్షాళన అయిపోయి స్వచ్ఛమైన హృదయంతో నిలవగలుగుతాం. ఎవరైనా మనంచేసే సహాయాన్ని పొగడటానికి ప్రయత్నిస్తే 'ఈశ్వరార్పణం' అనే ఒక్కమాటతో సరిపుచ్చవచ్చు. అన్నదానం అనే పుణ్యకార్యాన్ని ఒక ధనికుడు, ఒక పేదవాడు కూడా చేయవచ్చు. ధనికుడు పెట్టినంత రుచికరమైన అన్నాన్ని పేదవాడు పెట్టలేకపోవచ్చు. దాన ఫలితం అన్నం రుచిని బట్టి ఉండదు. ఇంకొకడు తాను తినడానికి చాలినంత లేకపోయినా, ఉన్నదాంట్లోనుంచే ఇంకొకడి ఆకలి తీరుస్తాడు. అతడు దేవుడికి అత్యంత ప్రేమపాత్రుడు. హనుమంతుడు తన గొప్పతనం చూపడం కోసం సముద్ర లంఘనం చేయలేదు. రామదండు కోరిక మేరకు సీతాన్వేషణలో భాగంగా, అంతటి సాహసం చేశాడు. 'నువ్వు చేయగలవు... నువ్వు మాత్రమే ఈ ఘనకార్యం సాధించగలవు' అని ఆ స్వామికి, ఆయన బలాన్ని కపివీరులు గుర్తు చేశారు. వినయశీలి తన గొప్పతనాన్ని తాను ఎప్పుడూ చెప్పుకోడు! కొద్దినైపుణ్యం ఉన్నంతనే, మరికొంచెం కండబలం ఉన్నంతనే, ఏదో ఒకమార్గంలో సొమ్ము సంపాదించగానే, విర్రవీగాలని గుణం పుట్టేవాళ్లు– హనుమాన్ దివ్యరూపాన్ని గుర్తుతెచ్చుకుంటే... తమవి కుప్పిగంతులు మాత్రమేనని తెలుసుకోగలుగుతారు!

# అటవీ సంరక్షణ సామాజిక బాధ్యత




ప్రపంచ అటవీ దినోత్సవం ప్రతి సంవత్సరం మార్చి 21 న నిర్వహించ బడుతుంది. 2012లో ఐక్యరాజ్య సమితి సర్వసభ్య సమావేశం ప్రకటించినప్పటి నుండి, ప్రపంచ దేశాలు అన్ని రకాల చెట్లు అడవుల ప్రాముఖ్యతపై అవగాహన పెంచడం లక్ష్యంగా పెట్టుకున్నాయి. 2012, నవంబరు 28న యునెస్కో వారిచే తీర్మానించబడిన ప్రపంచ అటవీ దినోత్సవం, 2013 మార్చి 21న తొలిసారిగా నిర్వహించ బడింది. మానవుల ఆర్థిక, సామాజిక, సాంస్కృతిక మరియు పర్యావరణ అభివృద్ధికి అడవులు ఎంతో అవసరమని తెల్పడం ప్రపంచ అటవీ దినోత్సవ ముఖ్య ఉద్దేశ్యం. ప్రస్తుత, ముందు తరాల వారికి అడవుల ప్రాముఖ్యత, ప్రయోజనాలను తెలియ జేయడం కోసం ఈ దినోత్సవం రోజున వివిధ కార్యక్రమాలను నిర్వహిస్తారు. మానవాళి మనుగడకు అడవులు సోపానాలు. మన జీవావరణ సంపదలు. ఇవి అనేక జీవరాసులకు ఆవాసాలు. పర్యావరణ సమతుల్యానికి పట్టు కొమ్మలు. నదీనదాలకు వర్షాధారాలు. అడవులు మూలికా ఔషధాలకు నిలయాలు. జీవకోటికి ప్రాణ వాయువును అందించడం లోనూ, భూమి కోతను నివారించి భూసారాన్ని పరిరక్షించడం లోనూ ఇవి కీలకపాత్ర పోషిస్తాయి. అందుకే వృక్షో రక్షిత రక్షితః అన్నారు. వృక్షాలను మనం రక్షిస్తే, అవి మనల్ని రక్షిస్తాయి. అడవులలో పలు రకాలు ఉన్నాయి... రిజర్వు అడవులు: ఇవి ప్రభుత్వం పరిరక్షణలో వుంటాయి. మానవుల, పశువుల సంచారానికి మరియు కలప కొరకు చెట్లును నరకడం ఈ అడవులలో నిషేధం. భారత దేశంలో ఈ అడవులు 40.1 మిలియన్ హెక్టార్లు అనగా 53% వరకు విస్తరించి వున్నాయి. రక్షిత అడవులు: ఇవి ప్రభుత్వం పరిరక్షణలో వున్నప్పటికీ మానవులు, పశువులు సంచారానికి అనుమతి వుంది. అయితే ఈ అడవులకు ఎటువంటి నష్టాన్ని కలుగ చేయకూడదు. భారత దేశంలో ఈ అడవులు 21.5 మిలియన్ హెక్టార్లు అనగా 29% వరకు విస్తరించి వున్నాయి. కేటాయించని అడవులు: ఇవి చెట్లు నరకడానికి, మరియు పశువుల సంచారానికి ఎటువంటి నియమ నిర్బంధాలు లేవు. భారత దేశంలో ఈ అడవులు 13.1 మిలియన్ హెక్టార్లు అనగా 18% మేరకు విస్తరించి వున్నాయి. అడవులు ప్రపంచంలో 4.057 మిలియన్ హెక్టార్ల భూభాగంలో విస్తరించి వున్నాయి. ప్రపంచ అటవీ విస్తీర్ణతలో భారత దేశంలో అటవీ విస్తీర్ణత 1.85% వుంది. అంటే 2% కూడా లేదు. తలసరి అటవీ విస్తీర్ణత 0.05 హెక్టార్లు మాత్రమే వుంది. 2003 ఇండియన్ సెట్ ఫారెస్టు రిపోర్టు ప్రకారం 69.79 మిలియన్ హెక్టార్ల అడవులు భారత దేశ భూభాగంలో విస్తరించి వున్నాయి. ఇది దేశ భౌగోళిక విస్తరణలో 21.23%గా వుంది. ఈ నివేదిక 2013 ప్రకారం అవిభక్త ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో 34.572 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో అడవులు విస్తరించి ఉన్నాయి. రాష్ట్ర భూభాగంలో 22.64% కలిగి వున్నాయి. దేశ అటవీ విస్తీర్ణత ప్రకారం ఆంధ్ర రాష్ట్రం 9వ స్థానాన్ని కలిగి వుంది. ఇక తెలంగాణ రాష్ట్రంలో 29.242 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో అడవులు విస్తరించి ఉండేవి. రాష్ట్ర భూభాగంలో 25.46% మేరకు విస్తరించి ఉండేవి. కానీ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత ఖమ్మం జిల్లాలోని 327 ముంపు గ్రామాలను ఆంధ్రప్రదేశ్లో కలపడం వల్ల రాష్ట్ర అడవుల విస్తీర్ణం 26,903.70 చ.కి.మీ.కు తగ్గింది. ఇది రాష్ట్ర వైశాల్యంలో 23.99 శాతం. దేశ అటవీ విస్తీర్ణతలో 4.22% వరకు విస్తరించి, తెలంగాణ 12వ స్థానాన్ని కలిగి వుంది. ఈ సర్వే ప్రకారం భారత దేశంలో అడవులు ఎక్కువగా వున్న రాష్ట్రలలో మధ్య ప్రదేశ్ మొదటి స్థానాన్ని రెండవ స్థానాన్ని అరుణాచల ప్రదేశ్ మూడవ స్థానాన్ని ఛత్తీస్ గడ్ రాష్ట్రాలు వరుస స్థానాల్లో వున్నాయి. అత్యధిక అడవులు కలిగిన కేంద్ర పాలిత ప్రాంతాల్లో మొదటి స్థానంలో నికోబార్ రెండవ స్థానంలో దాద్రా నగర్ హవేలి వున్నాయి. భారత దేశంలో అత్యధిక శాతం అడవులు కలిగిన రాష్ట్రాలు మిజోరం మొదటి స్థానంలో అరుణాచల ప్రదేశ్ రెండవ స్థానంలో వున్నాయి. దేశంలో అత్య అల్ప శాతం అడవులు కలిగిన రాష్ట్రలు వరుసగా హర్యానా మొదటి స్థానంలో పంజాబ్ రెండో స్థానంలో బీహార్ మూడో స్థానంలో వున్నాయి. అత్యఅల్ప శాతం అడవులు కలిగిన కేంద్ర పాలిత ప్రాంతాలు వరుసగా పుదుచ్చేరి మొదటి స్థానంలో ఢిల్లీ రెండవ స్థానంలో వున్నాయి. ప్రపంచ వ్యాప్తంగా ఏటా లక్షా డబ్బై వేల ఎకరాల అడవులు అంతరిస్తున్నట్లు శాస్త్రవేత్తలు పేర్కొంటున్నారు. చెట్లును నరికివేసి వాటి నుంచి వచ్చే కలపను ఇంధనంగా వాడటం, పశువుల పచ్చిక బయళ్ళుగా మార్చడం, వంట చెరకు, గృహ నిర్మాణాలు, గృహోపకరణాలకు ఉపయోగించడం, పెరుగుతున్న ప్రపంచ జనాభా అవసరాలను తీర్చడానికి జనావాసాలుగా మార్చడం వంటి చర్యలను అటవీ నిర్మూలనకు కారణాలు. అలాగే అడవుల్లో సంభవిస్తున్న అగ్ని ప్రమాదాలతో విలువైన జాతుల అటవీ సంపదకు నష్టం వాటిల్లుతోంది. భారీ వృక్షాలు, అడవి జంతువులతో పాటు ఆయుర్వేద గుణాలున్న విలువైన మూలికా వృక్షాలు, మొక్కలకు చేటు కలుగుతోంది. సమస్త జీవకోటికి ప్రత్యక్షంగా, పరోక్షంగా అడవులే ఆధారం. అయితే, ప్రస్తుతం అంతరించి పోతున్న అడవులు జీవ వైవిధ్యానికి గొడ్డలి పెట్టుగా మారాయి. ఒకవైపు అక్రమార్కుల చేతిలో పడి అడవులు చిక్కిపోతుంటే, మరోవైపు మానవ తప్పిదాలు అటవీ సంపదకు చేటు చేస్తున్నాయి. వేసవిలో ఏటా అగ్ని ప్రమాదాలకు వృక్ష సంపద ఆహుతవుతోంది. పెరుగుతున్న జనాభా తమ అవ సరాలకు మించి అడవులను నరికివేస్తున్న వైనం. దీంతో ఉష్ణోగ్రతలు పెరిగి జల, వాయు కాలుష్యాలు అధికమై సమస్త జీవరాసుల మనుగడకు ముప్పు వాటిల్లే ప్రమాదముంది. అటవీ నిర్మూలన జరిగిన ప్రదేశాల్లో భూమి కోతకు గురవుతుంది. బంజరు భూమిగా రూపాంతరం చెందుతుంది. వైల్డ్ లైఫ్ యాక్ట్ ప్రకారం భూభాగంలో 33 శాతం అడవులు ఉండాలి. ప్రస్తుతం 24.12 శాతం మాత్రమే ఉన్నాయి. ఇది చాలా విచారించదగ్గ విషయం. అంతరించి పోతున్న వాటిని కాపాడు కోవలసిన బాధ్యత అందరిపైనా ఉంది. అడవుల రక్షణ బాధ్యత అందరిది.

రామ కిష్టయ్య సంగన భట్ల, 9440595494

# ఘనంగా ఈటల రాజేందర్ జన్మదిన వేడుకలు





**కుత్బుల్లాపూర్, మార్చి 20 (నినాదం న్యూస్):** బీజేపీ ఎంపీ అభ్యర్థి ఈటల రాజేందర్ జన్మదిన వేడుకల సందర్భంగా దుండిగల్ మున్సిపల్ కార్యాలయంలో కేక్ కట్ చేసి మిఠాయిలు పంచుకొని సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమంలో దుండిగల్ మున్సిపల్ బీజేపీ కౌన్సిలర్ పీసరి బాలమణి కృష్ణారెడ్డి, ఈ కార్యక్రమం లో ముఖ్య అతిథి బీజేపీ రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు డా ఎస్ మల్లారెడ్డి, జిల్లా ప్రధానకార్యదర్శి డి విగ్నేష్, మున్సిపల్ అధ్యక్షులు ఏ మల్లేష్ యాదవ్, జిల్లా కోశాధికారి పీసరి కృష్ణారెడ్డి, నాయకులు డి ప్రభాకర్ రెడ్డి, ఏ శ్రీనివాస్ యాదవ్, వెంకటేష్ నాయక్, యశ్వంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. అనంతరం కౌన్సిలర్ మాట్లాడుతూ తెలంగాణలో ఒక గొప్ప నాయకులు ఈటెల రాజేందర్ ప్రత్యేక తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర వహించిన అగ్రనాయకులు అన్నారు. అప్పటి ముఖ్యమంత్రులు రాజశేఖరరెడ్డి, కిరణ్ కుమార్ రెడ్డిలను ఎదిరించి ఒంటరిగా అసెంబ్లీలో పోరాడిన వ్యక్తి బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అని అభివర్ణించారు. ప్రతి నిత్యం వారి నివాసంలో ఒక దేవాలయం లాగా ఎంతో మందికి అన్నదానం చేస్తూ ఆకలి తీర్చే వ్యక్తి నేడు మల్కాజ్గిరి పార్లమెంట్ బీజేపీ అభ్యర్థిగా నరేంద్ర మోడీ ప్రధాన సైనికులుగా మన ముందుకు వస్తున్నారు. త్వరలో జరగనున్న పార్లమెంట్ ఎన్నికలలో మోడీకి మద్దతుగా దేశం పటిష్టత కోసం కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలనీ వివరించారు.

## ఘనంగా రేణుక ఎల్లమ్మ వార్షికోత్సవం



**మునిపల్లి మార్చ్ 20 (నినాదం న్యూస్ )**
సంగారెడ్డి జిల్లా మునిపల్లి మండలంలోని మన్నాన్పల్లి శివారులో గల రేణుక ఎల్లమ్మ మాత ఏడవ వార్షికోత్సవ ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. బుధవారంకాంగ్రెస్ సీనియర్ నాయకులు కాదులూరి లక్ష్మీ నరసింహ గౌడ్ ఆధ్వర్యంలో అమ్మవారిక ి ప్రత్యేక పూజలు నిర్వహించారు.మూడు రోజు ల పాటు వార్షికోత్సవ ఉత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు నరసింహ గౌడ్ తెలిపారు. బుధవారం నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమంలో నరసింహ గౌడ్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా ఈటల జన్మదిన వేడుకలు



**అల్వాల్, మార్చి 20(నినాదం న్యూస్)**
మల్కాజిగిరి నియోజకవర్గ పార్లమెంటరీ బిజెపి అభ్యర్థి ఈటెల రాజేందర్ జన్మదినం పురస్కరించుకుని అల్వాల్ సర్కిల్ డివిజన్ వారిగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అల్వాల్ డివిజన్లో లేబర్ అడ్డ మచ్చ బొల్లారంలో గోపాల్ నగర్ కౌకూర్ భూదేవి నగర్ ప్రాంతాలలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. సర్కిల్ బిజెపి నాయకులు పాల్గొన్నారు. అల్వాల్ సర్కిల్ లోని బిజెపి నాయకులు ఏకతాటిపై ఉండి ఈటల రాజేందర్ ను గెలిపించు కుందామని కార్యకర్తలు తెలియజేశారు. మచ్చ బొల్లారం గోపాల్ నగర్ లో సీనియర్ నాయకుడు దండుగుల వెంకటేష్, డివిజన్ అధ్యక్షుడు అజయ్ రెడ్డి, మాచర్ల శ్రీనివాస్, మల్లికార్జున యాదవ్, హరినాథ్ రావు, గణేష్, అనిల్ రాజు, మహిళ నాయకులు మోయి సుజాత, కరుణ, కార్యకర్తలు పాల్గొన్నారు.

## లక్ష్మీ గణపతికి ప్రత్యేక పూజలు



**అల్వాల్, మార్చి 20 (నినాదం న్యూస్)**
మరకత శ్రీ లక్ష్మీ గణపతి దేవస్థానం కానాజిగూడ లో ప్రపంచంలో అరుదైన అత్యంత విశిష్టమైన పచ్చ ఎమరాల్డ్ తో మలిచిన మరకత శ్రీ లక్ష్మీ గణపతి స్వామి వారికి బుధవారం ప్రత్యేక పూజలు వేకువ జామున సుప్రభాతం 32 ఔషధీకృత ద్రవ్యాలతో విశేషాలు పూజలు శ్రీలక్ష్మీ గణపతి మూల మంత్రం ఇత్యాది పూజలు నిర్వహించిన ఆలయ వ్యవస్థాపకులు కార్యనిర్వాకులు డాక్టర్ మోత్కూరు సత్యనారాయణ శాస్త్రి, ఆయన మాట్లాడుతూ మరకత శ్రీ లక్ష్మీ గణపతి అన్న ప్రసాదం ట్రస్ట్ ద్వారా ఎందరో అన్నర్తులకు 5 సంవత్సరముల నుండి అన్న ప్రసాదం వితరణ జరుగుతుందని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో భక్తులు పాల్గొన్నారు.

# రాజ్యాంగ పరిరక్షణకు కృషి చేయాలి

- తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెప్యాల ప్రకాష్



**భీమదేవరపల్లి మార్చి 20(నినాదం న్యూస్):** రాజ్యాంగ పరిరక్షణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ సంఘం ప్రధాన కార్యదర్శి చెప్యాల ప్రకాష్ అన్నారు. బుధవారం మండలంలోని కొప్పూరు గ్రామంలో గ్రామ స్థాయి అంబేద్కర్ సంఘం నూతన కమిటీని మండల అంబేద్కర్ సంఘం కన్వీనర్లు ఎల్తూరి ప్రేమ్ రాజ్, బొల్లంపల్లి రాజు ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కొప్పూరు అంబేద్కర్ సంఘం అధ్యక్షుడిగా కొమ్ముల రవీందర్, ఉపాధ్యక్షుడిగా మంద రాజు, ప్రధాన కార్యదర్శిగా గడిపి రమేష్ లు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అంబేద్కర్ సంఘాన్ని బలోపేతం చేయడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. అందులో భాగంగా మండలంలో గ్రామ స్థాయి కమిటీలను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి తూముల సదానందం, ప్రజా సంఘాల నాయకులు డ్యాగల సారయ్య, అంబేద్కర్ సంఘం మండల కన్వీనర్లు ఎల్తూరి ప్రేమ్ రాజ్, బొల్లంపల్లి రాజు, అంబేద్కర్ సంఘం నాయకులు బొల్లంపల్లి రమేష్, తాళ్లపల్లి అశోక్, సుంచు సతీష్, కొమ్ముల రవీందర్, ఎర్ర మొగిలి, కొమ్ముల కుమారస్వామి, తూముల రాజమౌళి, కొమ్మల రాజేందర్, అంబాల చక్రపాణి, గడిపి బిక్షపతి, రేణికుంట్ల ప్రసాద్, తాడూరి చిరంజీవి, సుంచు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఈటల రాజేందర్ జన్మదిన వేడుకలు



**కుత్బుల్లాపూర్, మార్చి 20 (నినాదం న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం సుభాష్ నగర్ 130 డివిజన్ సూరారం కాలనీ రామ్ లీలా మైదానంలో మల్కాజ్గిరి పార్లమెంట్ బిజెపి అభ్యర్థి ఈటెల రాజేందర్ జన్మదిన పార్టీ ముఖ్య నేతలు ఘనంగా నిర్వహించారు. సందర్భంగా డివిజన్ అధ్యక్షులు కంది శ్రీరాములు ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి మిఠాయిలు పంచుకొని జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం అక్కడే అన్నదాన కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి గిరిజన మోర్చా కుత్బుల్లాపూర్ అసెంబ్లీ కన్వీనర్ శ్రీ అంగిడి మల్లేష్, జిల్లా ఆఫీస్ సెక్రటరీ దారం సాయి, జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ మారి గణేష్, డివిజన్ ప్రధాన కార్యదర్శి బీమ్ రాజు, మహిళా నాయకురాలు వనమాల, కార్యదర్శి గంధం కుమారస్వామి, డివిజన్ ఎస్సీ మోర్చా అధ్యక్షులు బైండ్ల రాము, బూత్ అధ్యక్షులు బాలరాజు, శివ, బిజెపి సీనియర్ నాయకులు అభిమానులు అందరూ పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# నిధుల కొరతతో నిలిచిన పనులు



**కొండాపూర్ మార్చి 20 (నినాదం న్యూస్):** కొండాపూర్ మండలం లోని పలు గ్రామాల్లో మన ఊరు-మనబడి కార్యక్రమం ద్వారా నిర్మాణం చేపడుతున్న స్కూలు మౌలిక సదుపాయాల నిర్మాణాలు ప్రహరీ గోడల నిర్మాణాలు ఎక్కడికక్కడ ఆగిపోయాయి. సంవత్సరాలు పొడుగున పనులు ఎందుకు ఆగిపోయినవని ప్రధానోపాధ్యాయులను కాంట్రాక్టర్లను అడుగగా నిధులు లేవని కట్టిన వాటికే బిల్లులు ఇవ్వలేదు అంటున్నారు. ఈ సందర్భంగా మానవ హక్కుల సంఘం నాయకులు రామచందర్ మాట్లాడుతూ.. వచ్చిన నిధులు సక్రమంగా వినియోగించకుండా నాసిరకం కట్టడాల వలన స్కూల్ బిల్డింగ్లకు పగుళ్లు వచ్చాయి. నాణ్యత లోపాన్ని పరిశీలించడంలో కొండాపూర్ మండల పంచాయతీ ఏ. ఇ .కృష్ణ నిర్లక్ష్యం వహించడం వల్ల ఈ నిర్మాణాల పనుల్లో నాసిరకము జాప్యం జరిగింది అన్నారు. కాంట్రాక్టర్లు ఇసుక బదులుగా డస్ట్ ను ఉపయోగించి ప్రభుత్వ స్కూల్ భవనాలు కట్టడం వలన పగుళ్లు వచ్చాయి. ఈ సమస్యలు అన్ని గ్రామాల్లో స్కూల్ భవనాల్లో జరిగినాయి కాబట్టి పంచాయతీ ఏ ఈ పైన,కాంట్రాక్టర్ల పైన తగు చర్యలు తీసుకొని ప్రభుత్వం వెంటనే నిధులు మంజూరు చేసి మన ఊరు-మనబడి లక్ష్యం వైపు వెళ్లాలని, లేకుంటే ప్రజా పోరాటాలు నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో నాగేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఈటెల రాజేందర్‌కు జన్మదిన శుభాకాంక్షలు



**సదాశివపేట, మార్చ్ 20(నినాదం న్యూస్)**
ఈటల రాజేందర్ జన్మదినాన్ని పురస్కరించుకొని శామీర్పేట్ లోని వారి నివాసంలో నిర్వహించిన జన్మదిన వేడుకలలో పాల్గొని సంగారెడ్డి బీజేపీ అసెంబ్లీ ఇంచార్జ్ పులిమామిడి రాజు కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పులిమామిడి రాజు మాట్లాడుతూ ప్రజల మనస్సులు గెలిచిన నాయకుడు, జనం కోసం పరితపించే సేవకుడు, తెలంగాణ ప్రజలందరి గొంతుక ఈటెల రాజేందర్ అని తెలియజేశారు. ఆయన ఎల్లప్పుడూ ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో ఉండాలని, రాబోయే పార్లమెంట్ ఎన్నికలలో మల్కాజ్ గిరి నుండి భారీ విజయం సాధించి, ఉన్నత పదవులను అధిరోహించాలని ఆ భగవంతున్ని మనస్ఫూర్తిగా ప్రార్థించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో పీఎంఆర్ యువసేన నాయకులు నల్ల సాయి కిరణ్, తాలెల్మ రాము, మల్లెం లక్ష్మణ్, మునిపల్లి రమేష్, నరేష్ కుమార్, సోమ శంకర్ మొదలగు వారు పాల్గొన్నారు.

## బోగొండేశ్వర్ విగ్రహ ఆవిష్కరణలో పాల్గొన్న నగేష్ షెట్కార్



**సంగారెడ్డి, మార్చ్ 20 (నినాదం న్యూస్)**
నారాయణఖేడ్ నియోజకవర్గం నగల్ గిద్ద మండల్ షాపూర్ గ్రామములో బో గొండేశ్వర్ విగ్రహ ఆవిష్కరణ లో మాజీ ఉమ్మడి జిల్లా ప్రణాళిక సంఘము సభ్యులు నగేష్ షెట్కార్ పాల్గొన్నారు. వారితో పీసీసీ సభ్యులు శంకరాయస్వామి, నగల్ గిద్ద మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాణిక్ రావు పాటిల్,జగ్గు పాటిల్, విజయ్ కుమార్ స్వామి, శ్రీకాంత్ స్వామి,పాల్గొన్నారు.

## కరుమారియమ్మ అమ్మవారిని దర్శించుకున్న కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే వివేకానంద



**కుత్బుల్లాపూర్, మార్చి 20 (నినాదం న్యూస్):** చింతల్ డివిజన్ రొడామేస్త్రీ నగర్ లో అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్న కరుమారియమ్మ దేవాలయ వార్షికోత్సవ కార్యక్రమానికి ఎమ్మెల్యే కేపీ.వివేకానంద గజల్ రామారావు డివిజన్ కార్పొరేటర్ రావుల శేషగిరి తో కలిసి ముఖ్య అతిథిగా హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తమిళ సోదర, సోదరీమణులు ఎంతో భక్తిశ్రద్ధలతో కురుమారియమ్మను కొలుస్తారని అమ్మవారి దయతో ప్రజలంతా సుఖసంతోషాలతో జీవించాలన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బస్వరాజ్, కేపి. వెంకటేష్ గౌడ్, శేఖర్ రావు, అడ్వకేట్ కమలాకర్, జగద్గిరిగుట్ట శ్రీ వెంకటేశ్వర దేవస్థానం చైర్మన్ వేణు యాదవ్, శ్రమ శక్తి అవార్డు గ్రహీత ఎత్తరి మారయ్య, గోవర్ధన్ రెడ్డి, వరప్రసాద్, మహేష్, ఆలయ కమిటీ అధ్యక్షులు తంగవేలు, సభ్యులు చిన్నస్వామి, జగన్, ఆర్ముగం, అంబి, జయచంద్రన్, చంద్రశేఖర్, గోపి, తమిళ్ శ్రీకాంత్, శివ, కుమార్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ అయ్యప్ప స్వామి వార్షికోత్సవ వేడుకల్లో పాల్గొన్న కార్పొరేటర్



**కుత్బుల్లాపూర్, మార్చి 20 (నినాదం న్యూస్):** బొరబండ పరిధిలో శ్రీ అయ్యప్ప స్వామి 16వ వార్షికోత్సవ వేడుకలలో గాజులరామారం డివిజన్ కార్పొరేటర్ రావుల శేషగిరి బొరబండకి చెందిన మాజీ కార్పొరేటర్ లక్ష్మణ్ గౌడ్ తో కలిసి ముఖ్యఅతిథిగా హాజరై స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మురళి కృష్ణ, ధర్మన్న, బాలకృష్ణ, కాశీ రావు, సోమేశ్వరరావు, సత్యనారాయణ, సురేష్, నాగరాజు, సింహాచలం, గోపి, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## మేయర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన జిఎల్ఆర్ నూతన కమిటీ సభ్యులు



**కుత్బుల్లాపూర్, మార్చి 20 (నినాదం న్యూస్):** నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి ని 12వ డివిజన్ జిఎల్ఆర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా మేయర్ కార్యవర్గ సభ్యులకు అభినందనలు, శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ కాలనీ సంక్షేమానికి ఎల్లపుడూ కృషి చేయాలని,అభివృద్ధి పనులకు ఎల్లపుడూ కృషి చేస్తామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక డివిజన్ బిఆర్ఎస్ అధ్యక్షుడు సుబ్బారెడ్డి,ఇందిరమ్మ కాలనీ ఫేస్ 2 నాయకులు గాలి శ్రీనివాస్,గోల్కొండ శ్రీను,రమణ,ధనరాజు, జిఎల్ఆర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ అధ్యక్షుడు సుబ్బరాజు,ఉపాధ్యక్షులు కళ్యాణ్,శ్రీనివాసరాజు,జెనరల్ సెక్రెటరీ బాపిరాజు,జాయింట్ సెక్రటరీ సురేష్ రెడ్డి,ట్రెజరర్ సతీష్ కుమార్,ఎగ్జిక్యూటివ్ మెంబెర్స్ సునీల్ కుమార్,శివ,ఆర్ కె రాజు,జోగేశ్వరావు,కోటేశ్వరరావు,ప్రవీణ్ ఇతర ముఖ్య సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మారుతి నగర్‌లో నెలకొన్న సమస్యలపై కార్పొరేటర్ పాదయాత్ర



**కుత్బుల్లాపూర్, మార్చి 20 (నినాదం న్యూస్):** గాజులరామారం డివిజన్ మారుతి నగర్ లో నెలకొన్న ప్రజా సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుకొనుటకు డివిజన్ కార్పొరేటర్ రావుల శేషగిరి పార్టీ ముఖ్య నేతలతో కలిసి పాదయాత్ర చేసి సమస్యలను ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ మారుతీ నగర్ లో మిగిలి ఉన్న సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తానని కార్పొరేటర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఫ్యాక్స్ డైరెక్టర్ శ్రీనివాస్ యాదవ్, గోవర్ధన్ రెడ్డి, మురళీకృష్ణ, బస్తివాసులు తదితర నాయకులు పాల్గొన్నారు.

## అమరుడు, స్ఫూర్తి ప్రదాత ఠానూ నాయక్



**ఖమ్మం మార్చి 20 ( నినాదం న్యూస్):** వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు ఠానూ నాయక్ అమరుడు , భవిష్యత్తు ఉద్యమాలకు స్ఫూర్తి ప్రదాత అని , భూమికోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం సమ సమాజం కోసం ప్రాణాలర్పించిన ఠాను నాయక్ స్ఫూర్తితో ... ఆయన ఆశయ సాధనకు కృషి చేయడమే మనమిచ్చే ఘన నివాళి అని ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ప్రజాసంఘాల ఐక్యవేదిక కన్వీనర్ షేక్ . నజీమా , కో కన్వీనర్ జంగిపల్లి రవి , ఎల్ హెచ్ పి ఎస్ మహిళ అధ్యక్షురాలు ఉపేంద్ర బాయి , సీనియర్ ఉద్యమకారులు బట్టు రాజేందర్ లు కొనియాడారు. ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర ప్రచార కార్యదర్శి బా నో తు బద్రు నాయక్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడారు. బుధవారం ఎల్ హెచ్ పి ఎస్ కార్యాలయంలో ఠాను నాయక్ వర్ధంతి పురస్కరించుకొని , ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి , ఘనంగా నివాళులర్పించారు. తెలంగాణలో కమ్యూనిస్టు పార్టీ పుట్టకముందే ఆ భావజాలం మేరకు విప్లవ వాదిగా మారిన లంబాడి గిరిజన బిడ్డ ఠానూ నాయక్ ... భూమికోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం నిజాం కాలంలో జరిగిన వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో ... తన లంబాడి గిరిజన ప్రజలను ఏకం చేసి.. ఆనాటి దేశ్ ముఖ్ లు , రజాకార్లకు వ్యతిరేకంగా పోరాడారని తెలిపారు.ఠానూ నాయక్ యావత్ కుటుంబం ఈ ఉద్యమంలో పాలు పంచుకొని తమ జీవితాలను సార్ధకం చేసుకున్నారని పేర్కొన్నారు. నేటి అనేక సామాజిక రుగ్మతలకు , సమస్యలకు, ప్రజా వ్యతిరేక విధానాలకు , ఠానూ నాయక్ స్ఫూర్తితో ముందడుగు వేయాలని పిలుపునిచ్చారు. ఆనాటి దేశ్ ముఖ్ గుండాల చేతిలో హతమైన ఆయన ఎప్పటికీ అమరుడే అని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం ఆయన జీవిత చరిత్రను పాఠ్యపుస్తకాలలో , ఆయన విగ్రహాలను ప్రతి తండాలలో నెలకొల్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు వీరన్న, రవికుమార్, హరి ,శ్రీను , రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## రాయలను సన్మానించిన తుంబూరు దయాకర్ రెడ్డి



**ఖమ్మం మార్చి20,( నినాదం న్యూస్):** రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరావు ను కాంగ్రెస్ నాయకుడు తుంబూరు దయాకర్ రెడ్డి ఘనంగా సన్మానం చేశారు. బుధవారం తెలంగాణ గిడ్డంగుల సంస్థ చైర్మన్ గా నియమితులై తొలిసారిగా మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయానికి విచ్చేసిన సందర్భంగా క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి సమక్షంలో శాలువాతో సత్కరించిన మీ దుంపల రవి కుమార్ కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు తదితరులు ఉన్నారు.

## బాధిత కుటుంబానికి బియ్యం వితరణ



**కారేపల్లి, మార్చి 20 (నినాదం న్యూస్):** కారేపల్లి మండలం పోలంపల్లి మాజీ సర్పంచ్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ ధారవత్ భద్రు నాయక్ బంధువు తేజావత్ రవికుమార్ (35) వారం రోజుల క్రితం ప్రమాదవశాత్తు యాక్సిడెంట్ లో మృతి చెందారు. స్వర్గీయ రవికుమార్ కుటుంబ ఆర్థిక స్థితిగతులను తెలుసుకుని వారి దశదినకర్మకు బుధవారం తొడితలగూడెం ఎంపీటీసీ పెద్దబోయిన ఉమాశంకర్, విలేఖరి బోడ అశోక్ లు 50 కేజీల బియ్యం వితరణ గా అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామపెద్దలు ధారవత్ బద్యా నాయక్, మాజీ సర్పంచ్ ధారావత్ భద్రు నాయక్, నాయకులు రాందాస్, మోహన్ సింగ్, అజ్మీర సంపత్ నాయక్, వినాయక్, యువజన నాయకులు బాణోత్ కోటి, గుగులోత్ హారు, భూక్య రాంకిషోర్ నాయక్, మినా, వీరన్న, లాల్ సింగ్, దళ్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## స్వామి బ్రహ్మోత్సవాలకు ఆహ్వానం



**మహేశ్వరం, మార్చి 20 (నినాదం న్యూస్):** స్వామివారి బ్రహ్మోత్సవాలకు రావాలని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి కు మర్యాదపూర్వకంగా కలిసి స్వామివారి ఆహ్వానం పత్రిక మాడుగుల జడ్పిటిసి ప్రభాకర్ రెడ్డి కమిటీ సభ్యులు అందజేశారు. మంగళవారం రంగారెడ్డి జిల్లా మాడుగుల మండలం గ్రామం అప్పారెడ్డి పల్లి గ్రామంలో ఈ నెల 21 నుండి 25వ తేదీ వరకు జరుగు శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రికను కల్వకుర్తి శాసనసభ్యులు కసి రెడ్డి నారాయణరెడ్డి కి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ మాజీ సర్పంచ్ సభ్యులు విష్ణువర్ధన్ రెడ్డి, యాదయ్య, యాదయ్య, ఎల్ఐసి వెంకటయ్య, కార్యకర్తలు సభ్యులు పెద్దలు బంధువులు మిత్రులు అభిమానులు తెలంగాణ రాష్ట్ర జర్నలిస్టు సింగ్ పాల్గొన్నారు.

## కొత్తకొండ వీరన్న ఆలయంలో ప్రత్యేకపూజలు



**భీమదేవరపల్లి మార్చి 20 (నినాదం న్యూస్):** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం కొత్తకొండ శ్రీ వీరభద్ర స్వామి ఆలయంలో హనుమకొండ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్, ఇంటర్మీడియట్ మూల్యాంకన క్యాంప్ ఆఫీసర్ జనరల్ 1 శ్రీధర్ల ధర్మేందర్ సతీసమేతంగా కొత్తకొండ వీరభద్ర స్వామిని సతి సమేతంగా దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చంటయ్యపల్లె మాజీ సర్పంచ్ గుంటి ఓదెలు,ఎ కె వి అర్ కళాశాల అధ్యాపకులు శ్రీదర్ల కుమార స్వామి ఉన్నారు.

# ఘనంగా చలమాల గంగాధర్ 13వ వర్ధంతి..

- చిత్రపటానికి నివాళులర్పించిన కామ్రేడ్ మాచర్ల భారతి..



**పెనుబల్లి, మార్చి 20( నినాదం న్యూస్):** నిస్వార్ధ రాజకీయ నాయకుడు చలమాల గంగాధర్ రావు అని గోపిశెట్టివెంకటేశ్వరరావు,కాటినేని శ్రీనివాసరావు, ఎస్ కే భాష, చలమాల విటల్ రావు కొనియాడినారు. పెనుబల్లి మండలం వి యం బంజర్ చలమాల గంగాధర్ రావు స్మారక స్తూపం వద్ద 13వ వర్ధంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు మాచర్ల భారతి చలమాల గంగాధర్ చిత్రపటానికి పూలదండ వేసి నివాళులర్పించారు. సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు కలకోట చిన్న వెంకటేశ్వర్లు జండా ఆవిష్కరణ చేశారు. అనంతరం ఏర్పాటుచేసిన సభలో సిపిఎం మండల కార్యదర్శి గాయం తిరుపతిరావు అధ్యక్షతన సభకు ముఖ్యఅతిథిగా సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యురాలు మాచర్ల భారతి పాల్గొని ఆమె మాట్లాడుతూ... భారత రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవాల్సిన దశలో మనం ఉన్నామని అభిప్రాయ పడ్డారు . నేడు కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న తీరును దూయ బడ్డారు.బి జె పి పార్టీ అవలంబిస్తున్న మతోన్మాద విధానాలను ఎండగట్టాలని అలాగే నిత్యావసర వస్తువుల పై పెరుగుతున్న ధరలు నిరుద్యోగ సమస్యల పైన పాలకులు అనుసరిస్తున్న విధానాలపైన అనేక పోరాటాలని చేయ్యాలని,అయాన ఆశయాలను ముందుకు తీసుకొని పోతేనే... గంగాధర్ రావు నిజమైన గణ నివాళులు అర్పించడమని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు చలమాల విఠల్ రావు మాట్లాడుతూ... మతాల పేరున, కులాల పేరున, ప్రాంతీయ వాదాల పేరున ప్రజలను విడదీసి పాలకులు పాలన చేస్తున్నారని, వాటి నుండి కాపాడుకొని రక్షించుకోవడం కోసం రాజ్యాంగాన్ని కాపాడుకోవడానికి పార్లమెంట్ ఎన్నికలు ఉపయోగించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో గోపిశెట్టి వెంకటేశ్వరరావు, కాటినేని శ్రీనివాసరావు, టైలర్స్ యూనియన్ మాజీ అధ్యక్షులు ఎస్కే భాషా, తడికమళ్ళ చిరంజీవి, చలమాల నరసింహారావు, అన్నపురెడ్డి లక్ష్మయ్య, మిద్దే స్వామి, సిపిఎం మండల నాయకులు గుడిమెట్ల బాబు, కందే సత్యం, మిట్టపల్లి నాగమణి, రాజనేని మంగమ్మ, మామిళ్ళ సోమయ్య, టైలర్స్ యూనియన్ నాయకులు, హమాలి, ఆటో,రంగాల కార్మిక వర్గం అందరూ పాల్గొని చలమాల గంగాధర చిత్రపటానికి, స్థూపానికి, పూలు వేసి నివాళులు ఘనంగా అర్పించారు.

## బిజెపి ప్రభుత్వం మతోన్మాద ఫాసిస్ట్ విధానాలను అవలంబిస్తుంది



**ఖమ్మం మార్చి20, (నినాదం న్యూస్):** కేంద్రంలో మోడీ నాయకత్వాన అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం గత పది సంవత్సరాలలో మునుపెన్నడూ లేనివిధంగా మతోన్మాద, ఫాసిస్టు విధానాలను అనుసరిస్తూ ప్రజలపై ,మేధావులపై మైనారిటీ వర్గాలపై దాడులు నిర్వహిస్తున్నదని , దేశంలో మత రాజ్యాన్ని స్థాపించుటకు ప్రయత్నిస్తుందని ఈ బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ప్రజలంతా ఐక్యంగా పోరాడాలని ప్రగతిశీల మహిళా సంఘం( పిఓడబ్ల్యూ) ఖమ్మం జిల్లా కార్యదర్శి ఆవుల మంగతాయి, మాస్ లైన్ ఖమ్మం డివిజన్ కార్యదర్శి ఝాన్సీ లక్ష్మి లు అన్నారు. బుధవారం నాడు రఘునాథపాలెం మండలం వేపకుంట్ల గ్రామంలో ప్రగతిశీల మహిళా సంఘం (పి ఓ డబ్ల్యు) ఆధ్వర్యంలో జరిగిన అంతర్జాతీయ శ్రామిక మహిళా దినోత్సవ సభలో వారు పాల్గొని ప్రసంగిస్తూ 2016లో బేటి బచావో, బేటి పడావో అని మోడీ చేసిన నినాదాలు చాలా అద్భుతంగా ఉన్నప్పటికీ, భారత్ వెలిగిపోతుంది, నిర్భర భారత్, స్వచ్ఛభారత్, అచ్చేదిన్భారత్ నినాదాలు ఆకర్షణీయంగా ఉన్నప్పటికీ గుప్పెడు మంది పెట్టుబడిదారులకు సంపదను దోచిపెట్టాయి తప్ప పేదలకు మాత్రం ఒరిగిందేమీ లేదన్నారు.విద్యా, వైద్యం, వేతనాలు ఇలా అన్నింటిలో అడుగడుగునా స్త్రీలు వివక్షతకు గురవుతున్నారన్నారు. మహిళల సంక్షేమం కోసం చట్టాలు ఎన్ని చేసినా దేశంలో, రాష్ట్రంలో మహిళలు దాడులకు, హత్యలకు బలవుతోనే ఉన్నారని ఆమె అన్నారు .భారతదేశ మహిళల్లో 70 శాతం మంది ఏదో ఒక మోసానికి గురవుతున్నారని ఒక సర్వే సంస్థ చెప్పిందన్నారు. ప్రపంచంలో అధికంగా పేదరికం ఉన్న దేశం లో భారత్ ఒకటి అన్నారు. మహిళల సంక్షేమం కోసం ఎన్ని చట్టాలు చేసినా దేశంలో ,రాష్ట్రంలో మహిళలు దాడులకు, హత్యలకు, బలిఅవుతూనే ఉన్నారన్నారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న పెట్టుబడిదారి విధానాలతో దేశంలో అసమానతలు నానాటికీ పెరిగిపోతున్నాయని అన్నారు దేశంలో 100 మంది ధనవంతులకు రోజుకు పదివేల కోట్ల ఆదాయం వస్తుంటే, పేదలకు మాత్రం నెలకు పదివేల నుండి 15 వేల వరకు రావటం కష్టంగా ఉందని అన్నారు. ఒకవైపు దోపిడీని ప్రోత్సహిస్తున్న బిజెపి, మరోవైపు సంఘటితమైన పేదలను మతం పేరుతో చీల్చేందుకు కుట్రలు పన్నుతుందని అన్నారు. బిల్కిస్బానో లైంగిక దాడి ఘటనలో కోర్టు నిర్ధారించి శిక్ష వేసిన వారిని గుజరాత్ సర్కార్ వదిలి వేసిందని, దీన్ని ఏ ఒక్క భారతీయ మహిళ ఎప్పటికీ క్షమించదని ఆమె అన్నారు. స్వతంత్ర పోరాటంలో బిజెపి, ఆర్ఎస్ఎస్ ల పాత్ర ఏమి లేదని, అది బ్రిటిష్ కు వత్తాసు పలికిందని దాని ప్రతి రక్తపు చుక్కలో విషం ఉంటుందని, అందుకే ఆయా నాయకులు తమ ప్రతి మాటలోనూ విషంకక్కుతుంటారని అన్నారు. ప్రజల మధ్య ఐక్యతతో పోరాటమే దీనికి విరుగుడు అని, విభజన రాజకీయాలకు వ్యతిరేకంగా ప్రజలందరూ ఐక్యంగా నిలబడాలని, అసమానతలకు దోపిడీకి వ్యతిరేకంగా కష్టానికి తగిన ఫలితం కోసం శ్రామిక మహిళలంతా పోరాటం చేయాలన్నారు. డివిజన్ అధ్యక్షురాలు ఇస్లావత్తు స్వాతి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి బానోత్ పద్మ నాయకులు మేక రేణుకమ్మ, కోనపుడి సుగుణమ్మ, జక్కుల వనత, బాలిన రమాదేవి, చక్కల ఎల్లమ్మ ,విజయ, సుగుణమ్మ, సంతోషం, నాగమణి , ఉమా, పద్మ తదితరులు పాల్గొన్నారు.

## తాగునీటి ఎద్దడిని నివారించాలని ఎంపీవోకు వినతి

- అనాసాగరంలో తాగునీటి ఎద్దడిని నివారించండి
- సిపిఎం డిమాండ్



**పాలేరు మార్చి 20(నినాదం న్యూస్):** నేలకొండపల్లి మండలంలోని అనాసాగరం గ్రామంలో ప్రజలు ఎదుర్కొంటున్న తాగునీటి ఎద్దడిని నివారించాలని డిమాండ్ చేస్తూ బుధవారం సిపిఐ(ఎం) గ్రామ శాఖ ఆధ్వర్యంలో ఎంపీవో శివకు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా నాయకుడు గుడవర్తి నాగేశ్వరరావు మాట్లాడుతూ గ్రామంలో తాగునీటి సమస్యతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులకు పలుమార్లు విన్నవించిన పట్టించుకోవడం లేదన్నారు. గతంలో గ్రామంలో మంచినీటిని అందించిన బోర్వెల్స్ గ్రౌండ్ వాటర్ తగ్గినందున అవి సక్రమంగా పనిచేయడం లేదని చెప్పారు. నీళ్లు ఉన్న బోర్ వెల్స్ సదాశివపురం రోడ్డులో ని బోర్ వెల్, స్కూల్ వద్ద ఉన్న బోర్వెల్ లకు ఫెన్సింగ్ చేసి మోటార్లు ఏర్పాటు చేసి గ్రామంలో తాగునీటి ఎద్దడిని నివారించాలన్నారు. గ్రామంలో తాగునీటి ఎద్దడిని నివారించే విధంగా అధికారులు తక్షణమే చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి కెవి రామిరెడ్డి, ఎడ్ల తిరుపతిరావు, గ్రామ శాఖ కార్యదర్శి ఎన్ మధుసూదన్ రావు, పి వెంకటేశ్వర్లు, జి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## సరిహద్దు చెక్‌పోస్ట్ వద్ద ముమ్మర తనిఖీలు

**మల్లాపూర్, మార్చి 20 (నినాదం న్యూస్) :** ఓబులాపూర్ చెక్ పోస్టుల వద్ద ముమ్మర తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఎన్నికల నియమావళి అనుసరించి రానున్న ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేల ఎస్సై కిరణ్ కుమార్ గౌడ్ చర్యలు చేపట్టారు. ఓబులపూర్ చెక్ పోస్ట్ వద్ద డీఎస్పీ ఉమామహేశ్వర రావు బుధ వారం వాహనాలను క్షుణ్ణంగా పరిశీలించారు. ఎన్నికల కోడ్ ప్రకారం తెలంగాణలో ఎవరైనా సరే రూ.50వేల కంటే ఎక్కువ డబ్బును వెంట తీసుకెళ్తే సరైన ఆధారాలు చూపించాలని అన్నారు. ఈ తనిఖీల్లో ఏఎస్ఐ, సిబ్బంది సుదర్శన్, రత్నసాగర్ పాల్గొన్నారు.



## వాసం రవీందర్‌ను జైలుకు తరలింపు

**ఆళ్లపల్లి మార్చి 20 నినాదం న్యూస్:** మండల పరిధిలోని రాయిపాడు గ్రామంలో తుమ్మ రమేష్, వాసం రవీందర్ గురువారం అర్ధరాత్రి పాత కక్షల నేపథ్యంలో ఇరువురు ఒకరిపై మరొకరు దాడి చేసుకుని రమేష్ ఖమ్మం ఆసుపత్రి పాలైన విషయం తెలిసిందే దాంతో శనివారం రమేష్ కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు ఆళ్లపల్లి పోలీస్ స్టేషన్లో స్థానిక ఎస్సై రతీస్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టి వాసం రవీందర్ ను అరెస్టు చేసి కోర్టులో హాజరు పరిచి అనంతరం ఇల్లందు జైలుకు తరలించారు.

## అంబేద్కర్ సంఘం అధ్యక్షులుగా చిన్న సాయిలు

**కొండాపూర్, మార్చ్ 20 (నినాదం న్యూస్):** మండల పరిధిలోని గారకుర్తి గ్రామంలో నూతన అంబేద్కర్ సంఘం కార్యవర్గం కొండాపూర్ మండల అధ్యక్షుడు మోహన్ రాజు ఆధ్వర్యంలో బుధవారం ఏకగ్రీవంగా కమిటీ ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా అధ్యక్షులు మాట్లాడుతూ గ్రామ అధ్యక్షులుగా గౌడిచర్ల చిన్న సాయిలు, ఉపాధ్యక్షులుగా చంద్ర , ప్రవీణ్ ప్రధాన కార్యదర్శిగా అభిలాష్, కార్యదర్శిగా జ్యోతి రాజ్, కోశాధికారిగా అరవింద్, సోషల్ మీడియా దివాకర్, ఆర్గనైజర్ సెక్రెటరీగా శ్రీకాంత్, అధికార ప్రతినిధిగా జి జైపాల్, కార్యవర్గ సభ్యులు ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు ఏం నవీన్ తదితరులు పాల్గొనడం జరిగిందని తెలిపారు.



## వంద రోజుల్లో కాంగ్రెస్ పార్టీ సుపరిపాలన

- మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు హర్ష నాయక్



**కారేపల్లి, మార్చి 20 (నినాదం న్యూస్):** జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఎడవల్లి సంతోష్ కు నామినేటెడ్ కార్పొరేషన్ చైర్మన్ ఇవ్వాలని మండల కాంగ్రెస్ యూత్ అధ్యక్షులు గుగులోతు హర్ష నాయక్, ఓబీసీ సెల్ చైర్మన్ బోళ్ళ రమేష్, ఎన్ఎస్యుఐ అధ్యక్షులు సాయి కిరణ్ అన్నారు. మండల కాంగ్రెస్ పార్టీ బుధవారం యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు గుగులోత్ హర్ష నాయక్, ఆధ్వర్యంలో జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ.. జిల్లాలో కాంగ్రెస్ పార్టీ బలోపేతమయ్యే క్రమంలో గత కొన్ని సంవత్సరాలుగా పార్టీ అభివృద్ధి కోసం ఎనలేని కృషి చేశారన్నారు. ఎన్నికల సమయంలో యువకులను చైతన్య పరుస్తూ యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో పలు కార్యక్రమాలు నిర్వహించి పార్టీ విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లారు అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ 100 రోజుల పరిపాలనలో ప్రజలకు మాట ఇచ్చిన విదంగా ప్రజలకు చేరువలో పరిపాలన తీసుకు వచ్చామన్నారు,. గత పది సంవత్సరాలుగా పార్టీకి వెన్నంటి ఉంటూ ఎన్నో కేసులను ఎదుర్కొంటూ పార్టీ కోసం విశేష కృషి చేశారన్నారు. జిల్లా యూత్ అధ్యక్షులుగా యువతను చైతన్య పరచడంలో యువతే భావితరాలకు భవిష్యత్తు అనే రీతిలో యువతను ఆకట్టుకొని కాంగ్రెస్ గెలుపులో ముఖ్య భూమిక పోషించారని అన్నారు. పార్టీ కార్యకర్తలకు న్యాయం చేయాలనే రీతిలో నామినేటెడ్ పోస్టులను భర్తీ చేయడం జరిగిందని, ఇదే రీతిలో జిల్లా యూత్ అధ్యక్షులు సంతోష్ కు కార్పొరేషన్ చైర్మన్ పదవిని కట్టబెట్టాలని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు పొంగులేటి,తుమ్మల నాగేశ్వరరావులకు విజ్ఞప్తి చేశారు.ఈ సమావేశంలో బీసీ సెల్ అధ్యక్షుడు బొల్ల రమేష్, ఎన్ఎస్యుఐ అధ్యక్షులు సాయి కిరణ్,యువజన కాంగ్రెస్ మండల నాయకులు గుగులోత్ రాజేష్, లావుడియా రాజకుమార్ రఘు ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టులపై పెట్టిన కేసు కొట్టివేత

**ఖమ్మం, మార్చి 20 ( నినాదం న్యూస్):** ఖమ్మం పట్టణం నకు చెందిన సీనియర్ పాత్రికేయులు ఆకుతోట ఆదినారాయణ తో పాటు మరో ముగ్గురు పై నమోదు అయిన కేసులో సరైన సాక్షలు లేనందున నిర్ధోషులు గా విడుదల చేస్తూ ఖమ్మం మూడవ అదనపు ప్రధమ శ్రేణి కోర్టు న్యాయాధికారి వినుకొండ మాధవి బుధవారం తీర్పు చెప్పారు. కేసు వివరాలు ఖమ్మంకు చెందిన బిఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా ఇంచార్జ్ మాటేటి కిరణ్ కుమార్ 2021 మార్చి 14వతేదీన ఖమ్మం మూడవ పట్టణ పోలీసు స్టేషన్‌లో జర్నలిస్టులపై పిర్యాదు చేయగా జర్నలిస్టులపై సెక్షన్ 120(బి)505(1) (బి)(సి)(2) ఐపిసి ప్రకారం కేసులు నమోదు చేశారు. కేసును విచారించిన న్యాయాధికారి పైవిధంగా తీర్పు చెప్పారు.

## నిత్యం రైతులకు అందుబాటులో ఉండి సేవలందించాం

- సోషల్ మీడియాలో వస్తున్న అవిశ్వాసం పుకార్లే
- సొసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు



**కారేపల్లి, మార్చి 20 (నినాదం న్యూస్):** కారేపల్లి మండల కేంద్రంలోని కారేపల్లి విశాల పరపతి సహకార సంఘం సొసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావుపై అవిశ్వాస తీర్మానం అని కొందరు సోషల్ మీడియాలో పోస్టులు పెట్టడం కేవలం పుకారు మాత్రమేనని సొసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు అన్నారు. సొసైటీ చైర్మన్ పై అవిశ్వాసం అంటూ పుకార్లు షికార్లు కొడుతున్న గ్రామంలో ఈ విషయం సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతుండడంతో చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు స్పందించి, కారేపల్లి మండల కేంద్రంలో బుధవారం ఆయన మాట్లాడుతూ.. 13 మంది సొసైటీ డైరెక్టర్లలో ఓ ఇద్దరు డైరెక్టర్లు మాత్రమే అవిశ్వాస తీర్మానం అని పుకార్లు పుట్టించడం సరైంది కాదన్నారు. నిత్యం రైతులకు అందుబాటులో ఉండి సొసైటీలో సేవలందిస్తున్న తనపై కొంతమంది కావాలని బురద జల్లే ప్రయత్నం చేస్తున్నారని 11మంది డైరెక్టర్లలో ఎవరూ అవిశ్వాస తీర్మానానికి అనుకూలంగా లేరన్నారు.పుకార్లు పుట్టించిన వారికి గుణపాఠం తప్పదన్నారు. వైరా ఎమ్మెల్యే మాళోత్ రాందాస్ నాయక్ అనుచరుడిగా, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తగా ఉన్న తనకు పార్టీ అండగా ఉందని, మండలంలో ఎవరు కూడా ఇలాంటి చెడు ప్రచారాలు నమ్మవద్దని చైర్మన్ దుగ్గినేని పేర్కొన్నారు.

# నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్న ప్రభుత్వం

- మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి ఆగ్రహం

**మిర్యాలగూడ, మార్చి 20 (నినాదం న్యూస్)**
ఆయకట్టు కింద పంట పొలాలకు నీరు అందించే అవకాశం ఉన్నా రాష్ట్ర ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తుందని మాజీ మంత్రి, సూర్యాపేట శాసన సభ్యులు గుంతకండ్ల జగదీశ్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం మిర్యాలగూడ మండలం యాదగిరిపల్లి గ్రామంలో మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు తో కలిసి ఎండిన పంట పొలాలను గుంటకండ్ల జగదీష్ రెడ్డి పరిశీలించారు.అన్నదాతలతో ముచ్చటించి వారి బాధలను అడిగి తెలుసుకున్నారు. ఇప్పటికైనా నాగార్జునసాగర్ ఎడమ కాల్వ ఆయకట్టుకు నీళ్ళు ఇచ్చి రైతులకి అందించాలని డిమాండ్ చేశారు.తెలంగాణ లో ఏ గ్రామానికి వెళ్ళిన ఎండిన పంట పొలాలే దర్శనమిస్తున్నాయని, పెట్టుబడులన్నీ మట్టిలో కలిసిపోయి రైతులు విలపిస్తున్నారని అన్నారు. ఏ ఒక్క మంత్రి, ఎమ్మెల్యే ,అధికారులు కూడా రైతుల వంక కన్నెత్తి చూడట్లేదని విమర్శించారు. కాంగ్రెస్ మంత్రులకు



రాజకీయాలు, అక్రమ వసూళ్లు, దందాలు తప్ప రైతుల గోడు పట్టట్లేదని అన్నారు. జిల్లా మంత్రులు కోమటిరెడ్డి, ఉత్తమ్ లు ఉత్తరకుమారులని, ప్రగల్భాలు పలకడం తప్ప దేనికి పనికిరారని అన్నారు. వారుకి ఎంతసేపు రాజకీయాలు చేయడం తప్ప రైతుల సంక్షేమం పట్టలేదని అన్నారు. కాంగ్రెస్ పార్టీ నిర్లక్ష్య పూరిత వైఖరితో రైతులు మరింత అగాధంలోకి వెళ్లారని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఇప్పటికైనా కళ్ళు తెరిచి కరువుపై సర్వే చేయించి, నష్టపోయిన రైతులకు పరిహారం అందించి ఆదుకోవాలని జగదీష్ రెడ్డి డిమాండ్ చేశారు. లేదంటే రైతుల ఉసురు తగిలి కాంగ్రెస్ ప్రభుత్వం నాశనం అవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ మంకెన కోటి రెడ్డి, మాజీ ఎమ్మెల్యే లు నల్లమోతు భాస్కర్ రావు, కంచర్ల భూపాల్ రెడ్డి, తిప్పన విజయసింహ రెడ్డి, జిల్లా రైతు బంధు సమితి మాజీ అధ్యక్షులు చింతరెడ్డి శ్రీనివాస రెడ్డి, జడ్పీ కొ ఆప్షన్ మెంబర్ మోసీన్ అలీ,పార్టీ మండల అధ్యక్షులు మట్టపల్లి సైదయ్య యాదవ్, నామిరెడ్డి కరుణాకర్ రెడ్డి, కంచర్ల కృష్ణా రెడ్డి, మాజీ జిల్లా రైతు సంఘం అధ్యక్షులు నామిరెడ్డి యాదగిరి రెడ్డి, వైస్ ఎంపీపీ అమరావతి సైదులు, నాయకులు.చౌగాని బిక్షం గౌడ్, కట్టా మల్లేష్ గౌడ్, హాతీరాం నాయక్, వీరకోటి రెడ్డి, సుధాకర్ రెడ్డి, రాములు గౌడ్,సాయన్న, కుర్ర శ్రీను,రవి, వెంకటేశ్వర్లు,షోయబ్, రమణ,శివ, బచ్చలకురి శ్రీను,యాదగిరి, బిక్షా నాయక్, లింగయ్య, ధీన్యా నాయక్, దుండిగాల శ్రీనివాస్, వీరయ్య, జానపాటి శ్రీను, కోటి రెడ్డి, గౌరు శ్రీనివాస్,యర్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన అధికారులు...




**పరకాల, మార్చి 20 (నినాదం న్యూస్)**
హనుమకొండ జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు బుధవారం మండల పరిషత్ అభివృద్ధి అధికారి పెద్ది ఆంజనేయులు. తహసీల్దారు ఎ.వి. భాస్కర్, సిఐ రవి రాజా. లతో కలిసి మండలంలోని నాగారం .లక్ష్మీ పురం. పాఠశాలలో ఉన్న పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ గ్రామాలలో ఉన్న అన్ని పోలింగ్ కేంద్రాలలో మౌళిక సదుపాయాలను కల్పించాలని సంబందిత ప్రధానోపాధ్యాయులు మరియు పంచాయతీ కార్యదర్శులకు తెలియచేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సంబందిత పంచాయతీ కార్యదర్శులు పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

## పచ్చని చెట్లు ప్రగతికి మెట్లు



**పరకాల, మార్చి 20 (నినాదం న్యూస్)**
ప్రభుత్వ ఆదేశానుసారంగా గ్రామాల లో నర్సరీలు ఏర్పాటు చేసి మొక్కలు పెంచి గ్రామాలలో విరివిగా మొక్కలు నాటడం వలన పర్యావరణాన్ని పెంపొందించిన వారు అవుతారని పచ్చని చెట్లు ప్రగతికి మెట్లు అని పరకాల తహసిల్దార్ ఏవి భాస్కర్ ఎంపీడీవో పెద్ది ఆంజనేయులు అన్నారు. బుధవారం పరకాల మండలం లక్ష్మీపురం గ్రామపంచాయతీ నర్సరీని ఎమ్మార్వో ఎంపీడీవో సంబంధిత గ్రామపంచాయతీ అధికారులతో కలిసి పరిశీలించారు. నర్సరీలలో మొక్కలు 100% వచ్చేలా చర్యలు చేపట్టాలని అధికారులు పలు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మరియు గ్రామ ఫీల్డ్ అసిస్టెంట్ తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన



**సూర్యాపేట జిల్లా ప్రతినిధి, మార్చి 20 (నినాదం న్యూస్)**
సైబర్ నేరాల పట్ల విద్యార్థులు జాగ్రత్తగా ఉండాలని వన్ టౌన్ ఎస్ఐ లోకేష్ అన్నారు. బుధవారం సూర్యాపేట పట్టణంలోని శ్రీ వెంకటేశ్వర డిగ్రీ కళాశాలలో సైబర్ నేరాల పట్ల విద్యార్థులకు అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ...... మొబైల్ , ల్యాప్ టాప్ వస్తువుల వినియోగంలో విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సమాజంలో జరుగుతున్న ప్రతి అంశాన్ని గమనించాలని తెలిపారు. అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ కెప్టెన్ డా. వెంకటేశులు మాట్లాడుతూ..... తల్లిదండ్రులు పడుతున్న శ్రమను గుర్తించి విద్యార్థులు కష్టపడి చదివి లక్ష్యాలను సాధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జందార్ శ్యామ్ కానిస్టేబుల్ రాంబాబు, హెూంగార్డ్స్ రమేష్ ,రవి నాయక్, విద్యార్థిని ,విద్యార్థులు పాల్గొన్నారు.

## కవరేజ్‌కి అనుమతించని పోలీసులు...

- దేవాలయంలోకి పంపించేది లేదని తేల్చి చెప్పిన పోలీసులు
- పోలీసులు వ్యవహరించిన తీరును ఖండించిన మీడియా అధ్యక్షులు రఘు..

**కోదాడ, మార్చి 20 (నినాదం న్యూస్)**
కోదాడ పట్టణంలో రామాలయంలో విగ్రహాల ప్రతిష్టా కార్యక్రమం బుధవారం అత్యంత వైభవంగా ఘనంగా నిర్వహించారు. నియోజకవర్గ వ్యాప్తంగా అన్ని గ్రామాల నుండి ప్రజలు భారీ సంఖ్యలో హాజరై కోదండ రామస్వామి దర్శించుకుంటున్నారు. ఈ క్రమంలోనే వీఐపీలు వివిధ హెూదాలో ఉన్న ప్రజాప్రతినిధులు కార్యక్రమానికి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారిని దర్శించుకుంటున్నారు. ముఖ్య అతిథులు వస్తున్న క్రమంలో, విగ్రహాల ప్రతిష్ట కార్యక్రమం కవరేజ్ లో భాగంగా రామాలయం వద్దకు వెళ్లిన మీడియా ప్రతినిధులను పోలీసులు లోపలికి అనుమతించ లేదు. ముఖ్య అతిథులు ఉన్నారు తప్పనిసరిగా కవర్ చేయాలని చెప్పినప్పటికీ లోపలికి పంపించకుండా బయట నిలబెట్టి మీరెవరికైనా చెప్పుకోండి లోపలికి పంపించేది లేదని ఖరాఖండిగా తేల్చి చెప్పారు.



మాకుపై నుండి ఆదేశాలున్నాయి లోపలికి పంపించే ప్రసక్తే లేదని వారు పేర్కొన్నారు. దీంతో చేసేదేమీ లేక మీడియా ప్రతినిధులు వెను తిరగాల్సిన పరిస్థితి.. ఫోటోగ్రాఫర్ సహాయంతో ఫోటోలు సేకరించి మీడియా ప్రతినిధులు వార్తను కవర్ చేయాల్సి వచ్చింది. గత వారం రోజులు గా జిల్లా, రాష్ట్ర వ్యాప్తంగా ఆలయ పునర్నిర్మాణం, ప్రతిష్టామహెూత్సవం ప్రజలలోకి విస్తృతంగా ప్రచారం చేసి గుర్తింపు తెచ్చిన మీడియాను అవమాన పరచడం పై కోదాడ ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు పడిశాల రఘు అసహనం వ్యక్తం చేశారు. పోలీసుల ప్రవర్తించిన తీరు సరైనది కాదని పేర్కొన్నారు.

## విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ..

**పరకాల, మార్చి 20 (నినాదం న్యూస్)**
శాయంపేట మండలం పెద్దకోడెపాక గ్రామానికి చెందిన శ్రీ వేద పాఠశాలలో బుధవారం స్వయం పరిపాలన దినోత్సవం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు విజయ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పాఠశాలలో విద్యార్థులే ఉపాధ్యాయులై పాఠాలను బోధించారు. దీనివలన విద్యార్థులకు ఉపాధ్యాయుల యొక్క గొప్పతనాన్ని వివరించే అవకాశం ఉంటుందని ప్రధానోపాధ్యాయుడు విజయ్ అన్నారు. జిల్లా విద్యాధికారిగా ఐలి సాయి అమృత్, మండల విద్యాధికారులుగా కొండ అక్షయ్ కుమార్, ప్రధానోపాధ్యాయుడుగా చందా హర్షిత్ కుమార్ ,పిఈటిగా కోకిల రిషితేజ్, ఉపాధ్యాయులుగా సిరి చందన, అక్షయ, ఆద్య, త్రినయని, అవంతిక,



అయాన్, మేఘన, వర్షిత్ తదితరులు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు వేద, సల్మా, కీర్తి రెడ్డి, ప్రియాంక తదితరులు పాల్గొన్నారు.

## ఎండిన పంట పొలాల పరిశీలన



**సూర్యాపేట జిల్లా ప్రతినిధి, మార్చి 20 (నినాదం న్యూస్)**
మిర్యాలగూడ మండలం యాద్గర్ పల్లి గ్రామంలో ఎండిన పంట పొలాలను మాజీ మంత్రి సూర్యాపేట శాసనసభ్యులు గుంటకండ్ల జగదీశ్ రెడ్డి, ఎమ్మెల్సీ కోటిరెడ్డి, మాజీ శాసనసభ్యులు భాస్కర రావు, కంచర్ల భూపాల్ రెడ్డి తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వందరోజుల కాంగ్రెస్ ప్రభుత్వంలో వసూళ్లు, దందాలు తప్ప ప్రజలకు ఒరిగిందేమీ లేదని విమర్శించారు. సీఎం స్థాయి నుండి మంత్రులు ఎమ్మెల్యేలు వసూళ్లకు పాల్పడుతూ ఢిల్లీకి మూటలు పంపు తున్నారని అన్నారు. నాగార్జునసాగర్ ఎడమ కాలువ కింద రెండు లక్షల ఎకరాలలో పంటలు ఎండిపోయి రైతు ఏడుస్తుంటే మంత్రులకు ఎమ్మెల్యేలకు సోయి లేదని విమర్శించారు. మిల్లర్లతో మాట్లాడి రైతులకు మద్దతు ధర చెల్లించి ధాన్యం కొనుగోలు చేసేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## ఘనంగా జాటోత్ ఠాణు నాయక్ 74వ వర్ధంతి

**డోర్నకల్, మార్చి 20 (నినాదం న్యూస్)**
మానుకోట అంబెడ్కర్ విగ్రహం ఎదుట సేవాలాల్ సేన జిల్లా అధ్యక్షులు గుగులోతు నందులాల్ నాయక్ అధ్యక్షతన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు లంబాడి బిడ్డ జాటోత్ ఠాను నాయక్ 74వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన సేవాలాల్ సేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సేవాలాల్ వెంకన్న నాయక్ మాట్లాడుతూ వీరమరణం పొందిన లంబాడి ముద్దుబిడ్డ జాటోత్ ఠాను నాయక్ చరిత్రను కళ్ళకు అద్దినట్టుగా వీర తెలంగాణ సినిమాలో ఆర్.నారాయణమూర్తి చూపించారు.కానీ మొన్న విడుదలైన రజాకార్ సినిమాలో ఠాను నాయక్ చరిత్ర ను అసలు చూపకుండా అగ్రవర్ణ దర్శకుడు సత్యనారాయణ కుట్రపూరితంగా రజాకార్ సినిమాలో ఒక లంబాడి బిడ్డ చరిత్రను చూపకపోవడాన్ని సేవాలాల్ సేన తీవ్రంగా ఖండిస్తూ వెంటనే రజాకార్ సినిమాను బ్యాన్ చేయాలని,అలాగే ఠాను నాయక్ విగ్రహాన్ని కోర్టు ఆవరణలో ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో



సేవాలాల్ సేన జాతీయ కోర్ కమిటీ సభ్యులు ధారవత్ మోతిలాల్ నాయక్, జిల్లా ప్రధాన కార్యదర్శి బాదవత్ రాంబాబు నాయక్,రాష్ట్ర మహిళ సేన నాయకురాలు లకావత్ పద్మబాయ్, జిల్లా అధికార ప్రతినిదులు మాలోత్ సురేష్ నాయక్,జర్పుల బాలు నాయక్, జిల్లా ఉపాధ్యక్షులు బానోత్ వినోద్ నాయక్ ,మహిళా సేన జిల్లా అధ్యక్షురాలు భూక్య స్రవంతి బాయి, పూజ బాయి, లక్ష్మీ బాయి,పట్టణ అధ్యక్షులు బొడ దిలీప్ నాయక్,గుగులోత్ మాలు నాయక్,6వ వార్డు అధ్యక్షులు బొడ సుమన్ నాయక్,కార్ యూనియన్ అధ్యక్షులు బానోత్ ప్రసాద్ నాయక్,కేసముద్రం మండల అధ్యక్షులు బానోత్ నరేందర్ నాయక్ ,మనోహర్ నాయక్ ,తదితరులు పాల్గొన్నారు.

# పంట చేలలో పిచికారిపై రైతులకు అవగాహన



**పరకాల, మార్చి 20 (నినాదం న్యూస్)**
నడికూడ మండల కేంద్రంలోని పాత గ్రామపంచాయతీ కార్యాలయం యందు రైతులకు పంటల చేలలో పిచికారిపై ఎస్సార్ యూనివర్సిటీ అగ్రికల్చర్ విద్యార్థినిలు అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు రైతులతో,మాట్లాడుతూ మందు ద్రావణం తయారు చేయడానికి శుభ్రమైన నీటిని మాత్రమే వాడాలి స్ప్రేయర్ లోని ఫిల్టర్లను,నాజీలను, పైపులను తరచుగా శుభ్రపరుచుకోవాలని గ్రామీణ ప్రాంతంలో నిరక్ష్యరాశ్యులైన రైతాంగం,రైతు కూలీలకు పంటలకు పురుగు మందుల పిచికారీ సమయంలో సరైన అవగాహన లేకపోవటంతో జాగ్రత్తలపై ఏమాత్రం శ్రద్ధపెట్టటంలేదు. అని అన్నారు. పురుగు మందు పిచికారి చేసే సమయంలో రక్షణగా దుస్తులు,చేతికి గ్లౌజులు,ముక్కుకి,కళ్ళకు, రక్షణగా కవచాలు ధరించాలని సస్యరక్షణ మందులు మానవ శరీరం యొక్క వివిధ భాగాల నుండి లోపలికి ప్రవేశిస్తాయి కాబట్టి రక్షణ దుస్తులు తప్పనిసరిగావాడాలనితెలిపారు. మందులు పిచికారి చేసే సమయంలో నీరు త్రాగడం, ఏవైనా ఆహారాలు తినడం, గుట్కాలు నమలడం, పాన్ పరాకులు నమలడం,పొగ త్రాగడం, చేతి వేళ్లతో కళ్ళను నలపడం చేయరాదు. ఆహార పంటలపై, కూరగాయ పంటలపై, పశుగ్రాస పంటలపై, సస్యరక్షణ మందులు పిచికారి చేసినప్పుడు 8 నుండి 10 రోజుల వరకు వేచిఉండి తర్వాత పంటలు కోయడం గాని కూరగాయలు కోయడం, పశుగ్రాసం కోయటం చేపట్టాలని పురుగుమందు వాడేసిన కాళీ డబ్బాలను పొలములో చిందరవందరగా వదిలేయకుండా గుంత తీసి పూడ్చి వేయాలి ప్లాస్టిక్ డబ్బాలను కాల్చివేయాలని రైతులకు ఎస్సార్ యూనివర్సిటీ అగ్రికల్చర్ విద్యార్థినీలు శ్రీలత,శరణ్య, భవాని,గాయత్రి,సింధూరావు, జోష్ణ తెలిపారు.ఈ కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.

## మీడియా మానిటరింగ్ సెల్ ఏర్పాటు



**సూర్యాపేట జిల్లా ప్రతినిధి, మార్చి 20 (నినాదం న్యూస్)**
ఎన్నికలు పారదర్శకంగా నిష్పక్షపాతంగా నిర్వహించడానికి మీడియా సహకారం అందించాలని జిల్లా కలెక్టర్ ఎస్ వెంకట్రావు తెలిపారు .బుధవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయం లో మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ సెల్ ను జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే తో కలిసి ప్రారంభించారు .ఈ సందర్భంగా మాట్లాడుతూ పార్లమెంటు ఎన్నికలకు సంబంధించిన సమాచారాన్ని ఎప్పటికప్పుడు మీడియా సెంటర్ ద్వారా ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియాకు అందించాలని సంబంధిత అధికారులకు సూచించారు . శాటిలైట్ ఛానల్స్ లలో వచ్చే వార్తలను పూర్తిస్థాయిలో రికార్డు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు ,కలెక్టర్ బిఎస్ లత, అదనపు ఎస్పీ నాగేశ్వర రావు డిపిఆర్ఓ రమేష్ కుమార్, డి ఐ ఈ మల్లేశం, శ్రీనివాసరాజు, మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు.

## జాతీయస్థాయి కబడ్డీకి సంతోష్ ఎంపిక



**కోదాడ టౌన్, మార్చి 20 (నినాదం న్యూస్)**
జాతీయ స్థాయి కబడ్డీ పోటీలకు తెలంగాణ జట్టుకి గోల్డెన్ స్పోర్ట్స్ క్లబ్ క్రీడాకారుడు బి. సంతోష్ ఎంపికైనట్లు జిల్లా కబడ్డీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి నామా నాగేశ్వరరావు తెలిపారు. మార్చి 21 నుండి 24 వరకు మహారాష్ట్ర, అమిత్ నగర్ లో 70వ సీనియర్ జాతీయస్థాయి కబడ్డీ పోటీలు జరుగుతున్నాయని, ఆ పోటీలలో తెలంగాణ కబడ్డీ జట్టుకు సంతోష్ ఎంపిక పట్ల పలువురు అభినందించారు సంతోష్ ఎంపికకు సహకరించిన తెలంగాణ రాష్ట్ర కబడ్డీ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు శ్రీ కాసాని జ్ఞానేశ్వర్ , కె జగదీష్ యాదవ్, సూర్యాపేట జిల్లా కబడ్డీ అధ్యక్షులు రామచంద్ర గౌడ్, ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు ..

## అంగన్‌వాడీ కేంద్రాలలో పౌష్టికాహారంపై అవగాహన



**చింతపల్లి, మార్చి 20 (నినాదం న్యూస్)**
మండలంలోని అంగన్వాడీ కేంద్రాల్లో పౌష్టికాహారం పట్ల అవగాహన కార్యక్రమాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. మండలంలోని వింజమూరు, సాయిరెడ్డిగూడెం, గ్రామాల్లోని అంగన్వాడి కేంద్రాలలో సూపర్వైజర్లు జ్ఞానేశ్వరీ, సుగుణ లు పౌష్టికాహారం పట్ల మహిళలకు సమగ్రంగా అవగాహన కల్పించారు. గర్భిణీ స్త్రీలు విధిగా పౌష్టికాహారాన్ని తీసుకోవాలని సూచించారు. రక్తహీనత నివారణ కోసం సమతుల్య ఆహారాన్ని తీసుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా కేంద్రంలో ఆటల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు .అనంతరం మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి ఉపాధ్యాయులు బాలకిష్టమ్మ, అమృతమ్మ, పుష్పలత, ప్రమీల, కరుణ, రత్న ప్రభ, కృష్ణ వేణి, అయాలు సుగుణమ్మ, ముత్యాలు, మల్లమ్మ, ఎ ఎన్ ఎం. సునీత, ఆశా వర్కర్ లావణ్య, చిన్నారుల తల్లులు, గర్భిణీ స్త్రీలు, కిషోర్ బాలికలు తదితరులు పాల్గొన్నారు.

## పస్తాం సైదుల్ కు దక్కిన అరుదైన డాక్టర్ ఆఫ్ హెల్త్ కేర్ అవార్డు

- అల్లూరి కల్చరల్ అండ్ సోషల్ ఆర్గనైజేషన్ వారి ఆధ్వర్యంలో...



**డోర్నకల్, మార్చి 20 (నినాదం న్యూస్)**
మానుకోట జిల్లా తొర్రూరు పట్టణ కేంద్రంలోని అనువంశిక ఆయుర్వేద వైద్య నిపుణులు, సామాజిక సేవల్లో వారికంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్న పస్తాం సైదులుకు బుదవారం హైదరాబాద్ రవీంద్రభారతిలో అల్లూరి కల్చరల్ అండ్ సోషల్ ఆర్గనైజేషన్ ఫ్రెండ్ షిప్ మినిస్ట్రీస్ వారి ఆధ్వర్యంలో గౌరవ డాక్టరేట్ ఇచ్చి గౌరవించారు.పస్తాం సైదులు ఆయుర్వేద వైద్య వృత్తిలో ఎన్నో ఏళ్ల నుండి బాధపడుతూ ఇక రోగం నుండి కొలుకోలేము అనుకున్నవారిని ఆయుర్వేద మూలికా వైద్యంతో సాధారణ స్థితికి తీసుకొచ్చి వైద్య వృత్తిలో వారికంటూ ప్రత్యేక స్థానాన్ని ఏర్పరుచుకున్న సైదులు కు డాక్టరేట్ కు అర్హులు అని సైదులు ఆయుర్వేద వైద్య వృత్తిలో కొనసాగుతూనే వారి తండ్రి పేరుతో వీర నరసింహ సేవా ట్రస్ట్ పేరుతో ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.పేదలకు ఉచిత కంటి ఆపరేషన్లు పేద విద్యార్థులకు నోట్ బుక్స్ ఇలా ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని అన్నారు.అనంతరం అవార్డ్ గ్రహీత సైదులు మాట్లాడుతూ నన్ను గుర్తించి నాకు ఈ అవార్డు ను ఇచ్చిన పెద్దలకు నా తోటి సహెూదరులకు కృతజ్ఞతలు అన్నారు.అలాగే మా తాతల ముత్తాతల నుండి ఈ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని వైద్యవృత్తిలో కొనసాగుతూ ఎన్నో సేవా కార్యక్రమాల్లో పాల్గొంటున్నామని సేవ చేసే భాగ్యం ఆ భగవంతుడు మాకు కల్పించినందుకు చాలా సంతోషంగా ఉందని అన్నారు.ఈ మా కుటుంబంలో వంశ పారం పర్యంగా వస్తుందన్నారు.ముందు ముందు కూడా మా పరిది మేరకు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు..

## ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు చర్యలు

**నిజామాబాద్ ప్రతినిధి, మార్చి 20 (నినాదం న్యూస్)**



యాసంగిలో జిల్లా రైతాంగం పండించిన వరి ధాన్యం సేకరణ కోసం త్వరలోనే అవసరమైన అన్ని ప్రాంతాల్లో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయనున్నామని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు తెలిపారు. ఈ మేరకు సంబంధిత అధికారులు, సిబ్బందిని సన్నద్ధం చేశామని అన్నారు. యాసంగి సీజన్ లో జిల్లాలో వరి సాగు సాధారణ విస్తీర్ణం లక్షా 13967 హెక్టార్లు కాగా, ఈసారి సాధారణానికి మించి లక్షా 66761 హెక్టార్లలో రైతులు వరి సాగు చేశారని కలెక్టర్ వివరించారు. 11.72 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి చేతికందుతుందని అంచనా కాగా, అందులో 7.57 లక్షల మెట్రిక్ టన్నుల వరకు గంగా కావేరి, ఇతర సన్న రకాలు ఉన్నాయన్నారు. సుమారు 4.15 లక్షల మెట్రిక్ టన్నుల మేర దొడ్డురకం ధాన్యం నిల్వలు చేతికందుతాయన్నారు. ఇతర జిల్లాలు, రాష్ట్రాల నుండి వచ్చిన పలువురు వ్యాపారులతో పాటు కొందరు స్థానిక వ్యాపారులు సైతం ఆయా ప్రాంతాలలో రైతులను నేరుగా కలిసి ధాన్యం కొనుగోలు చేస్తున్నట్టు తమ దృష్టికి వచ్చిందన్నారు. అదేవిధంగా స్థానిక అవసరాల కోసం కొందరు రైతులు కూడా తాము పండించిన పంట నుండి కొంత మొత్తాన్ని అట్టిపెట్టుకోవడం జరుగుతుందన్నారు.

## హైకోర్టులో పోచారం భాస్కర్ రెడ్డికి చుక్కెదురు

- పోచారం పిటిషన్ ను డిస్మస్ చేసిన కోర్టు

**నిజామాబాద్ ప్రతినిధి, మార్చి 20 (నినాదం న్యూస్)**
నిజామాబాద్ జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డికి హైకోర్టులో చుక్కదురైంది. బుధవారం హైకోర్టులో పోచారం భాస్కర్ రెడ్డి వేసిన రిట్ పిటిషన్ ను హైకోర్టు డిస్మస్ చేసింది. ఈనెల 5న నిజామాబాద్ డిసిసిబి కి చెందిన 15 మంది డైరెక్టర్లు పోచారం భాస్కర్ రెడ్డి పై అవిశ్వాస తీర్మానం నోటీసును డిసిఓ కు అందజేశారు. ఈనెల 21న అవిశ్వాసం పై బలనిరూపణ ఉంటుందని జిల్లా కలెక్టర్ ప్రకటన చేశారు. దానితో పోచారం భాస్కర్ రెడ్డికి పదవికి గండం ఏర్పడింది. న్యాయపరంగా డిసిఓ ఇచ్చిన అవిశ్వాస నోటీస్ చెల్లదని దానిని పోచారం భాస్కర్ రెడ్డి హైకోర్టులో సవాల్ చేశారు. మంగళవారం పోచారం భాస్కర్ రెడ్డి, ప్రభుత్వం తరఫున ఇరువర్గాల వాదనలు విన్న కోర్టు తీర్పును రిజర్వ్ చేసింది. గురువారం అవిశ్వాస పరీక్ష ఉండడంతో బుధవారం ఇది విషయంపై కోర్టు తన తీర్పులో పోచారం భాస్కర్ రెడ్డి వేసిన పిటిషన్ డిస్మిస్ చేసింది. దానితో పోచారం భాస్కర్ రెడ్డి పదవి కోల్పోవడం ఖాయమైంది. డిసిసిబి వైస్ చైర్మన్ కుంట రమేష్ రెడ్డి చైర్మన్ రేసులో ఉన్నారు. ఆయనే క్యాంప్ రాజకీయాలను నడుపుతున్నారు. కాంగ్రెస్ పెద్దల అండదండలతో చైర్మన్ పదవిని దక్కించుకునేందుకు కసరత్తులు చేస్తున్నారు.

## ఉగాది పురస్కారాల ఎంపికకు దరఖాస్తుల ఆహ్వానం

**నిజామాబాద్ ప్రతినిధి, మార్చి 20 (నినాదం న్యూస్)**
శ్రీ క్రోధి నామ సంవత్సరం ఉగాది -2024 పురస్కారాలను ఆల్ ది బెట్ట్ ఆర్ట్స్ అకాడమి ఆధ్వర్యంలో దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు అకాడమి అధ్యక్షులు డా.ఇ.ఎస్.ఎస్. నారాయణ మాష్టార్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉభయ రాష్ట్రాల్లోని జిల్లాలో మారుమూల పల్లెల్లో, పట్టణాలలో, మట్టిలో మాణిక్యల్లాగా దాగి ఉన్న కవులు, కళాకారులు, రచయితలు, విద్యావంతులు, ఉపాధ్యాయుల, మేధావుల, వైద్యుల, సమాజ సేవకుల, అధ్యాత్మిక, యోగా గురువుల, కార్మికుల, కర్షకుల, క్రీడాకారుల ప్రతిభను, సేవలను గుర్తించి వారికి శ్రీ క్రోధ నామ సంవత్సర ఉగాది -2024 పురస్కారంతో ఘనంగా సన్మానించి సత్కరించి వారి ప్రతిభను, సేవలను ప్రోత్సహించాలనే సద్దుద్దేశ్యంతో ఆల్ ది బెస్ట్ అకాడమి హైదరాబాద్ ఆధ్వర్యంలో ఏప్రిల్ 7న హైదరాబాద్ లో ఘనంగా నిర్వహించనున్నారు. వివిధ రంగాల్లో సేవలందిస్తున్న ప్రతిభావంతులు పురస్కారాల ఎంపిక కొరకు వారి సేవలను, ప్రతిభను గురించి తెలియజేసే సర్టిఫికెట్స్ జిరాక్స్ కాపీలతో పాటు 4 పాస్ పోర్టు సైజ్ ఫోటోలను దరఖాస్తుకు జత చేసి మార్చి 25వ తేదిలోపు ఆల్ ది బెస్ట్ అకాడమి డోర్ నం.1-20-164, గోకుల్ నగర్, వెంకటాపురం, పోస్టు తిరుమలగిరి, సికింద్రాబాద్ -15నకు పంపించాల్సిందిగా కోరారు.

## ఎన్నికల కోడ్ అమలు చేయాలి

**మిర్యాలగూడ, మార్చి 20 (నినాదం న్యూస్)**
ఎన్నికల కోడ్ అమలు చేయాలని రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాలతో మిర్యాలగూడ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం రెండు గేట్లకు రాజకీయ కార్యకలాపాలకు అవకాశం లేదని ఫ్లెక్సీలను ఏర్పాటు చేశారు. పార్లమెంట్ ఎన్నికల కోడ్ అమలు చేయాలని కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాలున్నందున క్యాంపు కార్యాలయంలో ఎలాంటి పార్టీ సమావేశాలు, కార్యక్రమాలు ఉండవని కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు గమనించి సహకరించాలని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం తరపున గేట్లపై ఫ్లెక్సీలను పెట్టారు. ఈ నెల 17న ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పార్టీ నేతలతో నల్లగొండ ఎంపీ అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డి, ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి మాట్లాడిన విషయం పత్రికల్లో ప్రముఖంగా రావడంతో జిల్లా ఎన్నికల యంత్రాంగం స్పందించి మిర్యాలగూడ నియోజకవర్గం అధికారులకు సమావేశంపై వివరణ తీసుకోవాలని కోరినట్టు తెలిసింది. దీంతో ఎమ్మెల్యే స్పందించి ఫ్లెక్సీ పెట్టారు. వాస్తవంగా ఎన్నికల షెడ్యూల్ విడుదల కాగానే గతంలో లాగా పార్టీ కార్యకలాపాలు పార్టీ ఆఫీస్ లో నిర్వహించుకోవాలి అయితే కాంగ్రెస్ నేతలు మాత్రం ఎలాంటి సమావేశాలు పెట్టమంటూనే సమావేశం నిర్వహించడంతో ఎన్నికల సంఘం దృష్టికి పోయిందని తెలుస్తుంది.

## వాహన తనిఖీల్లో పట్టుబడ్డ నగదు..

- 3,03,000 రూపాయలు స్వాధీనం చేసుకున్న పోలీసులు...

**కోదాడ, మార్చి 20 (నినాదం న్యూస్)**
లోక్ సభ ఎన్నికల దృష్ట్యా పోలీసులు వాహన తనిఖీలు ముమ్మరం చేశారు. అంతరాష్ట్ర చెక్పోస్ట్ రామాపురం క్రాస్ రోడ్ వద్ద కోదాడ రూరల్ ఎస్సై అనిల్ రెడ్డి సిబ్బందితో కలిసి బుధవారం తనిఖీలు నిర్వహించారు .ఈ తనిఖీలలో భాగంగా విజయవాడ నుండి హైదరాబాద్ వెళ్ళు వాహనాల తనిఖీలలో మొత్తం 3,03,000 రూపాయల నగదును స్వాధీనం చేసినట్లుగా తెలిపారు. స్వాధీనం చేసుకున్నటువంటి నగదును ఎస్ ఎస్ టీం అధికారి వినయ్ కుమార్ కు అప్పగించినట్లుగా తెలిపారు.

# తిరుమలగిరి మున్సిపల్ చైర్‌పర్సన్‌పై నెగ్గిన అవిశ్వాసం

- ఎక్స్ అఫీషియల్ సభ్యులుగా తుంగతుర్తి ఎమ్మెల్యే సామేల్ హాజరు
- తిరుమలగిరి మున్సిపాలిటీ అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తా..
- మున్సిపాలిటీ లో జరిగిన అవినీతి పై విచారణ చేయిస్తా,,

**తుంగతుర్తి, మార్చి 20 (నినాదం న్యూస్)**
సూర్యాపేట జిల్లా తిరుమలగిరి మున్సిపల్ చైర్ పర్సన్ పోతరాజు రజిని పై సభ్యులు పెట్టిన అవిశ్వాసం పై పోలీసుల భారీ బందోబస్తు మధ్య జరగగ సభ్యులు పెట్టిన అవిశ్వాసం నెగ్గింది.బుదవారం పురపాలక సంఘం కార్యాలయంలో ఎన్నికల ప్రొసీడింగ్ అధికారి సూర్యాపేట ఆర్డీఓ వేణు మాధవ రావు సమక్షంలో ఈ కార్యక్రమం జరిగింది.ఎక్స్ అఫీషియల్ సభ్యులుగా తుంగతుర్తి శాసనసభ్యులు మండల సామేల్ హాజరయ్యారు.పురపాలక సంఘం లో 15 మంది సభ్యులు ఉండగా 12 మంది అవిశ్వాసం పై చేతులెత్తారు.అవిశ్వాసం నెగ్గినట్లు ఆర్డీఓ ప్రకటించారు.అవిశ్వాస తీర్మానం పూర్తయిన తర్వాత మున్సిపల్ కార్యాలయం ముందు కౌన్సిలర్లతో కలిసి తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు విజయసంకేతం చూపారు.అనంతరం ఎమ్మెల్యే మీడియా సమావేశంలో మాట్లాడుతూ తిరుమలగిరి మున్సిపాలిటీనీ అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని ఎమ్మెల్యే మందుల సామేలు అన్నారు.గత ప్రభుత్వ హయాంలో అవినీతి అక్రమాలకు అడ్డాగా ఉండేదని ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో తిరుమలగిరి మున్సిపాలిటీనీ అభివృద్ధి చేస్తానని గతంలో జరిగిన అవినీతి అక్రమాలను వెలికి తీస్తానని ఈ సందర్భంగా తెలిపారు.

**చైర్పర్సన్ ఎన్నిక విషయమై కలెక్టరుకు నివేదిస్తాం**

అవిశ్వాసంతో మున్సిపల్ చైర్ పర్సన్ పోతరాజు రజిని పదవి కోల్పోయినందున కొత్త చైర్మన్‌ని ఎన్నుకునే విషయమై కలెక్టర్‌కు నివేదిస్తామని సూర్యాపేట ఆర్డీఓ వేణు మాధవరావు తెలిపారు. కొత్త చైర్ పర్సన్ ఎన్నికయ్యే వరకు ఉన్నతాధికారులు ఒకరు ఇన్చార్జిగా నియమిస్తామన్నారు.



## ప్రలోభాలను నిరోధించి పారదర్శకంగా ఎన్నికలు నిర్వహించాలి

- జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్

**వనపర్తి జిల్లా ప్రతినిధి, మార్చి 20 (నినాదం న్యూస్)**
ఎన్నికల్లో ప్రలోభాలను నిరోధించి పారదర్శకంగా ఎన్నికలు నిర్వహించేందుకు ఎన్ఫోర్స్ మెంట్ బృందాలు పకడ్బందీగా నిఘా పెట్టాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో పోలీసు, వాణిజ్య పన్నులు, అబ్కారీ, ఆదాయ పన్నులు, ఇంటలిజెన్స్, బ్యాంకు శాఖల అధికారులతో ఎన్ఫోర్స్ మెంట్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఎన్నికల్లో ప్రలోభాలను అరికట్టేందుకు ఒక్కో శాఖ పరంగా చేయాల్సిన పనులు, వివిధ శాఖల మధ్య సమన్వయం పై దిశా నిర్దేశం చేశారు. అధికారులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని, ఓటర్లను ప్రలోభ పెట్టే ప్రయత్నాలను ఎప్పటి కప్పుడు పసికట్టి అరికట్టే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రలోభాలకు పాల్పడే వారి పై కేసులు బుక్ చేసేవిధంగా కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లాలో చేపడుతున్న నిఘా వివరాలపై శాఖల వారీగా కలెక్టర్ ఆరా తీశారు. పార్లమెంటు ఎన్నికల షెడ్యూల్ విడుదలైన నేపథ్యంలో అధికారులు విధుల్లో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. జిల్లాలో ఎక్కడా మద్యం, నగదు, మాదక ద్రవ్యాల అక్రమ రవాణా జరుగకుండా పటిష్ట నిఘా ఉంచాలని ఆదేశించారు. బెల్టు షాపులు, సారా దుకాణాలపై నిఘా ఉంచి చర్యలు తీసుకోవాలన్నారు. సరిహద్దు ప్రాంతాల్లోని చెక్‌పోస్టులో నిఘా కెమెరాలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఎఫ్ఎస్టీ, ఎస్ఎస్టీ, వీఎస్టీ తదితర అన్ని టీములు అప్రమత్తంగా ఉండి తనిఖీలు చేయాలని చెప్పారు. తప్పుడు సమాచారాన్ని, ఫేక్ న్యూస్ లను అరికట్టే దిశగా చర్యలు తీసుకోవాలని చెప్పారు. చెక్‌పోస్టుల్లో సీజ్ చేసిన వివరాలను ప్రతీరోజు పోర్టల్ అప్లోడ్ చేయాలని అదేశించారు. ఐటీ, వాణిజ్య పన్నులు, ట్రెజరీ సహా అన్ని విభాగాల అధికారులు ఎన్ఫోర్స్ మెంట్ ఏజెన్సీలతో సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ ఆదేశించారు. బ్యాంకుల్లో జరిగే లావాదేవీల పై గట్టి నిఘా పెట్టాలని అనుమానిత లావాదేవీలు, 10లక్షలకు మించిన లావాదేవీల పై నిఘా పెట్టాలని బ్యాంకర్లను సూచించారు. అనుమానాస్పద లావాదేవీల సమాచారాన్ని ఐటీ శాఖకు అందించాలని ఆదేశించారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళిని సమర్థవంతంగా అమలు చేసి ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్(స్థానిక సంస్థలు) సంచిత్ గంగ్వార్, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) యం. నగేష్, డీఎస్పీ వెంకటేశ్వర్లు, ఆర్డీవో పద్మావతి, డీటీవో, ఐటీ, పోస్టల్, అబ్కారీ, వాణిజ్య పన్నుల శాఖల అధికారులు పాల్గొన్నారు.




## నాలుగు ఇసుక ట్రాక్టర్లు పట్టివేత

**కోదాడ, మార్చి 20 (నినాదం న్యూస్)**
ఎటువంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తే ఉపేక్షించేది లేదని, కఠినమైన చర్యలు తీసుకుంటామని కోదాడ రూరల్ ఎస్సై అనిల్ రెడ్డి బుధవారం తెలిపారు. అనుమతులు, సరైన పత్రాలు లేకుండా దొంగతనంగా ఇసుకను తరలిస్తున్న నాలుగు ట్రాక్టర్లను కోదాడ మండలం మంగలి తండా గ్రామ శివారులో పట్టుకున్నట్లుగా ఎస్ఐ తెలిపారు. గ్రామ శివారులో గల పాలేరు వాగు నుండి కోదాడకు ఇసుకను తరలిస్తున్న క్రమంలో ట్రాక్టర్లను స్వాధీనం చేసుకోనీ, ట్రాక్టర్ డ్రైవర్ల పై ఓనర్లపై కేసు నమోదు చేసినట్లుగా తెలిపారు.

## సామాజిక సేవలో ఎన్ఎస్ఎస్ పాత్ర కీలకం

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి, మార్చి 20 (నినాదం న్యూస్)**



సామాజిక సేవా కార్యక్రమాలలో ఎన్ఎస్ఎస్ పాత్ర కిలకమని తెలంగాణ గురుకుల గిరిజన డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ సుక్క సునీల అన్నారు. బుధవారం గట్టికల్ గ్రామంలో 9 రోజుల ఎన్ ఎస్ ఎస్ క్యాంపు ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.... వాలంటీర్లు సమాజసేవ భావాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. ఎన్ఎస్ఎస్ క్యాంపు ద్వారా క్రమశిక్షణ పెంపొందించుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో గట్టీకల్ పంచాయతీ సెక్రెటరీ విజయ్ కుమార్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ రమ్య, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు స్వరూప రాణి, జగన్, వాలంటీర్లు పాల్గొన్నారు.

## పసుపు వ్యాపారుల సిండికేట్ వల్లనే ధర పెరిగింది

- రైతులకు మద్దతు ధరపై బిజెపి ఎందుకు మాట్లాడడం లేదు
- ఎంపీ అరవింద్ మాటలను నమ్మి రైతులు మోసపోవద్దు
- నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి

**నిజామాబాద్ ప్రతినిధి, మార్చి 20 (నినాదం న్యూస్)**
ఎన్నికల సమయంలో మరోమారు పసుపు రైతులను బీజేపీ మోసం చేసేందుకు ప్రయత్నం చేస్తుందని, ఎంపీ అరవింద్ మాటలను నమ్మవద్దని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి అన్నారు. బుధవారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో రూరల్ ఎమ్మెల్యే విలేకరులతో మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికలకు ముందు ప్రధాని మోడీ నిజామాబాద్ జిల్లాలో పసుపు బోర్డు ఏర్పాటు కేవలం ప్రకటనకే పరిమితమైందని, దానిని ఎక్కడ ఏర్పాటు చేశారు చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. మోదీ పసుపు బోర్డు ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటన చేసి ఆరు నెలలు గడిచిందని, ఇప్పటివరకు ఎలాంటి కార్యకలాపాలు మొదలు కాలేదన్నారు. రైతులను మోసం చేసేందుకే పసుపు ధరను ప్రకటిస్తున్నారని,బీజేపీ మాయమాటలను నమ్మవద్దని రైతులకు సూచించారు. బిజెపికి చిత్తశుద్ధి ఉంటే రైతులకు మద్దతు ధరపై ఎందుకు చట్టం చేయలేదని ప్రశ్నించారు. దేశంలో రైతులకు వ్యతిరేకంగా కార్పొరేట్లకు అనుకూలంగా బిజెపి ప్రభుత్వం ఉందని విమర్శించడం. రైతులకు వ్యతిరేకంగా తయారుచేసిన నల్ల చట్టాలను దేశంలో రైతులు వ్యతిరేకించడంతో వెనక్కి తీసుకున్న ప్రభుత్వం ఒక బిజెపికే దక్కిందని అన్నారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని ప్రజలు ఆదరిస్తారని అన్నారు. ఎంపీ అరవింద్ తన ఐదేళ్ల పదవి కాలంలో నిజామాబాద్ పార్లమెంట్ సెగ్మెంట్లో చేసిన అభివృద్ధి ఏమిటో చూపించాలని డిమాండ్ చేశారు. ఈ విలేకరుల సమావేశంలో రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తహెర్ బీన్ హొందన్, జిల్లా కిసాన్ కేతు ఆధ్యక్షులు ముప్పగంగారెడ్డి సీనియర్ నాయకులు మునిపల్లి సాయి రెడ్డి , శేఖర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.




## కర్ణవేదన వేడుకలకు హాజరైన చల్లా



**వరంగల్ జిల్లా ప్రతినిధి, మార్చి 20 (నా నినాదం న్యూస్)**
గ్రేటర్ వరంగల్ మున్సిపాలిటీ కార్పొరేషన్ పరిధిలో ని వరంగల్ 16వ డివిజన్ గరీబ్ నగర్‌కి చెందిన బిఆర్ఎస్ గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శి శివరాత్రి వసంత, నర్సింహులు ల కూతురు చిరంజీవి పూజిత ల కర్ణవేదన (చెవులు కుట్టుట కార్యక్రమం) వేడుకలకు హాజరై చల్లాకానుక అందజేసిన 16వ డివిజన్ కార్పొరేటర్ సుంకరి మనిషా శివకుమార్.ఈ కార్యక్రమంలో 16వ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు పోగుల సంజీవ, గ్రామ పార్టీ అధ్యక్షుడు మార్త రాజశేఖర్, నాయకులు బొజ్జం తిరుపతి,రాజారాం, రవి, సంపత్, కృష్ణ, రామకృష్ణ,శివ,సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## వడ్డీ వ్యాపారులపై పోలీసులు కఠిన చర్యలు తీసుకోవాలి

**నిజామాబాద్ ప్రతినిధి, మార్చి 20 (నినాదం న్యూస్)**
ప్రజల ఆర్థిక బలహీనతలను ఆసరాగా చేసుకొని నిజామాబాద్ జిల్లా కేంద్రంలో వడ్డీ వ్యాపారులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని బహుజన లెఫ్ట్ ఫ్రంట్-బిఎల్ఎఫ్ రాష్ట్ర కన్వీనర్ దండి వెంకట్ ఆరోపించారు. బుధవారం నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని బహుజన లెఫ్ట్ పార్టీ-బిఎల్ పి జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లా వడ్డీ వ్యాపారులపై పోలీసులు ఉక్కుపాదం మోపాలని డిమాండ్ చేశారు. దిగువ ఎగువ మధ్యతరగతి ప్రజలు తమ పిల్లల పెళ్లిళ్లు, చదువు, హాస్పిటల్ వైద్య ఖర్చుల కోసం తప్పనిసరి పరిస్థితుల్లో ప్రైవేట్ వడ్డీ వ్యాపారులను ఆశ్రయిస్తే అదే అదునుగా భావించిన వడ్డీ వ్యాపారుల కోట్ల విలువైన ఆస్తులను లక్షలకు సెల్ డిడ్ చేసుకో తీరా విలువైన ఆస్తులను కాజేయచేయడానికి ప్రయత్నాలు చేస్తున్నారని ఆరోపించారు. జిల్లా పోలీసు యంత్రాంగం వడ్డీ వ్యాపారులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.
ఈ విలేకరుల సమావేశంలో బిఎల్ పి జిల్లా కన్వీనర్ కె.మధు, నగర్ కన్వీనర్ టి.రాజు, నాయకులు గోవింద్ పాల్గొన్నారు.

# ఎన్నికల నిబంధనలను పాటించాలి

**జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్**

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, మార్చి 20 (నినాదం న్యూస్)**
ఎన్నికల నిబంధనల మేరకు ఎన్నికల కరపత్రాలు, ప్రచార సామాగ్రి ప్రింట్ చేయించి ఎన్నికల నిబంధనలు పాటించాలని జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) డేవిడ్, సంబంధిత అధికారులు, జిల్లాలోని ప్రింటింగ్ ప్రెస్ యజమానులతో కలిసి పార్లమెంటు ఎన్నికల నేపథ్యంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రజా ప్రాతినిధ్య చట్టం, 1951లోని సెక్షన్ 127-ఏ ప్రకారం కరపత్రముల, గోడ పత్రికల, పోస్టర్ల తదితర ప్రచురణల గురించి గల నిబంధనలు పాటించాలని, ఎన్నికల ప్రచారం గురించి ముద్రించే కర పత్రములు, గోడ పత్రికలు, పోస్టర్లు, ఫ్లెక్సీ తదితర ముద్రించే వాటిపై తప్పనిసరిగా ముద్రించే వారి పేరు (ప్రచురణ కర్త), చిరునామా, ప్రతుల సంఖ్య మరియు ప్రింటర్ పేరు వాటిపై వుండాలనీ పై వాటిని ముద్రించే ముందు ముద్రించే వ్యక్తి (ప్రచురణ కర్త) డిక్లరేషన్ రెండు ప్రతులను తనకు వ్యక్తిగతంగా తెలిసిన ఇద్దరు వ్యక్తుల సంతకములతో ప్రింటర్ కు ఇవ్వవలెనని, ముద్రణ అయిన తదుపరి అట్టి డిక్లరేషన్ ఒక ప్రతిని ముద్రించిన ప్రతితో యుక్తంగా రాష్ట్ర రాజధాని అయినచో ప్రధాన ఎన్నికల అధికారి, హైదరాబాద్ వారికి జిల్లా కేంద్రంలో ముద్రించబడినచో జిల్లా కలెక్టర్/ మెజిస్ట్రేట్ కు డిక్లరేషన్ ప్రతిని ముద్రించిన ప్రతితో సంయుక్తంగా సమర్పించాలని, ఏ రాజకీయ పార్టీ పోటీ చేసి అభ్యర్థి పై నిబంధనను ఉల్లంగించినచో 6మాసముల వరకు జైలుశిక్ష లేదా 2వేల రూపాయల వరకు జరిమానా లేదా రెండూను విధించబడునన్నారు. ప్రింట్ మీడియా ముఖ్యంగా వార్తా పత్రికలలో సరోగేట్ ప్రచురణలు అనగా ప్రత్యేకంగా ఒక రాజకీయ పార్టీలకు, అభ్యర్థులకు అనుకూలంగా వచ్చే వార్తా కథనాలు, సంపాదకీయాలు మొదలగు వాటిపై నిశిత పరిశీలన చేయుటకు భారత ఎన్నికల సంఘం సూచనలు జారీ చేయడం జరిగినది. ప్రజా ప్రాతినిధ్య చట్టము, 1951లోని సెక్షన్ 77(1) ప్రకారం పై అట్టి వార్తా కథనాల ద్వారా జరిగే ఖర్చునుకూడా రాజకీయ పార్టీల/పోటీ చేసే అభ్యర్థుల ఎన్నికల వ్యయ ఖాతాలో నమోదు చేయవలసి వుంటుందన్నారు. అభ్యర్థి యొక్క అనుమతి లేకుండా ప్రకటనల వార్తా కథనాలు ముద్రించడం ప్రజా ప్రాతినిధ్య చట్టం, 1951లోని సెక్షన్ 171హెచ్ ప్రకారం నిషేధమని ప్రింట్ మీడియా వారు ఎన్నికల ప్రచారానికి సంబంధించి ప్రత్యేకంగా ఏదేని అభ్యర్థి తరపున ప్రకటనలు ఇచ్చేందుకు గాను ముద్రించే వారి పేరు (ప్రచురణకర్త), మరియు ముద్రించిన ప్రకటన ప్రతిని సమర్పించాలని, జిల్లా స్థాయి మీడియా సర్టిఫికేషన్ మానిటరింగ్ కమిటీ (ఎంసీఎంసీ) జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్, ఆధ్వర్యంలో ఏర్పాటుచేయడం జరిగినదనీ ఇట్టి కమిటీ 13.04.2004 సుప్రీమ్ కోర్ట్ ఇచ్చిన ఉత్తర్వుల మరియు రాజ్యాంగంలోని ఆర్టికల్ 142 ప్రకారం ఏర్పాటు చేయడం జరిగినదని, ఈ కమిటీ ప్రింట్ మీడియాలో స్థానిక వార్తా పత్రికలు, మ్యాగజైన్లు, కరపత్రములు మరియు పోస్టర్లపై పర్యవేక్షణ వుంటుందన్నారు. అదే విధంగా ఎలక్ట్రానిక్ మీడియా అనగా రేడియో, ప్రైవేటు ఎఫ్ఎం, టీవీ చానెళ్ళు, కేబుల్ నెట్ వర్క్, సోషల్ మీడియా వాటిపై పర్యవేక్షణ వుంటుంది. ఎలక్ట్రానిక్ మీడియాకు సంబంధించి ప్రకటనలకు గాను ప్రసారం చేయబోయే వాటి వ్రాత ప్రతులు మరియు సిడి రెండు చొప్పున కమిటీకి ఆమోదం గురించి 72గంటల ముందు సమర్పించి అనుమతి తీసుకోవాలని అన్నారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జిల్లాలో అన్ని విభాగాల వారీగా ఎన్నికల సంఘం సూచనల ప్రకారం పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ సమీక్షా సమావేశంలో డిస్టిక్ ఎక్స్పెండిచర్ కమిటీ నోడల్ ఆఫీసర్ (డిసిఓ) వెంకటేశ్వర్లు, జడ్పీ డిప్యూటీ సీఈఓ నర్మదా, డిపిఆర్ఓ రాజేంద్రప్రసాద్, ప్రింటర్స్ వీరభద్రా చారి, యాకుబ్ రెడ్డి, రామకృష్ణ, నాగార్జున, రమేష్, రాజు, వివన్ చారి తదితరులు పాల్గొన్నారు.



# రైతులకు ఇచ్చిన హామీలన్నీ ఏమైనయ్..?

- గంభీరావుపేటలో నష్టపోయిన పంటలను పరిశీలించిన బండి సంజయ్



**కరీంనగర్, మార్చి 20 (నినాదం న్యూస్)**
ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ రైతులకిచ్చిన హామీలన్నీ ఎందుకు అమలు చేయడం లేదు పంట నష్టపోతే తక్షణమే నష్టపరిహారం అందేలా పంటల బీమా పథకాన్ని అమలు చేస్తామన్నరు. ఏమైంది? ప్రక్రుతి వైపరీత్యాల సమయంలో రైతులకు ఇన్ పుట్ సబ్సిడీ ఇస్తామన్నరు..ఏది రైతు భరోసా కింద రైతులు, కౌలు రైతులకు ఎకరాకు రూ.15 వేల సాయం అందిస్తమన్నరు. ఉపాధి హామీ పథకాన్ని వ్యవసాయ పంటలకు అనుసంధానిస్తామని హామీ ఇచ్చారు. రైతులు పండించిన పంటకు క్వింటాల్ కు 5 వందల రూపాయల బోనస్ ఇస్తామన్నరు రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ చేస్తామన్నరు. అధికారంలోకి వచ్చి 100 రోజులైంది. మరి ఏమైంది? వీటిలో ఒక్కటంటే ఒక్క హామీనైనా అమలు చేశారా? కాంగ్రెస్ పాలనకు, బీఆర్ఎస్ పాలనకు తేడా ఏముంది?" అంటూ బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్ రాష్ట్ర ప్రభుత్వంపై మండిపడ్డారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలోని ముస్తాబాద్, పోతుగల్, గంభీరావుపేట ప్రాంతాల్లో అకాల వర్షాలతో దెబ్బతిన్న పంట పొలాలను బండి సంజయ్ పరిశీలించారు. బాధిత రైతులతో మాట్లాడి పంట నష్టం వివరాలను అడిగి తెలుసుకున్నారు. అధైర్యపడొద్దని, ప్రభుత్వం నుండి సాయమందేలా క్రుషి చేస్తానని భరోసా ఇచ్చారు. అనంతరం ముస్తాబాద్, గంభీరావు పేటలో పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాణీ రుద్రమదేవి, స్థానిక నేతల్తో కలిసి మీడియాతో మాట్లాడంతోపాటు ప్రకటన విడుదల చేశారు. అందులోని ముఖ్యాంశాలిలా ఉన్నాయి. రాజన్న సిరిసిల్ల జిల్లాతోపాటు కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని అనేక గ్రామాల్లో వేలాది ఎకరాల పంట నష్టం జరిగినట్లు మా ద్రుష్టికి వచ్చింది. ఈ జిల్లాలోనే వందలాది ఎకరాల పంట నీళ్లపాలైంది. దురద్రుష్టమేంటంటే ప్రతి ఏటా అకాల వర్షాలు, వడగండ్ల వానలు, ప్రక్రుతి వైపరీత్యాలకు తోడు సకాలంలో పొలాలకు నీళ్లు వదలకపోవడంవల్ల రైతులు పంట నష్టపోతూనే ఉన్నరు.. కానీ గత పదేళ్లుగా రైతులకు నయాపైసా సాయం అందడం లేదు. అంచనాల పేరుతో, విచారణ, నివేదికల పేరుతో జాప్యం చేస్తున్నారే తప్ప సాయం అందించిన పాపాన పోలేదు. కేసీఆర్ పాలనలో రైతులను లక్షాధికారులను చేస్తామన్నరు. లక్ష రూపాయల రుణమాఫీ చేస్తామన్నరు. పంట నష్టపోతే వెంటనే ఎకరాకు 10 వేల ర్పూపాయల చొప్పున తక్షణ సాయం అందిస్తామ న్నారు. అధికారంలోకి రాకముందు కాంగ్రెస్ నేతలు రైతులకు అరచేతిలో స్వర్గం చూపిర్రు సాక్షాత్తు రాహుల్ గాంధీ వరంగల్ రైతు డిక్లరేషన్ లోకాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే రైతులకు 2 లక్షల రూపాయల రుణమాఫీ అమలు చేస్తానన్నడు. భూమి ఉన్న రైతులతోపాటు కౌలు రైతులకు కూడా రైతు భరోసా కింద ఏటా ఎకరానికి 15 వేల రూపాయల ఇస్తానన్నడు? అట్లాగే భూమిలేని ఉపాధి హామీ రైతు కూలీలకు ఏటా 12 వేల రూపాయల సాయం అందిస్తానన్నడు ఏమైంది.పంట నష్టపోయిన రైతులకు తక్షణ సాయంగా ఎకరాకు 20 వేలు అందించాలి. పంట నష్టం వివరాలను యుద్ద ప్రాతిపదికగా తెప్పించుకుని పూర్తిస్థాయి పరిహారం అందించాలి. పంటల బీమా పథకాన్ని ఆలస్యం లేకుండా వెంటనే అమల్లోకి తీసుకురావాలని కోరుతున్నాం.

## నేడు, రేపు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో మెగా క్యాంప్



**జమ్మికుంట, మార్చి 20 (నినాదం న్యూస్)**
జమ్మికుంట యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారు నేడు రేపు 21 , 22 తేదీల్లో యూనియన్ బ్యాంక్ ఆవరణలో మెగా క్యాంపు నిర్వహిస్తున్నట్లు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా జమ్మికుంట శాఖ మేనేజర్ బి దొర స్వామి నాయక్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ క్యాంపులో యూనియన్ బ్యాంకు లో ఖాత లేని వారికి జీరో బ్యాలెన్స్ ఖాత తెరువ బడునని, ప్రధానమంత్రి సురక్ష భీమయోజన , ప్రధానమంత్రి జీవన జ్యోతి భీమయోజన అటల్ పెన్షన్ యోజన స్కీం కింద నమోదు చేయబడునని ఆయన తెలిపారు.ఈ సదవకాశాన్ని, సౌకర్యాన్ని ప్రజలందరూ వినియోగించుకోవాలని ఆయన కోరారు.

## బిజిగిరి షరీఫ్ దర్గాలో మాజీ మంత్రి ఈటల జన్మదిన వేడుకలు



**జమ్మికుంట, మార్చి 20 (నినాదం న్యూస్)**
జమ్మికుంట మండలం బిజీగిర్ షరీఫ్ గ్రామంలోని హజ్రత్ సయ్యద్ ఇంకుషావలి దర్గాలో మాజీ మంత్రి ఈటెల రాజేందర్ జన్మదినం సందర్భంగా బుధవారం రోజున దర్గాలోని సమాధులకు చాదర్లు సమర్పించిన జమ్మికుంట ముస్లిం మైనార్టీ నాయకులు. మత గురువు మౌలానా యాసీన్ ప్రత్యేక ప్రార్ధనలు చేసినారు మైనార్టీ నాయకుడు మహమ్మద్ నసిరుద్దీన్ మాట్లాడుతూ,ఈటెల రాజేందర్ ఆయుఆరోగ్యం బాగుండాలని,రాబోయే పార్లమెంట్ ఎన్నికలలో మల్కాజ్ గిరి నియోజకవర్గం నుండి భారీ మెజార్టీతో ఈటెల రాజేందర్ గారు గెలవాలని దర్గాలో ప్రార్థించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ నాయకులు మొహమ్మద్ నసిరుద్దీన్, మహమ్మద్ అహ్మద్, మహమ్మద్ యాకూబ్, మొహమ్మద్ హబీబ్ తదితరులు పాల్గొన్నారు.

## ఇల్లందకుంట ఆలయంలో హుండీ లెక్కింపు



**జమ్మికుంట, మార్చి 20 (నినాదం న్యూస్)**
అపర భద్రాద్రిగా పేరుగాంచిన ఇల్లంతకుంట శ్రీసీతారామచంద్ర స్వామి దేవస్థానం లో బుధవారం రోజున హుండీ లెక్కింపు చేపట్టడం జరిగినది. ఆలయంలో ఏర్పాటు చేసిన13 హుండీల ద్వారా వచ్చిన మొత్తం ఆదాయం 4,04,434 రూపాయలు ఈ హుండీ లెక్కింపు కార్యక్రమం దేవాదాయ శాఖ పరిశీలకులు పి. సత్యనారాయణ ఆధ్వర్యంలో శ్రీరామ సేవా సమితి వారిచే జరిగినది. ఈ కార్యక్రమంలో కార్యనిర్వాణాధికారి కందుల సుధాకర్ అర్చకులు,సిబ్బంది పాల్గొన్నారు.

## ఫోటోగ్రఫీలో రాంబాబుకు రాష్ట్రస్థాయి అవార్డు

**జమ్మికుంట, మార్చి 20 (నినాదం న్యూస్)**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అటవీ శాఖ ఆధ్వర్యంలో, "కెమెరా ఐస్" పేరిట, హైదరాబాద్ కేబిఆర్ పార్కులో, బుధవారం రోజున నిర్వహించిన కార్యక్రమంలో, జమ్మికుంటకు చెందిన ఫోటో గ్రాఫర్ విజయగిరి రాంబాబు ద్వితీయ బహుమతి అందుకున్నారు. అటవీ సంపద, వన్యప్రాణులు, పక్షులు, తదితరాలను తన కెమెరాలో అద్భుతంగా నిక్షిప్తం చేసినందుకుగాను, ఈ అవార్డు ప్రధానం చేశారు. అటవీశాఖ ప్రిన్సిపల్ చీఫ్ కన్జర్వేటర్ ఎంసీపర్గెన్, కన్జర్వేటర్ ఎం శివాని డోగ్రా తదితరులు ఈ అవార్డు అందజేశారు. ఈ సందర్భంగా, పలువురు ఫోటోగ్రాఫర్ రాంబాబును అభినందించారు.

## పోలీస్ భద్రత పథకం నిధి అందజేత

**జగిత్యాల, మార్చి 20 (నినాదం న్యూస్)**



జగిత్యాల జిల్లా కథలాపూర్ పోలీస్ స్టేషన్ లో పని చేస్తూ అనారోగ్యంతో మృతి చెందిన హెడ్ కానిస్టేబుల్ షేక్ హబీబ్ కుటుంబానికి జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో పోలీస్ భద్రత పథకం కింద మంజూరు కాబడిన రూ.8,00,000 చెక్కును వారి కుటుంబ సభ్యులకు అందజేశారు.ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ హబీబ్ కుటుంబానికి పోలీస్ శాఖ తరుపున పూర్తి సహకారం అందిస్తూ వారి కుటుంబానికి భరోసా కల్పిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఏ ఎస్ పి శివం ఉపాధ్యాయ,బి సెక్షన్ సూపరిండెంట్ నయీం తదితరులు పాల్గొన్నారు.

## జమ్మికుంట సభ్యులకు జాతీయస్థాయి అవార్డులు

**జమ్మికుంట, మార్చి 20 (నినాదం న్యూస్)**
అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని మక్ష్ గ్లోబల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నేషనల్ అవార్డ్ సెలబ్రేషన్ 2024 రవీంద్ర భారతి హైదరాబాద్ లో నిర్వహించారు. దాదాపు సౌత్ రీజియన్ రాష్ట్రాల నుండి దాదాపు 30 మంది సభ్యులకు వివిధ రంగాల నుండి ప్రతిభ పురస్కారాలను అందుకున్నారు.ఈ వేదిక పై చేయూత్ ఫౌండేషన్ ఎన్.జి. ఓ సభ్యులకు గతంలో కరోనా కాలంలో వారు చేసిన ఉచిత మాస్కుల పంపిణీ,ఉచిత అన్నదానం, నిరు పేదలకు పళ్ళు,నిత్యావసరాల పంపిణీ, కరోనా రోగులకు ఉచిత మందుల పంపిణీ, కానిస్టేబుల్ మహిళా అభ్యర్థినులకు ఉచిత అల్పాహారం, టీ షర్ట్స్, స్పోర్ట్స్ మెటీరియల్ పంపిణీ,మహిళ ఉపాధి కల్పనకు ఉచిత కుట్టు శిక్షణ,మొదలగు కార్యక్రమాలు స్వచ్ఛందంగా నిర్వహించినందుకు గాను ఎన్.జి. ఓ వ్యవస్థాపకుడు దూడపాక శ్రీనివాస్ కు ఛత్రపతి శివాజీ మహారాజ్ సేవా పురస్కార్ అవార్డు, జమ్మికుంటకు చెందిన స్వచ్ఛంద సేవ సంస్థ సభ్యులు అభేద బాను, శిరీష లకు రాణి రుద్రమదేవి సేవా పురస్కార్ జాతీయస్థాయి అవార్డులు ముఖ్య అతిథులు ఐన రష్మి థాకూర్ మిస్ ఏసియా ఇంటర్నేషనల్ మిస్ ది ప్లానెట్, దాసరి పార్వతి సరిగమ సింగర్ జీ తెలుగు ఫేమ్, కల్పన పొన్నం యూ ట్యూభర్, రాజుగాడు మూవీ డైరెక్టర్ సంజనా రెడ్డి, ఏ పి



ఉమన్ కమిషన్ మెంబర్ రుకియా,మక్ష్ గ్లోబల్ ఫౌండేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ దినేష్ చెరిపెల్లి చేతుల మీదుగా అందుకున్నారు. రానున్న రోజుల్లో మరిన్ని సమాజానికి సేవలు చేయాలని వారు కోరుతూ షీల్డ్, ప్రశంసా పత్రం, శాలువాతో సత్కరించారు. ఈ సందర్భాన్ని ఉద్దేశించి జమ్మికుంట మున్సిపాలిటీ పరిధి లోనీ స్వచ్ఛంద సంస్థ సభ్యులకు జాతీయ స్థాయి అవార్డ్ రావడం పట్ల వివిధ సంఘాల నాయకులు,ప్రముఖులు, వ్యాపారవేత్తలు, రాజకీయ నాయకులు, సామాజిక వేత్తలు, యువకులు హర్షం వ్యక్తం చేశారు.

## మ్యాథ్స్ ఒలంపియాడ్‌లో జాతీయస్థాయి అత్యుత్తమ బహుమతులు

**కరీంనగర్, మార్చి 20 (నినాదం న్యూస్)**
విద్యార్థులకు మ్యాథ్స్ సైన్స్ చాలా కీలకమని వారికి పలు పోటీ పరీక్షలలో జయకేతనం సాధించడానికై తోడ్పాటు అందిస్తూందని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా వి. నరేందర్ రెడ్డి స్థానిక కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్లో పాఠశాలకు చెందిన విద్యార్థులు జాతీయ సైన్స్ మ్యాథ్స్ ఒలంపియాడ్‌లో అత్యుత్తమ బహుమతులు సాధించిన సందర్భంగా ఏర్పాటుచేసినటువంటి ప్రత్యేక అభినందన సభకు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, మ్యాథ్స్ సైన్స్లో అనేక విషయాలు ఉన్నాయని ఆ విషయాలను సులభంగా నేర్చుగోగల్గుతామని అభిప్రాయపడుతూ ప్రతి ఒక్కరు గణితం సైన్స్ శాస్త్రాలలో తెలుపబడిన నియమ నిబంధనలను సరిగ్గా పాటించి ముందంజలో ఉండడమే కాకుండా ఘనవిజయాలను చాలా సులభంగా సాధించాలని వారు ఆకాక్షించారు. పాఠశాల స్థాయిలో అత్యుత్తమ ప్రదర్శన కనబర్చిన విద్యార్థులను వివిధ స్థాయిలలో సంస్థల వారు నిర్వహిస్తున్న పలు పోటీ పరిక్షలకు ఎంపికచేయడం జరుగుతుందని అభిప్రాయపడుతూ ప్రతిఒక్కరు అన్ని




విధాలుగా అంశాలను సాధన చేసి పట్టు సాధించి ఆదర్శంగా ఉండాలని సూచించారు. ఈ క్రమంలో ప్రముఖ పోటీపరీక్షల సంస్థ అయిన క్వెస్ట్ ఒలంపియాడ్ వారు నిర్వహించిన జాతీయ విజేతలకు పుష్పగుచ్చాలతో పాటు మెమెంటోలను అందజేసి భవిష్యత్తులో నిర్వహించబోయే మరిన్ని బహుమతులు సాధించి ప్రతిభను పెంపొందించుకోవాలని ఆకాక్షించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

**కరీంనగర్, మార్చి 20 (నినాదం న్యూస్)**
కరీంనగర్ జిల్లాలోవడగళ్ల వానల వల్ల పంట నష్టపోయిన రైతాంగాన్ని ప్రభుత్వం ఎకరాకు 25 వేల రూపాయల చొప్పున ఇచ్చి వెంటనే ఆదుకోవాలని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఏఐకేఎస్ జిల్లా సహాయ కార్యదర్శిపైడిపల్లి రాజు ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని కోరారు.ఈ సందర్భంగా పైడిపల్లి రాజు మాట్లాడుతూ వేలాది ఎకరాల పంటలు నష్టపోయాయని వడగళ్ల వాన రైతన్నను తీవ్ర ఆందోళన గురి చేసిందని ఆయన అన్నారు.వరి. మామిడి, బత్తాయి తోటలు పూర్తిగా దెబ్బతిన్నాయని పంట చేతికి వచ్చిన రైతన్నకు వడగండ్ల వాన కడగండ్లు చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు.వాన బీభత్సం వల్ల పండ్లు ఎక్కడ పడితే అక్కడ పడి చేతికి వచ్చిన పంట పూర్తిగా నాశనం అయిందని ఆందోళన వ్యక్తం చేశారు.



యాసంగిలో సాగుచేసిన జొన్న, మొక్కజొన్న నష్టం జరిగిందని ఇప్పటికే చేతికి వచ్చిన జొన్న, మొక్కజొన్న పంటల మార్పిడికి ఈ వర్షాలు ఇబ్బందికరంగా మారాయని ఆయన వాపోయారు.పంట నష్టపోయిన ప్రాంతాల్లో వ్యవసాయ శాఖ అధికారులు నష్ట అంచనాలు వేసి ప్రభుత్వానికి పంపించాలని పేర్కొన్నారు.ఈ సీజన్ లో రైతు బీమా పథకం లేకపోవడం వల్ల రైతన్నకు తీవ్ర నష్టం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామాల్లో కరెంటు తీగలు పడి చాలా చోట్ల విద్యుత్ అంతరాయం ఏర్పడుతుందని విద్యుత్ అధికారులు త్వరితగతిన పనులు పూర్తి చేయాలన్నారు. నష్టపోయిన ప్రతి ఎకరాకు 25 వేల చొప్పున నష్ట పరిహారం చెల్లించి రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఏఐకేఎస్ డిమాండ్ చేస్తుందని పైడిపల్లి రాజు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.

## శ్రీదాసాంజనేయ స్వామి ఆలయ బోను పూజలు పాల్గొన్న ఛైర్‌పర్సన్



**జగిత్యాల, మార్చి 20 (నినాదం న్యూస్)**
ఉప్పరిపేట పద్మనాయక వెలమ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో శ్రీదాసాంజనేయ స్వామీ దేవాలయం భూమి పూజ, శంకుస్థాపన మహెూత్సవం కార్యక్రమంను నిర్వహించగా, జగిత్యాల మున్సిపల్ చైర్పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్, మాజీ మున్సిపల్ చైర్మన్ గిరి నాగభూషణం, మాజీ మున్సిపల్ చైర్పర్సన్ టి. విజయ లక్ష్మి దేవేందర్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నాయకులను పద్మనాయక వెలమ సంక్షేమ సంఘం సభ్యులు సన్మానించారు. వారి వెంట కౌన్సిలర్ నక్క జీవన్ మరియు మాజీ కౌన్సిలర్ అల్లాల సరిత తదితరులు పాల్గొన్నారు.

## సోషల్ వెల్ఫేర్ గురుకుల బాలిక పాఠశాలలో విద్యార్థులకు భద్రత లేదు

- పీడీఎస్‌యూ ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు అంగిడి కుమార్



**జమ్మికుంట, మార్చి 20 (నినాదం న్యూస్)**
జమ్మికుంట మండలంలోని గంగపల్లి గ్రామంలో గల సోషల్ వెల్ఫేర్ బాలికల గురుకుల పాఠశాలను బుధవారం పిడిఎస్యు ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు అంగడి కుమార్ సందర్శించి ప్రమాద వివరాలను అడిగి తెలుసుకున్నారు. పూర్తిగా భవనము నిబంధనలకు విరుద్ధంగా ఉండడం వలన విద్యార్థులకు చాలా ఇబ్బందులు కలుగుతున్నాయని వర్షం నీరు రావడం వలన దుర్వాసన వచ్చి విద్యార్థులు అనారోగ్యాలకు కూడా గురి కావడం జరుగుతుందన్నారు. వంటగది నుంచి భోజనం తినే క్రమంలో విద్యార్థులు వెళ్లే మార్గంలో ఎండ తీవ్రత వల్ల విద్యార్థులకు వడదెబ్బ తాకే అవకాశం ఉందని తెలిపారు. విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా క్యాట్ రింగ్ సిబ్బందిని భర్తీ చేయాలని విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా మరుగుదొడ్లను పెంచాలని అన్నారు. విద్యుత్ తీగలు కూడా కింద వేలాడుతూఉన్నాయని కరెంట్ షాక్ వచ్చే అవకాశాలు ఉన్నాయని వాటిని సేఫ్టీ విధానంలో అమర్చాలని సూచించారు.సీసీ కెమెరాలు కూడా పనిచేయడం లేదని వెంటనే వాటిని మరమ్మతులు చేయించాలన్నారు. సోషల్ వెల్ఫేర్ గురుకుల పాఠశాలకు సొసైటీ కి సంబంధించిన అధికారులు ఆ యొక్క భవనాన్ని ఖాళీ చేసి అన్ని మౌలిక వసతులు ఉన్నటువంటి భవనానికి మార్చాలని సొంత భవనాన్ని నిర్మించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు .లేని యెడల ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పి డి ఎస్ యు నాయకులు గుజ్జుల అశోక్ తదితరులు పాల్గొన్నారు.


# జనహృదయనేత ఈటలకు జన్మదిన శుభాకాంక్షల వెల్లువ

- అధికారం ఉన్న లేకున్నా అభిమానం ఆయన సొంతం

**జమ్మికుంట, మార్చి 20 (నినాదం న్యూస్)**
హుజురాబాద్ మాజీ శాసనసభ్యులు మాజీ మంత్రి బిజెపి జాతీయ కార్యవర్గ నాయకులు నియోజకవర్గ ప్రజల అభిమాన నాయకుడు ఈటల రాజేందర్ జన్మదిన వేడుకలను నియోజకవర్గంలోనూ అటు హైదరాబాదులో నూ కార్యకర్తలు నాయకుల సమక్షంలో ఘనంగా జరిగాయి. ఈటెల రాజేందర్ ఈయన రాష్ట్రవ్యాప్తంగా నే కాకుండా దేశవ్యాప్తంగా గుర్తింపు పొందిన నాయకుడు. నాయకుడు అనే వ్యక్తి జనం గుండెల్లోంచి వచ్చిండు అనడానికి నిదర్శనమే ఈటల రాజేందర్. ఈటల రాజేందర్ అధికారంలో ఉన్న లేకున్నా పదవి ఉన్న లేకున్నా జనం గుండెల్లో మాత్రం ఎప్పటికీ ఉంటాడు అనేది అక్షర సత్యం. మొన్న జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో హుజరాబాద్ నియోజకవర్గం నుండి ఎమ్మెల్యే గా పోటీ చేసి ఓడిపోయినప్పటికీ నియోజకవర్గ ప్రజల గుండెల్లో మాత్రం గూడు కట్టుకొని ఉన్నారు. ఈటల రాజేందర్ నియోజకవర్గానికి వస్తున్నాడు అంటే ఆయన అభిమానులు కార్యకర్తలు నాయకులు వందలాదిగా తరలివచ్చి ఆయన చుట్టూ ఉండటం కనిపిస్తుంది అలాంటి నేత పుట్టినరోజు సందర్భంగా హుజరాబాద్ నియోజకవర్గం లోనే కాకుండా హైదరాబాద్ లో గల తన నివాసం లో ఈటెల జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. అభిమానం అనేది జనం గుండెల్లో నుండి వస్తుంది అనడానికి ఇదే నిదర్శనం ఆయన ఓటమి



చెందినప్పటికీ నియోజకవర్గంలో ఎవరికి ఏ ఆపద వచ్చినా నేను ఉన్నాను అంటూ తన అనుచర వర్గాన్ని పంపిస్తూ తాను వస్తు అతని నమ్ముకున్న వారికి అండగా నిలవడం ఈటల రాజేందర్ కే సాధ్యం. ఒకసారి ఈటెల ను ఓడించి నియోజకవర్గ ప్రజలు తాము చేసిన పొరపాటుకు బాధపడుతున్న క్షణాలు అన్ని ఇన్ని కావు. తాను ఓటమి చెందిన నిరుత్సాహపడకుండా తనను నమ్ముకున్న ప్రజల కొరకు పనిచేసే గొప్ప నాయకుడు ఈటల. అలాంటి నాయకుడు నిండు నూరేళ్లు సుఖ సంతోషాలతో జీవించాలని ప్రజలకు మరింత సేవ చేయాలని రాబోయే రోజుల్లో మరిన్ని ఉన్నతమైన పదవులు పొందాలని స్థానిక నేతలు రక్తదానం అనాధాశ్రమం లో వృద్ధాశ్రమంలో పండ్లు పాలు మిఠాయిలు పంచిపెట్టి వారికి శుభాకాంక్షలు తెలిపారు. అభిమానం అనేది డబ్బులు ఇస్తే రాదని



ప్రజలు ప్రేమిస్తే వస్తుందని ఈటలను ప్రేమించినంతగా ప్రజలు ఏ నాయకుడిని ఇంతలా ప్రేమించి ఆశీర్వదించిన సందర్భాలు లేవని పలువురు రాజకీయ విశ్లేషకులు అంటున్నారు. ఈటల జన్మదినం సందర్భంగా అతని అభిమానులు పసునూటి శివ నాగరాజు గుర్రం పరశురాములు ఎర్ర వెంకటేష్ తన అభిమాన నేత కొరకు రక్తదానం చేసి అనాధాశ్రమంలో పాలు పంపిణీ చేశారు. ఈటల రాజేందర్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన వారిలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు ఎర్రబెల్లి సంపత్ రావు జమ్మికుంట జడ్పిటిసి డాక్టర్ శ్రీరామ్ జమ్మికుంట మాజీ సర్పంచ్ ఎర్రం రాజు సురేందర్ రాజు ఇల్లంతకుంట బిజెపి మండల అధ్యక్షుడు తిరుపతిరెడ్డి చేల్పూరు మాజీ సర్పంచ్ మహేందర్ గౌడ్ పంజాల వెంకన్న బింగి కరుణాకర్ అరవింద్ దేశిని రజనీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# చర్మం ప్రకాశవంతంగా..



**చాలా మంది చర్మంపై నల్ల మచ్చల సమస్యతో బాధపడుతుంటారు. ముఖ్యంగా కొందరు అండర్ ఆర్మ్ సమస్యతో బాధపడుతుంటారు. దీని వల్ల తమకు ఇష్టమైన దుస్తులు ధరించేందుకు వెనుకాడతారు..ఈ సమస్య నుంచి బయటపడేందుకు మార్కెట్లో వివిధ రకాల ఉత్పత్తులు అందుబాటులో ఉన్నాయి. చంకల కింద నలుపు రంగును తగ్గించడానికి వీటిని ఉపయోగిస్తారు. కానీ కొన్నిసార్లు ఇవి త్వరగా లాభాన్ని ఇవ్వవు. అయితే ఇక్కడ ఇచ్చిన కొన్ని హెూం రెమెడీస్ పాటిస్తే సమస్య తగ్గుతుంది.**

### అండర్ ఆర్మ్స్ నలుపుకు కారణాలు:

**హైపర్పిగ్మెంటేషన్:** చర్మం సాధారణం కంటే ఎక్కువ మెలనిన్ ఉత్పత్తి చేసినప్పుడు అండర్ ఆర్మ్ నలుపు సమస్య సంభవిస్తుంది. ఇది సూర్యరశ్మి, గర్భధారణ లేదా హార్మోన్ల మార్పుల వల్ల కూడా సంభవించవచ్చు.

**రాపిడి :** ఇది చర్మాన్ని రుద్దడం లేదా చికాకు కలిగించే బట్టలు లేదా డియోడరెంట్‌ల వల్ల కూడా సంభవించవచ్చు.

**డీహైడ్రేషన్:** చర్మం తగినంతగా హైడ్రేట్ కానప్పుడు ఇది జరుగుతుంది.

**షేవింగ్ లేదా వ్యాక్సింగ్:** షేవింగ్ లేదా వ్యాక్సింగ్ క్రీమ్ చర్మం నల్లబడటానికి కారణమవుతుంది.

**చర్మ వ్యాధులు:** తామర లేదా అకాంథోసిస్ నిగ్రా వంటి కొన్ని చర్మ పరిస్థితులు చంకలు నల్లబడటానికి కారణమవుతాయి.

మీకు కూడా అండర్ ఆర్మ్ నల్లగా ఉంటే దానిని తగ్గించుకోవటం కూడా సులువే. అందుకో ఏం చేయాలంటే..


**హైడ్రేటెడ్ గా ఉండండి:** పుష్కలంగా నీరు త్రాగండి. మీ చర్మాన్ని ఎల్లప్పుడూ తేమగా ఉంచుకోండి.

**దుస్తులు :** వదులుగా ఉండే దుస్తులు ధరించండి. చంకలో కొందరికీ చెమటవాసన వస్తుంటుంది.. అలాంటి వారు తేలికపాటి పర్ఫ్యూమ్‌లను ఉపయోగించండి.

**ఎక్స్‌ఫోలియేట్:** వారానికి ఒకటి లేదా రెండుసార్లు ఎక్స్‌ఫోలియేట్‌తో మీ అండర్ ఆర్మ్స్ ఎక్స్‌ఫోలియేట్ చేయండి.

### స్కిన్ టోన్ మెరుగుపరచడంలో

1. **ఎక్స్‌ఫోలియేట్:** అండర్ ఆర్మ్ స్కిన్ ఎక్స్‌ని వారానికి రెండుసార్లు సున్నితమైన స్క్రబ్‌తో ఎక్స్‌ఫోలియేట్ చేయడం వల్ల చర్మం ప్రకాశవంతంగా మారుతుంది. చనిపోయిన చర్మ కణాలను తొలగిస్తుంది. చక్కెర, ఉప్పు లేదా బాదం పొడి వంటి సహజ పదార్థాలతో చేసిన స్క్రబ్‌లను ఉపయోగించండి. చర్మాన్ని ఎక్కువగా రుద్దకుండా జాగ్రత్త మర్ధన చేసుకోవాలి.



2. **నిమ్మరసం లేదా పెరుగు ఉపయోగించండి :** నిమ్మరసం లేదా పెరుగులో ఉండే సహజ ఆమ్లాలు చర్మాన్ని కాంతివంతం చేసి మచ్చలను తగ్గించడంలో సహాయపడతాయి. దాని కోసం, నిమ్మరసం లేదా పెరుగును నేరుగా అండర్ ఆర్మ్ స్కిన్‌పై అప్లై చేసి 15-20 నిమిషాలు అలాగే ఉంచండి. తర్వాత గోరువెచ్చని నీటితో కడగాలి.

3. **బేకింగ్ సోడా ఉపయోగించండి:** బేకింగ్ సోడాను నీటితో కలిపి పేస్ట్ లా చేసి, అండర్ ఆర్మ్ స్కిన్ మీద అప్లై చేయండి. 15-20 నిమిషాలు అలాగే ఉంచి, ఆపై గోరువెచ్చని నీటితో శుభ్రం చేసుకోండి.

అవని



# తులసి నీళ్లు తాగితే ..

**ఆయుర్వేదంలో తులసి ప్రత్యేక ప్రముఖ్యతను కలిగి ఉంది. ఆయుర్వేద మందులలో తులసిని చాలా రకాలుగా ఉపయోగిస్తారు. తులసిలో అనేక ఔషధ గుణాలు ఉన్నాయి.మొత్తం ఆరోగ్యానికి మేలు చేస్తుంది. యాంటీ ఆక్సిడెంట్, యాంటీమైక్రోబయల్ లక్షణాలు నిండివున్న తులసి రోగనిరోధక వ్యవస్థను పునరుద్ధరించడానికి, ఇన్ఫెక్షన్లతో పోరాడటానికి సహాయపడుతుంది. ఈ వేడి సీజన్‌లో తులసి నీటిని తాగడం వల్ల అద్భుతమైన ప్రయోజనాలు ఉన్నాయంటున్నారు ఆరోగ్య నిపుణులు.**

తులసి ఆకులను రాత్రంతా నీటిలో నానబెట్టి ఉదయాన్నే ఖాళీ కడుపుతో తీసుకోవాలని సూచిస్తున్నారు. తులసిలో అడాప్టోజెనిక్ గుణాలు ఉన్నాయి. అంటే శరీరం ఒత్తిడిని ఎదుర్కోవటానికి తులసి నీరు సహాయపడుతుంది.



### తులసీ నీటి ఉపయోగాలేంటో..

ఖాళీ కడుపుతో తులసి నీటిని తాగడం వల్ల జీర్ణ సమస్యలు, కడుపునొప్పి, గ్యాస్, అసిడిటీ వంటి అసౌకర్యాల నుండి ఉపశమనం పొందవచ్చు. ఈ పానీయం శరీరాన్ని శుభ్రపరచడంలో, ఆరోగ్యకరమైన జీర్ణ ప్రక్రియను ప్రారంభించడంలో సహాయపడుతుంది. దాని యాంటీ ఇన్ఫ్లమేటరీ, యాంటీమైక్రోబయల్ లక్షణాలతో, తులసి నీరు దగ్గు మరియు జలుబు లక్షణాలను తగ్గించడంలో సహాయపడుతుంది. శ్వాసకోశ ఆరోగ్యాన్ని సమర్థవంతంగా బలోపేతం చేస్తుంది. తులసి ఆకులు సహజమైన డిటాక్సిఫైయర్. ఉదయాన్నే పరగడుపున తులసి నీటిని తాగడం వల్ల డిటాక్సిఫికేషన్ జరుగుతుంది. అంతేకాదు, ఉదయాన్నే ఖాళీ కడుపుతో తులసి నీటిని తాగడం వల్ల శరీరంలోని టాక్సిన్స్, క్రిములు బయటకు వెళ్లిపోతాయి. జీర్ణ సంబంధ వ్యాధులు దూరంగా ఉంటాయి. తులసి నీటిని తాగడం వల్ల చర్మ ఆరోగ్యానికి కూడా సహాయపడుతుంది. ఇందులోని యాంటీ బాక్టీరియల్, యాంటీ ఫంగల్ లక్షణాలు చర్మ పరిస్థితులకు చికిత్స చేయడానికి ఉపయోగపడతాయి. తులసి నీటిని తాగడం వల్ల చర్మం కాంతివంతంగా మారుతుంది. తులసి నీరు కార్టిసాల్ హార్మోన్ స్థాయిలను నిర్వహించడానికి సహాయపడుతుందని కొన్ని అధ్యయనాలు సూచిస్తున్నాయి. ఇది శరీరంలో ఒత్తిడిని కలిగించే ఒత్తిడి హార్మోన్ అని కూడా పిలుస్తారు. తులసి నీటిని తాగడం వల్ల కార్టిసాల్ స్థాయిలు తగ్గుతాయి. మీరు ఒత్తిడి లేకుండా ఉండేందుకు సహాయపడుతుంది.

Business

నినాదం మార్కెట్

# ఆ బ్యాంకులో 8.5 శాతం వడ్డీ ఆఫర్

**ఫిక్స్‌డ్ డిపాజిట్లు (ఎఫ్‌డీ) ఫైనాన్స్‌లో అత్యంత సురక్షితమైన పొదుపు విధానాలలో ఒకటిగా పరిగణిస్తున్నారు. ఇది నిర్దిష్ట కాల వ్యవధిలో హామీ ఇచ్చిన రాబడిని కూడా అందిస్తుంది.**




ఇటీవల అనేక స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్‌లు (ఎస్ఎఫ్‌బీలు) సాధారణ పౌరులు, సీనియర్ సిటిజన్‌ల అవసరాలకు అనుగుణంగా ఎఫ్‌డీలపై తమ వడ్డీ రేట్లను సవరించాయి. అలాంటి అనేక ఎస్ఎఫ్‌బీల్లో ఉజ్జీవన్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ కూడా తమ ఫిక్స్‌డ్ డిపాజిట్లపై (ఎఫ్‌డీ) వడ్డీ రేట్లలో గణనీయమైన సవరణలు చేసింది. వడ్డీ రేట్ల సవరణ తర్వాత ఉజ్జీవన్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ ఇప్పుడు సాధారణ కస్టమర్లకు 3.75 శాతం నుండి 8.50 శాతం మధ్య వడ్డీ రేటును అందిస్తోంది. ఈ తాజా పెంపు గురించి వివరాలను తెలుసుకుందాం.

ఉజ్జీవన్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ 15 నెలల కాలవ్యవధిలో అత్యధిక రేటు 8.50 శాతంగా ఉంది. సీనియర్ సిటిజన్లకు అదే పదవీకాలంపై అత్యధిక వడ్డీ రేటు 9 శాతం అందిస్తుంది. సవరించిన నోటిఫికేషన్ ప్రకారం కొత్త వడ్డీ రేట్లు మార్చి 7 నుండి అమలులోకి వచ్చాయి. సవరించిన రేట్ల ప్రకారం బ్యాంక్ ఇప్పుడు 15 నెలల్లో మెచ్యూర్ అయ్యే రూ. 2 కోట్ల లోపు టర్మ్ డిపాజిట్లపై 8.50 శాతం ఇస్తుండగా 15 నెలల్లో మెచ్యూర్ అయ్యే వాటిపై 8.25 శాతం, 1 రోజు నుంచి 560 వరకు బ్యాంక్ ఆఫర్ చేస్తుంది. అంతే కాకుండా, 991 రోజుల నుంచి 60 నెలల వరకు చెల్లించాల్సిన డిపాజిట్లపై వడ్డీ రేటు ఇప్పుడు 7.20 శాతంగా అందిస్తుంది. అయితే 60 నెలలు, 1 రోజు నుంచి 120 నెలల వరకు మెచ్యూర్ అయ్యే డిపాజిట్లపై వడ్డీ రేటు ఇప్పుడు 6.50 శాతంగా ఉంటుంది.

60 సంవత్సరాలు లేదా అంతకంటే ఎక్కువ వయస్సు ఉన్న వ్యక్తులు బ్యాంక్ నుంచి అదనపు ప్రయోజనాలను కూడా పొందుతారు. బ్యాంకుకు సంబంధించిన ఆన్‌లైన్ ఎఫ్‌డీని ఉపయోగించే సీనియర్ సిటిజన్‌లకు అదనంగా 0.50 శాతం వడ్డీ రేటు లభిస్తుంది. ఉజ్జీవన్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ బహుళ వడ్డీ చెల్లింపు ఎంపికను కూడా కలిగి ఉంది. బ్యాంక్ ప్రకారం రూ. 1 కోటి కంటే ఎక్కువ నుంచి రూ. 2 కోట్ల కంటే తక్కువ డిపాజిట్లు ప్లాటినా ఎఫ్‌డీ అందించే 0.20 శాతం అదనపు వడ్డీ రేటుకు మాత్రమే అర్హులు. ఉజ్జీవన్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్‌లో అందుబాటులో ఉన్న వడ్డీ చెల్లింపు ఎంపికలు నెలవారీ, త్రైమాసిక, మెచ్యూరిటీ ప్రాతిపదికన ఉంటాయి. అంతేకాకుండా ఉజ్జీవన్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ మరో రెండు స్మాల్ ఫైనాన్స్ బ్యాంకులు, శివాలిక్ బ్యాంక్, సూర్యోదయ్ బ్యాంక్ కూడా ఇటీవలే ఎఫ్‌డీపై వడ్డీ రేట్లను సవరించాయి.

### ఆడి నుంచి కొత్త ఎలక్ట్రిక్ కారు..

# ఒక్కసారి ఛార్జింగ్‌తో 625 కిలోమీటర్లు

**ఆడి కొత్త ఎలక్ట్రిక్ కారును మార్కెట్‌లోకి తీసుకువస్తోంది. ఆడి కొత్త ఎట్రాన్ ఎస్‌యూవీని మార్కెట్లో లాంచ్ చేసింది కంపెనీ. ఈ ఎలక్ట్రిక్ కారు ప్రీమియం ప్లాట్‌ఫాం ఎలక్ట్రిక్ ఆర్కిటెక్చర్‌పై తయారు చేసింది కంపెనీ.ఇది 800-వోల్ట్ సిస్టమ్‌కు నిలుస్తుంది. ఈ ఎలక్ట్రిక్ వెహికల్ ధర, ఫీచర్స్ వివరాలు తెలుసుకుందాం.**





ఆడి కొత్త ఎలక్ట్రిక్ కారు రెండు వేరియంట్లలో విడుదల కానుంది. వాటిలో ఒకటి Q6 ఇ-ట్రాన్, మరొకటి SQ6 ఇ-ట్రాన్ మోడల్. ఈ రెండు మోడళ్లు కూడా100 kWh బ్యాటరీ ప్యాక్‌తో రానున్నాయి. ఒకసారి పూర్తిగా ఛార్జ్ చేస్తే 625 కి.మీల దూరం ప్రయాణిం చవచ్చు. రెండు మోడళ్ల పవర్ అవుట్‌పుట్ 382 bhp / 483 bhp. కొత్త Q6 ఇ-ట్రాన్ పొడవు 4771 mm, వెడల్పు 1993 mm, ఎత్తు 1648 mm, వీల్‌బేస్ 2899 mm. ముందు భాగంలో, ఫాక్స్ డిఫ్యూజర్, పెద్ద ఎయిర్ ఇన్‌టేక్‌లు కారుకు చక్కని రూపాన్ని అందిస్తాయి. కారులో ఎల్ఈడీ లైట్ క్లస్టర్, వెనుక భాగంలో ఎల్ఈడీ లైట్ బార్ ఉన్నాయి. ఈ లగ్జరీ ఎలక్ట్రిక్ కారులో 11.9-అంగుళాల డిజిటల్ ఇన్‌స్ట్రుమెంట్ క్లస్టర్, 14.5-అంగుళాల టచ్‌స్క్రీన్ ఉన్నాయి. ఇది కాకుండా ఫ్రంట్ ప్యాసింజర్ కోసం ప్రత్యేక 10.9-అంగుళాల డిస్ప్లే అందుబాటులో ఉంది. ఈ కారులో హెడ్-అప్ డిస్‌ప్లే, కనెక్ట్ చేయబడిన టెక్నాలజీ, రీసైకిల్ మెటీరియల్స్‌తో తయారీతో పెద్ద క్యాబిన్, 22-స్పీకర్ ఆడియో సిస్టమ్ ఉన్నాయి. క్యూ6 ఇ-ట్రాన్ ఎలక్ట్రిక్ కారు స్టాండర్డ్ మోడ్‌లో కేవలం 5.9 సెకన్లలో 0 నుండి 100 కిమీ వేగాన్ని అందుకోగలదని ఆడి పేర్కొంది. SQ6 వేరియంట్ కేవలం 4.2 సెకన్లలో 0-100 కిమీ/గం నుండి వేగాన్ని అందుకోగలదు.

# స్వల్పంగా పెరిగిన పసిడి ధరలు..



దేశంలో బంగారం ధరలు మిన్నంటుతున్నాయి. ఒకరోజు ఉన్న ధర మరోరోజు కొనసాగడంలేదు. పసిడి కొనాలనుకునేవారికి చుక్కలు చూపిస్తోంది. ధరలు తగ్గుతాయని ఎదురు చూస్తున్న వారికి నిరాశే ఎదురవుతోంది.

ఈరోజు హైదరాబాద్ మార్కెట్లో బంగారం ధరలు ఇలా ఉన్నాయి. తెలుగు రాష్ట్రాల్లోని హైదరాబాద్, విజయవాడ ప్రాంతాల్లో 24 క్యారెట్ల ప్యూర్ పసిడి ధర రూ. 66,340 గా కొనసాగుతోంది. ఇక 22 క్యారెట్ ఆర్నమెంట్ బంగారం ధర విషయానికొస్తే రూ. 60,810 కు చేరింది. అలాగే వెండి ధరలు కూడా పెరిగాయి. హైదరాబాద్ మార్కెట్లో కిలో వెండి ధర రూ. 80,400 కు చేరింది.

ముంబైలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 66,340గా ఉంది. అదే 22 క్యారెట్ల విషయానికొస్తే 10 గ్రాములు 60,810 కి చేరింది. వెండి విషయానికి వస్తే కిలో వెండి రూ. 77,400 నిన్నటి కంటే కిలోపై రూ. 100 పెరిగింది.

చెన్నైలో 24 క్యారెట్ల 10 గ్రాముల పసిడి ధర రూ. 66,940గా ఉంది. అదే 22 క్యారెట్ల విషయానికొస్తే 10 గ్రాముల ధర రూ. 61,360 వద్ద కొనసాగుతోంది. కిలో వెండి ధర రూ. 80,400కు చేరింది. నిన్నటి ధరలతో పోలిస్తే రూ. 100 పెరిగింది.

# టీవీఎస్ ఐక్యూబ్‌కు పోటీగా మార్కెట్‌లోకి..



ఆధునిక స్కూటర్ అయినప్పటికీ క్లారా ఎస్ కొంచెం రెట్రో డిజైన్ థీమ్‌తో వస్తుంది.. ఆప్రాన్ కోసం డ్యూయల్-టోన్ థీమ్ హెడ్ ల్యాంప్ ఎల్ఈడీతో వస్తుంది. విన్‌ఫాస్ట్ క్లారా ఎస్ ఎలక్ట్రిక్ స్కూటర్‌ను ఐదు పెయింట్ రంగుల్లో అందుబాటులో ఉంటుంది. ఆకుపచ్చ, ముదురు నీలం-నలుపు, పెర్ల్ తెలుపు-నలుపు, మాట్ నలుపు, ముదురు ఎరుపు-నలుపు ఉన్నాయి. విన్‌ఫాస్ట్ క్లారా ఎస్ 1.8 కేడబ్ల్యూ మోటారు ద్వారా పవర్ అవుట్పుట్ పొందుతుంది. అలాగే 3 కేడబ్ల్యూ బ్యాటరీ ద్వారా గరిష్ట శక్తి ఉత్పత్తిని చేస్తుంది. టీవీఎస్ ఐక్యూబ్ లాగానే ఈ స్కూటర్ 78 కేఎంపీహెచ్ గరిష్ట వేగంతో దూసుకెళ్తుంది. విన్‌ఫాస్ట్ క్లారా ఎస్ కోసం ఎల్ఎఫ్‌వై బ్యాటరీ ప్యాక్‌ను ఉపయోగిస్తుండగా టీవీఎస్ ఐక్యూబ్ మాత్రం లిథియం-అయాన్ బ్యాటరీ ప్యాక్‌ను ఉపయోగిస్తోంది. అయితే ఈ స్కూటర్‌ను ఓ సారి చార్జ్ చేస్తే 194 కిలోమీటర్ల మైలేజ్‌ను అందిస్తుంది. బ్యాటరీ ప్యాక్ పూర్తిగా ఛార్జ్ కావడానికి ఆరు గంటలు పడుతుంది. సస్పెన్షన్ విధులు ముందు భాగంలో ట్విన్ హైడ్రాలిక్ షాక్ అబ్జార్బర్లతో వస్తుంది. గ్లోబల్ మార్కెట్లో వీఎఫ్ 3 ఎకో, ప్లస్ అనే రెండు వేరియంట్లలో విక్రయిస్తున్నారు. వీఎఫ్3తో ఒకే మోటారు కాన్ఫిగరేషన్ మాత్రమే అందుబాటులో ఉంది.

# నియోజకవర్గ అభివృద్ధే తన ప్రధాన లక్ష్యం..

- ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేం సాగర్ రావు



**మంచిర్యాల ప్రతినిధి, మార్చి 20 (నినాదం న్యూస్)**
మంచిర్యాల శాసనసభ సభ్యునిగా ఎన్నికైన 100రోజుల్లోనే నియోజకవర్గ అభివృద్ధి కోసం వందల కోట్ల రూపాయల నిధులు తీసుకువచ్చినట్లు ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేం సాగర్ రావు వెల్లడించారు. బుధవారం తన నివాస గృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.గత అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు100రోజుల్లోనే భారీ నిధులు మంజూరు చేయించానని ఆయన వివరించారు.పార్లమెంట్ ఎన్నికల కోడ్ రావడంతో మిగతా నిధులు నిలిచిపోయాయని ఆయన అన్నారు.మంచిర్యాల నియోజకవర్గంలో సాగునీరు,తాగునీరు, మౌలిక సదుపాయాల కల్పనకు అత్యధిక ప్రాధాన్యత ఇచ్చినట్లు వివరించారు. ముఖ్యంగా ప్రభుత్వ పాఠశాలల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించడానికి కలెక్టర్,విద్యాశాఖ అధికారులు,ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయులతో ఏర్పాటు చేసిన సమావేశాలు సకాలంలో సత్ఫలితాలు ఇవ్వడంతో రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేయడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారని తెలిపారు.పాఠశాలల్లో తాగునీరు,మరిగుదొడ్లు,ప్రహరిగొడ నిర్మాణాలు,విద్యుత్ సౌకర్యాల ఏర్పాటుకు పెద్ద మొత్తంలో నిధులు తీసుకువచ్చానని తెలిపారు.అదేవిధంగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచడంతో పాటు మహిళా సంఘాలకు,పాఠశాల యాజమాన్య బాధ్యతలు అప్పగించడానికి ప్రయత్నం చేస్తున్నామన్నారు.డ్వాక్రా సంఘాల ఆర్థిక పరిపుష్టికి ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు.మంచిర్యాలలో అదనంగా రెండు రైల్వే ఓవర్ బ్రిడ్జిలు నిర్మించాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు.గోదావరిపై వంతెన నిర్మాణం ఖచ్చితంగా జరుగుతుందని అయితే అది ముల్కల్ల ప్రాంతంలో నిర్మించే యోచనలో ఉన్నట్లు ఆయన తెలిపారు.కాలేజ్ రోడ్డు నుండి అంతర్గాం వరకు రైల్వే బ్రిడ్జి నిర్మాణం కేవలం మాజీ ఎమ్మెల్యే దివాకర్ రావు కోసమేనని,తాను స్వార్థంతో కాకుండా ప్రజల సుదీర్ఘ ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని అభివృద్ధి చేస్తానని స్పష్టం చేశారు.మంచిర్యాలలో తాగునీరు సమస్య భవిష్యత్తులో ఉండబోదని ఆయన ఘంటాపథంగా తెలిపారు.ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ఓర్వలేని దివాకర్ రావు ఆటో డ్రైవర్లను రెచ్చగొట్టడం శోచనీయమని అన్నారు.ఆటో డ్రైవర్లకు తాను సొంతంగా జీవిత భీమా చేయించానని గుర్తు చేశారు.కాళేశ్వరం వల్ల మంచిర్యాల వరద ముంపుకు గురైతే కనీస సాయంగా పదివేలు కూడా ఇప్పించలేదని దివాకర్ రావుపై విమర్శలు వ్యక్తం చేసారు.తాను ఎమ్మెల్యే కాగానే కరకట్ట నిర్మాణానికి 270కోట్లు మంజూరు చేయించానని వెల్లడించారు.అంతేకాకుండా ఐబి స్థలంలో ఎన్నికల కోడ్ ముగియగానే మాతా,శిశు ఆసుపత్రి నిర్మాణం పనులు ఆరంభమవుతాయని అన్నారు.దశాబ్దాలుగా పట్టిపీడిస్తున్న డంప్ యార్డు సమస్య పరిష్కారం చూపానని సింగరేణి స్థలంలో డంప్ యార్డు ఏర్పాటు చేశామని తెలిపారు.సింగరేణి కార్మికులకు గత ప్రభుత్వం జారీ చేసిన ఇండ్ల పట్టాలను రద్దు చేసి స్థలంపై సర్వ హక్కులు కల్పిస్తు పట్టాలు ఇస్తానని స్పష్టం చేశారు.తపాలపూర్ నుండి లక్షెట్టిపేట చౌరస్తా వరకు 4వరుసల రోడ్డు మంజూరైందన్నారు.తరుగు పేరుతో రైతుల నుండి కోట్ల రూపాయలు వసూలు చేసిన సొమ్ము ఎవరి జేబులోకి వెళ్ళాయో ఎంపి ఎన్నికల తర్వాత ప్రతి పైసా కక్కిస్తానని అన్నారు.అభివృద్ధి విషయంలో తాను రాజీపడబోనని తేల్చి చెప్పారు.చిత్తశుద్ధితో ప్రజలకు మేలు చేయాలనే తపన ఉంటే ఏదైనా సాధ్యమేనని ఎమ్మెల్యే అన్నారు.ఈ సమావేశంలో డిసిసి అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ,నస్పూర్ మున్సిపల్ చైర్మన్ వేణు,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పూదరి తిరుపతి,పట్టణ అధ్యక్షులు తూముల నరేష్,బండారు సుధాకర్ పలువురు నేతలు పాల్గొన్నారు.

## స్వామివారి ఆశీస్సులతో ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలి

- పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు



**సుల్తానాబాద్, మార్చి 20 (నినాదం న్యూస్)**
స్వామివారి ఆశీస్సులతో ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలి అని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుం ట విజయరమణారావు కోరారు.ఈ మేరకు మండల కేంద్రంలోని శ్రీ సంతాన వేణుగోపాలస్వామి ఆలయం లో స్వామి వారి బ్రహ్మోత్సవాల సంద ర్భంగా శ్రీ రుక్మిణి సత్య బామ సామెత స్వామి వారి తీరుకళ్యాణ మహోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వ హించారు.ఈసందర్భంగా మండల కేంద్రంలోని శ్రీ వాసవి కన్యకపరమేశ్వరి దేవాలయంలో ఎదు ర్కోలు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్ర మంలో మున్సిపల్ చైర్మన్ గాజుల లక్ష్మి రాజమ ల్లు, జడ్పీటీసీమినుపాల స్వరూప ప్రకాష్ రావు, అంతటి అన్నయ్య గౌడ్, మహేందర్, బిరుదు కృష్ణ,చింతల రాజు,దున్నపోతుల రాజయ్య కాం గ్రెస్ పార్టీ నాయకులు ఆలయ కమిటీ సభ్య లు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజనం పరిశీలన



**రామగిరి, మార్చి 20 (నినాదం న్యూస్)**
రామగిరి మండలంలోని బేగంపేట గ్రామంలో గల జిల్లా పరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు అందజేసే మధ్యాహ్న భోజనాన్ని బుధవారం పరిశీలించినట్లు రామగిరి మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు దాసరి శివ తెలిపారు.స్వయంగా ఆహారాన్ని రుచి చూసి మెనూ ప్రకారం విద్యార్థులకు పోషకాహారాన్ని అందజేయాలనీ ఏవైనా సమస్యలుంటే తమ దృష్టికి తీసుకురావాలని నిర్వాహకులకు సూచించారు. కార్యక్రమంలో ఇల్లందుల సంజీవ్, దుర్కి కొమురయ్య, బొంతల రమేష్, అంకతి రాజేందర్, కెక్కర్ల సతీష్, బర్పటి రాజేశంలు పాల్గొన్నారు.

## తనిఖీ కేంద్రాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్, ఎస్పీ



**కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి, మార్చి 20 (నినాదం న్యూస్)**
పార్లమెంటు ఎన్నికల కోడ్ నేపథ్యంలో జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రి, ఎస్పీ సురేష్ కుమార్ లు బుధవారం రోజున తనిఖీ కేంద్రాలను పరిశీలించారు. ఆసిఫాబాద్ జిల్లా రెబ్బెనలోని గోలేట్, రే పల్లెవాడ చెక్పోస్ట్ ల వద్ద స్వయంగా వాహనాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎస్పీ మాట్లాడుతూ, ఎన్నికల ప్రవర్తన నియమావళిని కట్టుదిట్టంగా అమలు చేస్తామని అన్నారు.నగదు మద్యం ఉచితల పంపిణీలపై ప్రత్యేక నిగా ఉంటుందని తెలిపారు. ఎన్నికల కోడ్ నిబంధన అమలులో ఉన్నందున ప్రజలు 50 వేల రూపాయల నగదు పెద్ద మొత్తంలో బంగారం ఇతర వస్తువులు తీసుకుని వెళ్లేవారు వాటికి సంబంధించిన సరైన పత్రాలనుచూపాలని అన్నారు. లేనియెడల వాటిని సీజ్ చేస్తామని అన్నారు. ఇప్పటివరకు జిల్లాలో ఒక 173 లీటర్ల మద్యం, 25 లక్షల 89వేల తొమ్మిది వందల తొంబై నగదు, ఒక కిలో గంజాయి తెలిపారు. రౌడీ షీట్ సస్పెక్ట్ షీట్ చెడు నడత ఉన్న వారిని 31 మందిని ఇప్పటికే బైండోవర్ చేసినట్లు తెలిపారు. రెబ్బెన మండలంలో పోలీస్ స్టేషన్ పరిధిలోని సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. ప్రతి ఒక్కరూ ఓటు హక్కును ప్రజాస్వామ్యబద్ధంగా వినియోగించాలని అన్నారు. పోలీసులు ప్రజలకు అందుబాటులో ఉంటూ సహకరిస్తామని ఎస్పీ తెలిపారు. అపరిచేత వ్యక్తుల సమాచారం తెలిస్తే ఎన్నికల కంట్రోల్ రూమ్ 08733279033, లేదా పోలీస్ స్టేషన్లకు తెలియజేయాలని అన్నారు.ఎన్నికలను స్వేచ్ఛ నిష్పక్ష పాతంగా నిర్వహించడమే లక్ష్యంగా అధికారులందరూ పనిచేస్తున్నట్లు ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ దీపక్ తివారి రెబ్బెన సిఐ చిట్టిబాబు ఎస్ఐ సేంద్రియ శేఖర్ రెవెన్యూ సిబ్బంది పోలీసులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ సూపర్‌వైజర్ మృతి



**రామగిరి, మార్చి 20 (నినాదం న్యూస్)**
రామగిరి మండలం కల్వచర్ల గ్రామానికి చెందిన అంగన్వాడి సూపర్వైజర్ రేండ్ల స్వరూప బుధవారం అనారోగ్యంతో మృతి చెందింది. గత కొన్ని రోజుల నుండి అనారోగ్యంతో బాధపడుతూ, వరంగల్ ఆస్పత్రిలో చికిత్స పొందుతుంది. హార్ట్ స్ట్రోక్ తో మృతి చెందింది. ఈమె గ్రామంలో అంగన్వాడీ టీచర్ గా నిర్వహిస్తూ,2022 నవంబర్ లో అంగన్వాడి సూపరవైజర్ గ్రేడ్-2 గా పదోన్నతి పొందింది. ప్రస్తుతం ఈమె మంథని ఐసీడీఎస్ ప్రాజెక్ట్ లోని ముత్తారాం మండలంలో సూపర్వైజర్ గా పనిచేస్తుంది. జిల్లా పీడీ రౌఫ్ ఖాన్,మంథని ఇంచార్జి సీడీపీఓ స్వరూప రాణి, ఉమ్మడి కమాన్పూర్ మాజీ జడ్పీటీసి గంట. వెంకటరమణా రెడ్డి, అంగన్వాడి సూపర్వైజర్లు కొప్పుల అనిత, మాటెటి.శారదా,లక్ష్మీ, స్వప్న, జూనియర్ అస్సిటెంట్ కృష్ణ, ఆసిఫ్, మాజీ వార్డ్ సభ్యులు భూస బాపన్న, మాజీ ఉప సర్పంచ్ కనకయ్యలు మృతదేహానికి నివాళులర్పించి,ప్రగాఢ సంతాపం వెలిబుచ్చారు.

## వేసవిలో మంచినీటి సమస్యలు తలెత్తనివ్వం

- మున్సిపల్ చైర్ పర్సన్ గాజుల లక్ష్మి రాజమల్లు



**సుల్తానాబాద్, మార్చి 20 (నినాదం న్యూస్)**
వేసవిలో మంచినీటి ఎద్దడి నివారణకు మరమ్మ త్తులు చేపడుతున్నామని మున్సిపల్ చైర్ పర్స న్ గాజుల లక్ష్మి రాజమల్లు స్పష్టం చేశారు. ఈ మేరకు బుధవారం మండల కేంద్రంలోని శివాల యం సమీపంలో సిసి రోడ్డు క్రింద మంచినీటి పై ప్ లైన్ గత కొన్ని రోజులుగా లీకై నీరు వృధాగా పోతుండడంతో డ్రిల్ మిషన్ సహాయంతో సిసి రోడ్డు ను కట్ చేసి పైపు లైన్ లీకేజీ మరమ్మ త్తు లు చేపట్టి యధా విధిగా మంచినీటిని అందిస్తు న్నట్లు పేర్కొన్నారు.ఎక్కడ లీకేజీ ఉన్న తక్షణమే స్పందించి మరమ్మత్తులు చేపట్టి మంచినీరు అం దించేలా కృషి చేస్తామని అన్నారు.ఈ కార్యక్ర మంలో కౌన్సిలర్ దున్నపోతుల రాజయ్య ము న్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నామినేషన్ ప్రక్రియ సజావుగా నిర్వహించేలా చర్యలు చేపట్టాలి

- అధికారులతో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సమీక్ష



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి, మార్చి 20 (నినాదం న్యూస్)**
నామినేషన్ ప్రక్రియ సజావుగా నిర్వహించేల అఅవసరమైన చర్యలు చేపట్టాలని పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. బుధవారం క్యాంపు కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అదనపు కలెక్టర్ అరుణశ్రీతో కలిసి అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఏప్రిల్ 18 నుంచి 25 వరకు నామినేషన్ ల స్వీకరణ, ఏప్రిల్ 26 న న స్క్రూటినీ, ఏప్రిల్ 29 లోపు నామినేషన్ల ఉపసంహరణ గడువు ఉంటుందని అన్నారు. నామినేషన్ల సమయంలో పాటించాల్సిన నియమ, నిబంధనలపై ముందస్తుగా రాజకీయ పార్టీ ప్రతినిధులతో అవగాహన సమావేశం నిర్వహించాలని కలెక్టర్ తెలిపారు. నామినేషన్ ఫారాలు ఆన్లైన్ లో, రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో అందుబాటులో ఉంటాయని తెలిపారు. అభ్యర్థి నూతన ఫోటో, అఫిడవిట్ తో సహా నామినేషన్ పత్రాలు సమర్పించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. నామినేషన్ సమర్పించే సమయంలో అభ్యర్థికి ఎన్నికల కమిషన్ నిబంధనలు పాటించాలన్నారు. ఎన్నికల ఖర్చు వివరాలు, రేట్ చార్ట్, ఎన్నికల వ్యయ రిజిస్టర్లు, ఓటరు జాబితా సంబంధించిన పూర్తి సమాచారం అందజేయాలని కలెక్టర్ అధికారులకు తెలిపారు. ప్రతిరోజు వచ్చే నామినేషన్ వివరాలు నోటీస్ బోర్డ్ పై ప్రదర్శించాలని, అభ్యర్థుల యొక్క అఫిడవిట్ ను ఎవరైనా సవాల్ చేస్తూ కౌంటర్ దాఖలు చేస్తే ఆ వివరాలు సైతం నోటీసు బోర్డులో ప్రదర్శించాల్సి ఉంటుందని అన్నారు. రిటర్నింగ్ అధికారి కార్యాలయం వద్ద అవసరమైన భద్రతా ఏర్పాట్లు కట్టుదిట్టంగా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో సీసీ కెమెరాలు, అవసరమైన జాగ్రత్తలు పాటించాల న్నారు. ఈ సమావేశంలో రామగుండం తహసిల్దార్ కుమార స్వామి, కలెక్టరేట్ ఏ.ఓ. శ్రీనివాస్, ఎన్నికల డిప్యూటీ తహశీల్దార్ ప్రవీణ్, పాల్గొన్నారు.

## అకాల వర్షం...అపార నష్టం



**సిర్పూర్, మార్చి 20 (నినాదం న్యూస్)**
సిర్పూర్ నియోజకవర్గంలోని వివిధ గ్రామాలలో అకాల వర్షానికి పంటలు తడిసి ముద్దయ్యాయి. దీంతో రైతులకు అపార నష్టం కలిగింది. ఆరుగాలం పండించిన మిర్చి కల్లాల్లోనే ఉండడంతో అకాల వర్షానికి తడిసి ముద్దయింది. గత రెండు రోజులుగా మబ్బులు కమ్ముకొని ఉండగా మంగళవారం సాయంత్రం పెనుగాలితో కూడినవర్షం ఏకధాటిగా కురవడంతో ఆరబెట్టిన మిర్చి పంటకు తీవ్ర నష్టం కలిగింది. ఇప్పటికే రోజురోజుకు ధర తగ్గుతుందని ఒకవైపు రైతులు ఆందోళన చెందుతుండగా మరోవైపు తడిసిన మిర్చికి ఆశించని మేర గిట్టుబాటు ధర రాదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అదేవిధంగా మొక్కజొన్న వరి పంటలకు కూడా తీవ్ర నష్టం కలిగింది. ఒక్కసారిగా గాలి దుమారం రావడంతో మొక్కజొన్న, వరి పంటలు నెలకొరిగాయి. కొన్ని గ్రామాలలో మామిడికాయలు నేలరాలాయి. పెనుగాలికి విద్యుత్ స్తంభాలు నేలకొరిగాయి. దీంతో విద్యుత్ సరఫరాకు తీవ్ర అంతరాయం ఏర్పడింది.

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ

**మంచిర్యాల ప్రతినిధి, మార్చి 20 (నినాదం న్యూస్)**
బెల్లంపల్లి పట్టణంలోని 11వ వార్డుకి చెందిన ఇరువురు లబ్ధిదారులకు చైర్మన్ జక్కుల శ్వేత ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు బుధవారం పంపిణీ చేశారు.ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి సహాయనిధి ద్వారా ఎమ్మెల్యే గడ్డం వినోద్ సహకారంతో పెండింగ్ లో ఉన్న 2చెక్కులు తాల్ల శివకుమార్,కాలువ రాయమల్లు లకు అందజేశారు.అత్యవసర సమయంలో ఆర్థిక సాయం అందే విధంగా సహాయం చేసిన ఎమ్మెల్యే కు బాధితులు హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.

## కొనసాగుతున్న పోషణ పక్షోత్సవాలు



**మంచిర్యాల ప్రతినిధి, మార్చి 20 (నినాదం న్యూస్)**
9 నుండి 23వరకు పోషణ పక్షోత్సవాలు నిర్విరామంగా కొనసాగుతాయని, అదేవిధంగా 3తీములుగా ప్రచారం చేయనున్నట్లు సూపర్ వైజర్ ఎల్ జ్యోతి అన్నారు.6వ పోషణ పక్షోత్సవాలలో బాగంగా బెల్లంపల్లి మండలంలోని గురిజాల గ్రామంలోని అంగన్ వాడి కేంద్రంలో బుదవారం పోషణ పక్షోత్సవాలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతు పోషణ బి,పడాయి బి,గిరిజన,సాంప్రదాయ,ప్రాంతీయ,స్థానిక ఆహార పద్ధతులు,పోషకాహారం,గర్భిణీ స్త్రీల ఆరోగ్యం,శిశు చిన్నపిల్లల ఆహార ఆచరనలు వివరించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో తల్లులకి పిల్లలకి పోషణకు సంబంధించిన వివరాలను తెలియజేశారు.అదేవిధంగా 3నుండి 6సంవత్సరాల పిల్లలకు ప్రీస్కూల్ ప్రాముఖ్యత గురించి వివరించారు.గర్భిణీ స్త్రీ తన 9నెలల కాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు పోషకాహారం వివరించినట్లు తెలిపారు.తర్వాత చిరుధాన్యాల వాడకం,వాటి పోషకాహారం గురించి తల్లులకు వివరించి తల్లులు, పిల్లలచే పోషణ ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో ఐకెపి అధికారులు ప్రసాద్, అశోక్, పలువురు ఐకెపి మహిళలు,అంగన్వాడి టీచర్లు, ఆయాలు,తల్లులు,పిల్లలు, గర్భిణీలు,బాలింతలు,కిశోర బాలికలు తదితరులు పాల్గొన్నారు.

## హుజురాబాద్ గడ్డ అంటే కాంగ్రెస్ అడ్డ..

- హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వోడితల ప్రణవ్



**జమ్మికుంట, మార్చి 20 (నినాదం న్యూస్)**
హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బుధవారం బి.ఆర్.ఎస్.పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలోకి భారీ చేరికలు జరిగాయి. కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గం ఇంచార్జ్ వోడితల ప్రణవ్ ఆధ్వర్యంలో హుజరాబాద్ మండలంలోని పలు గ్రామాల నుండి బిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారందరికీ హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వోడితల ప్రణవ్ పార్టీ కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించరు. ఈ కార్యక్రమంలో టి పి సి సి సభ్యులు పత్తి కృష్ణా రెడ్డి పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో హుజురాబాద్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్,కన్నేబోయిన శ్రీనివాస్ యాదవ్ వెంకట్రావుపల్లి, భాష బోయిన మొగిలి, బి.ఆర్.ఎస్ గ్రామ అధ్యక్షులు, బొంతుపల్లి, భాష బోయిన సమ్మయ్య, సింగిల్ విండో డైరెక్టర్, కుర్ర చేరాలు, కుర్ర రాజు, కన్నే బోయిన సారయ్య, పూల బోయిన సదానందం, భాష బోయిన సదానందం, బత్తిని సమ్మయ్య వెంకట్రావుపల్లి, కన్నేబోయిన దేవేందర్, కన్నేబోయిన మోహన్ తో పాటు 50 మంది బి.ఆర్.ఎస్ కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు.

# ఐపీఎస్ పాఠశాలలో ఉచిత మెగా దంత వైద్య శిబిరం..



**సుల్తానాబాద్, మార్చి 20 (నినాదం న్యూస్)**
మనిషి సంపూర్ణ ఆరోగ్య వంతుడిగా ఉండాలంటే తరచూ దంత వైద్య పరీక్షలు చేసుకోవాలని సిర్పూర్ కాగజ్ నగర్ ఎమ్మెల్యే పాల్వాయి హరీ ష్ బాబు విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు సూ చించారు.ఈ మేరకు బుధ వారం మండల కేం ద్రంలోని ఇండియన్ పబ్లిక్ పాఠశాలలో తెలంగా ణ డెంటల్ స్టూడెంట్స్ అసోసియేషన్ అధ్యక్షు డు మణిదీప్ ఆధ్వర్యంలో ఉచిత దంత వైద్య శిబిరం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ము ఖ్యఅతిథిగా హాజరైన సిర్పూర్ కాగజ్ నగర్ ఎ మ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు,ఇండియన్ ప బ్లిక్ పాఠశాల డైరెక్టర్ మాటేటి సంజీవ్ కుమార్, ప్రిన్సిపల్ మాటేటి కృష్ణప్రియ తో కలిసి దంత వై ద్య శిబిరాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులు,తల్లిదండ్రులు దంత వైద్య పరీక్షలు నిర్వహించుకున్నారు.అంతకు ముందు ఎమ్మెల్యే హరీష్ బాబు జ్యోతి వెలిగించి సమావే శాన్ని ఉద్దేశించి మాట్లాడారు మనిషి జీవితంలో సంపూర్ణ ఆరోగ్యవంతులుగా ఉండాలంటేదంతా లను శుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. ము ఖ్యంగా చిన్నారులకు చిరుతిళ్ళు అలవాట్లు అధి కంగా ఉంటాయి కాబట్టి తల్లిదండ్రులు దంతాల పట్ల ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని కో రారు.అలాగే తల్లిదండ్రులు సైతంనోటి వ్యాధు లు తలెత్తకుండా ఉండాలంటే తరచు దంత వై ద్య పరీక్షలు చేసుకోవాలని కోరారు.తెలంగాణ ప్రభుత్వం సైతం ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో దంత వైద్య కేంద్రాలను ఏర్పాటు చేసి వైద్యుల ను నియమించాలని కోరారు.ఇందుకోసం భవి ష్యత్తులో అసెంబ్లీలో పోరాటం చేసి సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని పేర్కొన్నారు. డై రెక్టర్ సంజీవ్ కుమార్ మాట్లాడుతూ ఇండియన్ పబ్లిక్ పాఠశాల పూర్వ విద్యార్థి అయిన మణి దీప్ ఈ పాఠశాలను ఎంపిక చేసుకుని ఇక్కడ ఉచిత దంత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు.ఈ కార్యక్రమంలో సుల్తానాబాద్ మున్సిపాలిటీ చైర్ పర్సన్ గాజుల లక్ష్మి రాజమల్లు,వైస్ చైర్ పర్సన్ బిరుదు సమ త కృష్ణ, కౌన్సిలర్ దున్నపోతుల రాజయ్య,టి డి ఎస్ ఏ ఉపాధ్యక్షురాలు డాక్టర్ శ్రీజ గజవెల్లి, దం త వైద్యురాలు మహాలక్ష్మి,డాక్టర్ విగ్నేష్ గౌడ్ జూలూరి, సుల్తానాబాద్ మండలం ప్రజలు, తల్లి దండ్రులు,ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.


నినాదం
నిఖార్సైన జర్నలిజం
గురువారం। తెలంగాణ
21 మార్చి 2024
www.ninadam.co.in

## కలెక్టర్ వి.పి గౌతమ్ మండల పర్యటన

- అంగన్వాడి సెంటర్ల ను పరిశీలించి కలెక్టర్
- హైవే రోడ్డు పనులను పరిశీలించి పలు సూచనలు చేసిన కలెక్టర్



**పాలేరు మార్చి 20(నినాదం న్యూస్):** బుధవారం జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ ఖమ్మం రూరల్ మండలంలో పర్యటించి, పెద్దతాండ, మద్దులపల్లి అంగన్వాడీ కేంద్రాలను తనిఖీ చేశారు. పిల్లలు ఎంతమంది ఉన్నది, మెనూ ప్రకారం పౌష్టికాహారం అందిస్తున్నది అడిగి తెలుసుకున్నారు. కేంద్రం లో స్టోర్స్ ను తనిఖీ చేసి, సామాగ్రి నిలువను పరిశీలించారు. అంగన్వాడీ కేంద్రం నుండి ఇస్తున్న గుడ్ల నాణ్యతను పరిశీలించారు. గుడ్ల బరువు ను తూకం వేయించారు. అగ్రిమెంట్ ప్రకారం గ్రుడ్ల బరువు వుండేలా చూడాలన్నారు. అనంతరం పొన్నెకల్ వద్ద పురోగతిలో ఉన్న ఖమ్మం సూర్యాపేట హైవే రోడ్డు పనులను కలెక్టర్ పరిశీలించారు. రోడ్డు విస్తరణలో విద్యుత్ స్తంభాల పనులు పూర్తయినట్లు ఒకవైపు రోడ్డు పనులు కొనసాగుతున్నట్లు, నెలాఖరుకు పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలని అధికారులను, కలెక్టర్ ఆదేశించారు. ప్రమాదాలు జరగకుండా చర్యలు చేపట్టాలని, రేడియం స్టిక్కర్లు ప్రదర్శించాలని అన్నారు. ఈ సందర్భంగా శిక్షణా సహాయ కలెక్టర్ యువరాజ్, ఎస్డీసి ఎం. రాజేశ్వరి, పీఆర్ ఎస్ఇ చంద్రమౌళి, నేషనల్ హైవే ఇఇ యుగంధర్ రావు, అధికారులు తదితరులు ఉన్నారు.



## ప్రజాస్వామ్యానికి ప్రాణం ఓటు హక్కు..

- ఎన్నికలు రాజ్యాంగానికి భద్రత
- మానవ ర్యాలీలో ఎలక్ట్రోల బృందం




**మణుగూరు మార్చి 20 ( నినాదం న్యూస్) :** ప్రజాస్వాములు ఓటు హక్కు భారత రాజ్యాంగం కల్పించిన హక్కు స్వేచ్ఛంగా ఓటు హక్కు ప్రతి ఒక్కరూ వినియో గించుకుంటే అది రాజ్యాంగానికి భద్రత కల్పిస్తుందని వినుపాక నియోజకవర్గం ఎలక్ట్రోల్ అధికారి ఐటీడీఏ పీవో ప్రతీక్ జైన్ వెల్లడించారు. బుధవారం మణుగూరు మండలంలో డిగ్రీ కాలేజ్ ఆవరణ నుంచి అంబేద్కర్ సెంటర్ వరకు నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్నటువంటి ప్రభుత్వ అధికారులు పోలీసులు భారీగా శాంతి ర్యాలీ నిర్వహించారు. అనంతరం అంబేద్కర్ సెంటర్లో మానవ హారం నిర్వహించి అందరితో ప్రతిజ్ఞ చేయించారు ప్రతిజ్ఞ సందర్భంగా ప్రతి ఒక్కరూ రాజ్యాంగబద్ధంగా శాంతి యుతంగా ఓటు హక్కును వినియోగించుకుని రాజ్యాంగ విలువలను శాంతిని కాపాడుతామని అందుకు ప్రతి ఒక్కరు తోడ్పాటును అందించాలని ప్రతిజ్ఞ చేయించారు అనంతరం ఎలక్ట్రోలు అధికారి ఐటీడీఏ పీవో ప్రతీక్ జైన్ మణుగూరు డిఎస్పి రవీంద్రారెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ రాబోవు పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజాసంబద్ధంగా ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకోవాలని కోరారు . 18 సంవత్సరాల నుండి నా ప్రతి ఒక్క యువకుడు ఏప్రిల్ 15 వరకు ఓటు హక్కు నమోదు చేయించుకునే అవకాశం ఉందని ప్రతి ఒక్కరు తూచా తప్పకుండా ఓటు హక్కును నమోదు చేయించుకోవాలని వారు పిలుపునిచ్చారు.

ప్రతి పౌరుడికి ఓటు హక్కు రాజ్యాంగం కల్పించిన వజ్రాయుధం అని అన్నారు ఓటు హక్కు ఎటువంటి ప్రలోభాలకు లోనవ్వకుండా ఓటు హక్కు వినియోగించుకొని రాజ్యాం గంలో ప్రజాస్వామ్యాన్ని కాపాడాల్సిన అవసరం ఉందని ర్యాలీ ద్వారా ప్రజలకు ఆయన విజ్ఞప్తి చేశారు ఈ సమా వేశంలో అన్ని మండలాల తాసిల్దారులు ఎంపీడీవోలు పోలీసు అధికారులు మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు .

## లోక్‌సభ ఎన్నికల దృష్ట్యా అప్రమత్తంగా ఉండాలి





- విధుల్లో నిర్లక్ష్యం వద్దు
- నిరంతరం నిఘా ఉంచాలి
- అంతర్ జిల్లా సరిహద్దు చెక్ పోస్టులను ఏర్పాటు చేయాలి
- ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా పరిశీలించాలి
- మల్టీ జోన్-2 ఐజీ సుధీర్ బాబు




**సంగారెడ్డిప్రతినిధి, మార్చి 20(నినాదంన్యూస్):** రానున్న లోక్‌సభ ఎన్నికల దృష్ట్యా అధికారులందరు అప్రమత్తంగా ఉండాలని మల్టీ జోన్-2 ఐజి సుధీర్ బాబు సూచించారు. బుధవారం ఆయన జిల్లా పోలీసు కార్యాలయాన్ని సందర్శించి, గౌరవ వందనం స్వీకరించారు. కార్యాలయ ఆవరణ, పోలీసు పరేడ్ గ్రౌండ్, మోటర్ వెహికిల్ సెక్షన్, నూతనంగా ప్రారంభించిన పోలీసు క్యాంటీన్ మరియు వాటర్ ప్లాంట్లను పరిశీలించారు. అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ రానున్న పార్లమెంట్ ఎన్నికల దృష్ట్యా డబ్బు, మద్యం, మరేయితరములు అక్రమ రవాణా చేయకుండా జిల్లా నలుమూలల అంతర్ రాష్ట్ర, అంతర్ జిల్లా సరిహద్దు చెక్ పోస్టులను ఏర్పాటు చేసి, ముమ్మర తనిఖీలు చేయడం జరుగుతుందన్నారు. ప్రతి చెక్ పోస్ట్ వద్ద సిసి కెమెరాలను ఏర్పాటు చేసి జిల్లా కేంద్రం నుండి పర్యాయవేక్షించడం జరుగుతుందన్నారు. జిల్లా ప్రజలందరు ఎన్నికల ప్రవర్తన నియమావళికి కట్టుబడి ఉండాలని, జిల్లా ప్రజలెవరైన ఇతర పార్టీలను గాని, వ్యక్తులను గాని కించపరిచే విధంగా వ్యాక్యలు చేయరాదని, సోషల్ మీడియాలో పోస్టులు పెట్టరాదని సూచించారు. ఎవరైనా ఎన్నికల ప్రవర్తన నియమావళిని ఉల్లంగించి, ఇతరుల మనోభావాలు దెబ్బతినే విధంగా సోషల్ మీడియాలో పోస్టులు పెట్టిన వ్యక్తులపై, వాట్సప్ గ్రూప్ లలో ఫార్వర్డ్ మెసేజ్ పెట్టిన గ్రూప్ అడ్మిన్ లపై చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

అనంతరం అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశం నిర్వహంచారు. అధికారులు సిబ్బంది జిల్లా ప్రజలతో సత్: సంబంధాలు కలిగి ఉండాలని, ఏదైనా సమస్య వచ్చినట్లు సమాచారం రాగానే త్వరితగరిన స్పందించాలని సూచించారు. త్వరగా స్పందించడం వలన నేర తీవ్రతను తగ్గించవచ్చన్నారు. గత ఎన్నికలలో జరిగిన లోపాలు అధిగమించి, మంచి ఫలితాలు రాబట్టాలన్నారు. అధికారులు, సిబ్బంది ఎవ్వరకూడా హెడ్ క్వార్టర్స్ ను వదిలి వెళ్లారాదని నిరంతరం అందుబాటులో ఉండాలని ఆదేశించారు.

## ఎన్నికల నిర్వహణకు అధికారులు కృషి చేయాలి

**సమావేశంలో కలెక్టర్ గౌతమ్**




**ఖమ్మం, మార్చి 20( నినాదం న్యూస్):**జిల్లాలో స్వేచ్ఛ, న్యాయబద్ద ఎన్నికల నిర్వహణకు తమ వంతు కృషి చేయాలని జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ వి.పి. గౌతమ్ తెలిపారు. బుధవారం నూతన కలెక్టరేట్ సమావేశ మందిరంలో బ్యాంకర్లు, ఎక్సైజ్, వ్యయ నియంత్రణ కమిటీతో ఎన్నికల సందర్భంగా డబ్బు, మద్యం, ప్రలోభాల జప్తులపై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.ఆయన మాట్లాడుతూ, ఎన్నికల్లో డబ్బు, మద్యం, ప్రలోభాలను నియంత్రించడానికి పటిష్ట చర్యలు తీసుకోవాలన్నారు. బ్యాంకర్లు పెద్దమొత్తంలో లావాదేవీలు, బల్క్ లావాదేవీలు, ఒకటి కంటే ఎక్కువ సంఖ్యలో డిజిటల్ లావాదేవీల రోజువారి నివేదిక సమర్పించాలన్నారు. డబ్బు రవాణా విషయమై అన్ని బ్యాంకుల బ్రాంచీలు క్యూఆర్ కోడ్ జనరేట్ చేసుకోవాలని ఆయన అన్నారు. ఎఫ్ఎస్టీ, ఎస్ఎస్టిలలో సీజ్ అయిన వాటికి వెంటనే ఎఫ్ఐఆర్ అయ్యేలా చూడాలన్నారు. బ్యాంకుల్లో పొలిటికల్ మెసేజ్‌లు, రాజకీయ నాయకుల ఫోటోలు ఉంటే వెంటనే తొలగించాలన్నారు. పెట్రోల్ పంప్, గోల్డ్ జ్యూవెల్లరీ యజమా నులు రోజువారి నగదు లావాదేవీలు, ఎంత నగదు, ఎవరి ద్వారా వెళుతుందో వివరాలు ఇవ్వాలన్నారు. ఇప్పటి వరకు జిల్లాలో రూ. 1,69,904 విలువ చేసే మద్యం సీజ్ చేసినట్లు, 21 బెల్ట్ షాపు లను సీజ్ చేసి, కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. సమా వేశంలో అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్, జిల్లా సహకార అధికారి మురళీధర్ రావు, అదనపు డిసిపి ప్రసాద్ రావు, ఎక్సైజ్ సూపరింటెండెంట్ నాగేందర్ రెడ్డి, సిపిఓ శ్రీనివాస్, ఎల్డిఎం శ్రీనివాస రెడ్డి, బ్యాంకర్లు, ఐటి అధికారులు, జిఎస్టీ అధికారులు, పెట్రోల్ పంప్ యజమానులు పాల్గొన్నారు.



సినిమా నినాదం

## హీరో అరుణ్ ఆదిత్య ఈ ప్రాజెక్టుకు దొరికిన ఆణిముత్యం..




అప్సర రాణి కథానాయికగా కొత్త సినిమా అరుణ్ ఆదిత్య ,అప్సర రాణి జంటగా, వినూత్న సెల్యూలాయిడ్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ బ్యానర్‌పై జస్ట్ ఎంటర్టైన్మెంట్స్ సమర్పణలో కృష్ణబాబు దర్శకత్వం వహిస్తోన్న కొత్త సినిమా ప్రొడక్షన్ నం.1 ప్రారంభోత్సవ కార్యక్రమం ఫిలింనగర్ దైవ సన్నిధానంలో జరిగింది.

హీరో అరుణ్ ఆదిత్య ఈ ప్రాజెక్టుకు దొరికిన ఆణిముత్యం.. అప్సర రాణి కథానాయికగా కొత్త సినిమా అరుణ్ ఆదిత్య - అప్సర రాణి జంటగా, వినూత్న సెల్యూలాయిడ్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ బ్యానర్‌పై జస్ట్ ఎంటర్టైన్మెంట్స్ సమర్పణలో కృష్ణబాబు దర్శకత్వం వహిస్తోన్న కొత్త సినిమా ప్రొడక్షన్ నం.1 ప్రారంభోత్సవ కార్యక్రమం ఫిలింనగర్ దైవ సన్నిధానంలో జరిగింది. ఈ సందర్భంగా డైరెక్టర్ వి. సముద్ర తొలిషాట్‌కు గౌరవ దర్శకత్వం వహించగా, ప్రముఖ రైటర్ పరుచూరి గోపాలకృష్ణ హీరోయిన్‌పై క్లాప్ కొట్టారు. తొలిషాట్‌కు సంగీత దర్శకురాలు M M శ్రీలేఖ కెమెరా స్విచ్చాన్ చేశారు. తెలంగాణ రాష్ట్ర బీసీ కమిషన్ ఛైర్మన్ వకుళాభరణం కృష్ణమోహన్ రావు, మాజీ కార్పొరేటర్ కాజా సూర్యనారాయణ పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

డైరెక్టర్ కృష్ణబాబు మాట్లాడుతూ.. "సినిమా ప్రారంభోత్సవం ఒక పండగగా జరగడం సంతోషంగా ఉందణ, ఈ కార్యక్రమంలో పాల్గొన్న అతిథులకు ధన్యవాదాలు అన్నారు. ఏప్రిల్ 20 నుంచి 10 రోజుల పాటు షెడ్యూల్ చేస్తామన్నారు. అరుణ్ ఆదిత్య - అప్సర రాణి జంటగా చేస్తున్న ఈ సినిమా ఖచ్చితంగా అందరికి నచ్చుతుంది. త్వరలోనే ఈ సినిమా టైటిల్ అనౌన్స్ చేస్తాం.." అని తెలిపారు.

అప్సర రాణి మాట్లాడుతూ.. మంచి రోజు మంచి సినిమా ప్రారంభమైంది, సంతోషంగా ఉందని, నా కెరీర్‌కు ఈ సినిమా మంచి హెల్ప్ అవుతుందన్న నమ్మకంగా ఉందన్నారు. నాకు అవకాశం ఇచ్చిన ప్రొడ్యూసర్‌కు, డైరెక్టర్‌కు ధన్యవాదాలు అని అన్నారు. మ్యూజిక్ డైరెక్టర్ %వీ వీ% శ్రీలేఖ మాట్లాడుతూ.. తొలి షాట్‌కు కెమెరా స్విచ్చాన్ చేయడం ఆనందంగా ఉందని, ఈ సినిమా పాటలు చాలా బాగా వచ్చాయని, అందరిని ఆకట్టుకుంటాయన్నారు

## RC 16 ఓపెనింగ్‌లో..




RRRతో పాన్ ఇండియా రేంజ్‌లో సెన్సేషనల్ క్రియేట్ చేసిన గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ కథానాయకుడిగా.. తొలి చిత్రం 'ఉప్పెన'తో బ్లాక్ బస్టర్ సాధించిన బుచ్చిబాబు సానా కాంబినేషన్‌లో భారీ బడ్జెట్ పాన్ ఇండియా మూవీ RC 16 బుధవారం ఘనంగా ప్రారంభమైంది.

RC 16 ఓపెనింగ్‌లో.. సినిమా గురించి ఎవరెవరు ఏమేం చెప్పారంటే RRRతో పాన్ ఇండియా రేంజ్‌లో సెన్సేషనల్ క్రియేట్ చేసిన గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ కథానాయకుడిగా.. తొలి చిత్రం 'ఉప్పెన'తో బ్లాక్ బస్టర్ సాధించిన బుచ్చిబాబు సానా కాంబినేషన్‌లో భారీ బడ్జెట్ పాన్ ఇండియా మూవీ %=జ% 16 బుధవారం ఘనంగా ప్రారంభమైంది. ఇందులో రామ్‌చరణ్ జతగా బాలీవుడ్ బ్యూటీ జాన్వీ కపూర్ నటిస్తోంది. వృద్ధి సినిమాస్ బ్యానర్‌పై వెంకట సతీష్ కిలారు ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ప్రముఖ నిర్మాణ సంస్థలు మైత్రీ మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్ సమర్పణలో సినిమా తెరకెక్కుతుంది. బిజినెస్‌లో తనదైన గుర్తింపు సంపాదించుకున్న నిర్మాత వెంకట సతీష్ కిలారుకి సినిమా రంగం అంటే ఎంతో ఆసక్తి. ఆ అభిరుచితోనే ఆయన మైత్రీ మూవీ మేకర్స్ సంస్థతో కలిసి చాలా ఏళ్లుగా ట్రావెల్ అవుతున్నారు. తాజాగా RC 16 వంటి భారీ చిత్రంతో నిర్మాతగా ఆయన పరిచయం అవుతుండటం విశేషం.

RC 16 ప్రారంభోత్సవ కార్యక్రమానికి మెగాస్టార్ చిరంజీవి స్టార్ డైరెక్టర్ శంకర్, స్టార్ ప్రొడ్యూసర్స్ అల్లు అరవింద్, బోనీ కపూర్, ఎ.ఆర్.రెహమాన్ గ్లోబల్ స్టార్ రామ్ చరణ్, జాన్వీ కపూర్ చిత్ర దర్శకుడు బుచ్చిబాబు సానా, చిత్ర సమర్పకులు సుకుమార్, దిల్ రాజు, శిరీష్, సాహూ గారపాటి, రామ్ ఆచంట, ఎమ్మెల్యే రవి గొట్టిపాటి, నాగవంశీ తదితరులు హాజరయ్యారు. ముహూర్తపు సన్నివేశానికి మెగాస్టార్ చిరంజీవి క్లాప్ కొట్టగా బోనీ కపూర్ కెమెరా స్విచ్చాన్ చేశారు. శంకర్ గౌరవ దర్శకత్వం వహించారు. ఏస్ ప్రొడ్యూసర్ అల్లు అరవింద్ చేతుల మీదుగా చిత్ర యూనిట్ స్క్రిప్ట్‌ను అందుకున్నారు

## 'ప్రజాకవి కాళోజీ' చిత్రానికి 7 ప్రతిష్టాత్మక ఫిల్మ్ అవార్డ్స్



జైనీ క్రియేషన్స్ పతాకంపై, ఇప్పటి వరకు 'అమ్మా! నీకు వందనం', 'క్యాంపస్ అంపశయ్య', 'ప్రణయ వీధుల్లో' వంటి ప్రయోజనాత్మక సినిమాలను రూపొందించిన డాక్టర్ ప్రభాకర్ జైనీ దర్శకత్వంలో.. అదే బ్యానర్‌లో విజయలక్ష్మీ జైనీ నిర్మించిన చిత్రం 'ప్రజాకవి కాళోజీ' బయోపిక్. ఈ చిత్రాన్ని ప్రదర్శించిన ప్రతీ చోట విమర్శకుల ప్రశంసలు అందుకోవడమే కాకుండా పలు ప్రతిష్టాత్మక అవార్డులు సైతం వరించాయి.

'ప్రజాకవి కాళోజీ' చిత్రానికి 7 ప్రతిష్టాత్మక ఫిల్మ్ అవార్డ్స్
జైనీ క్రియేషన్స్ పతాకంపై, ఇప్పటి వరకు 'అమ్మా! నీకు వందనం', 'క్యాంపస్ అంపశయ్య', 'ప్రణయ వీధుల్లో' వంటి ప్రయోజనాత్మక సినిమాలను రూపొందించిన డాక్టర్ ప్రభాకర్ జైనీ దర్శకత్వంలో.. అదే బ్యానర్‌లో శ్రీమతి విజయలక్ష్మీ జైనీ నిర్మించిన చిత్రం 'ప్రజాకవి కాళోజీ' బయోపిక్. ఈ చిత్రాన్ని ప్రదర్శించిన ప్రతీ చోట విమర్శకుల ప్రశంసలు అందుకోవడమే కాకుండా పలు ప్రతిష్టాత్మక అవార్డులు సైతం వరించాయి.

ఇండియన్ వరల్డ్ ఫిలిం ఫెస్టివల్ అవార్డు 2024లో ఫీచర్ ఫిక్షన్ కేటగిరిలో స్పెషల్ జ్యూరీ అవార్డు, కోలీవుడ్ ఇంటర్నేషనల్ ఫిలిం ఫెస్టివల్ 2023లో బెస్ట్ డైరెక్టర్, యాక్టర్ అవార్డులు.. ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన 16వ జైపూర్ ఇంటర్నేషనల్ ఫిలిం ఫెస్టివల్ 2024 (జెఐయఫ్‌యఫ్)లో బెస్ట్ ఫీచర్ డాక్యుమెంటరీ అవార్డు, ఢిల్లీ ఫిలిం ఫెస్టివల్ 2024లో (మార్చి 30న జరగనుంది) బెస్ట్ ఫీచర్ ఫిల్మ్ అవార్డు, రాజస్థాన్ ఇంటర్నేషనల్ ఫిలిం ఫెస్టివల్ 2024లో బెస్ట్ ఫీచర్ ఫిల్మ్ రీజనల్ తెలుగు అవార్డు, కర్ణాటక ఇంటర్నేషనల్ ఫిలిం ఫెస్టివల్ 2023లో బెస్ట్ డైరెక్టర్ అవార్డు, ఇంటర్నేషనల్ ఫిలిం ఫెస్టివల్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ 2024లో బెస్ట్ బయోపిక్ అవార్డ్‌ను ఈ చిత్రం సొంతం చేసుకుంది

Printed, Published & Owned by B. Srinivas, Printed at Sree Seshasai EnterprisesPlot no. 98/1, Co-operative Industrial Estate,Gandhi Nagar, near Balanagar Medchel -Malkajgiri Dist.Hyderabad 500037 (T.S). Published at Plot S11, 3rd Floor, Ballard estate Margadarshi building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B. Srinivas, RNI NO. APTEL /2003/11288, CELL : +91 80742 79741